Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039


కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 106 Issue No : 106 | శుక్రవారం Friday | ఫిబ్రవరి 27, 2026 27 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# పుడమితల్లిని పులకింప చేస్తాం..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

రాష్ట్రంలో ప్రతీ ఎకరాకూ నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వటమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టులను పూర్తి చేసే అంశంపై త్వరలోనే బ్లూ ప్రింట్ తయారు చేస్తామని శాసనసభలో వెల్లడించారు. సాగునీటి రంగానికి బడ్జెట్ కేటాయింపులపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా పదిసూత్రాలను రూపొందించుకుని నీటి భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని ఆయన అన్నారు.



## బీడు భూములు సస్యశ్యామలం అవ్వాలి

- తెలుగు తల్లికి జలహారతిని అందిస్తాం
- రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై త్వరలో బ్లూప్రింట్
- మే 15 కే నారుమళ్లకు నీళ్లిచ్చేలా ప్రణాళిక
- నీటి భద్రతపై దీర్ఘకాలిక విజన్ కూటమి ప్రభుత్వానిది
- వెలిగొండకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి గత పాలకుల క్రెడిట్ చోరీ
- సాగునీటి రంగంపై చర్చ సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నా నీటి భద్రత అత్యంత కీలకమని ఆయన వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది గోదావరి, మరుసటి ఏడాదిలో కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత కూటమి ప్రభుత్వానికి వచ్చిందని అన్నారు. ప్రకృతిని, నదులు, నీటి వనరులను ఆరాధించే సంస్కృతి ఉన్న నేపథ్యంలో గోదావరి నదికి అఖండ హారతిని, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇచ్చి జలాలను అత్యంత విలువైన వనరులుగా భావించి బాధ్యతగా వ్యవహరిస్తున్నామని సీఎం అన్నారు. ప్రతీ ఏటా గోదావరి నది నుంచి సగటున 3 వేల టీఎంసీల వరద నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయని అన్నారు. అందుకే రాష్ట్రంలోని వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలోని నదులను అనుసంధానిస్తే నీటి సమస్యలు పరిష్కారం అవుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలోనూ గంగా- కావేరి నదుల అనుసంధానం జరగాలన్నది తన బలమైన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

2 లో



## ఏపీ సీఎస్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం..

- ఆదేశాల అమలులో జాప్యంపై నిప్పులు చెరిగిన ధర్మాసనం
- కోర్టు ధిక్కరణ కింద జైలుకు పంపాల్సి వస్తుందని తీవ్ర హెచ్చరిక
- ప్రభుత్వ వాదనను తోసిపుచ్చి, గురువారానికి గడువు విధించిన కోర్టు

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 నియామకాల కేసులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. విజయానంద్‌పై హైకోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల అమలులో తీవ్ర జాప్యం చేయడంపై బుధవారం జరిగిన విచారణలో ధర్మాసనం నిప్పులు చెరిగింది. "తక్షణం అనే పదానికి అర్థం తెలియదా?" అని ఘాటుగా ప్రశ్నిస్తూ, కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని గట్టిగా హెచ్చరించింది.

- మిగతా 2లో..

## ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు

- ఇన్‌స్టాలో వంద మిలియన్ల దాటిన ఫాలోవర్లు



న్యూఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో 100 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు కలిగిన తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డును నెలకొల్పారు. 2014లో ప్రధాని మోదీ తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు. యువతరానికి కనెక్ట్ కావడంతో ఆయన ఫాలోవర్ల సంఖ్య నాటి నుంచీ పెరుగుతూనే ఉంది. ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని మోదీ తరువాతి స్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. ఆయనను ఇన్‌స్టాలో ఫాలో అయ్యే వారి సంఖ్య 43.2 మిలియన్‌లు.

- మిగతా 2లో..



## డయేరియా నివారణకు అన్ని చర్యలు తీసుకున్న ప్రభుత్వం

- ముందస్తు చర్యలతో ప్రాణనష్టాన్ని నివారించిన అధికారులు
- డయేరియాప్రాంతాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్ పర్యటన

ప్రజాభూమి ప్రతినిధి, శ్రీకాకుళం : డయేరియా ప్రభావిత ప్రాం తాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గురువారం పర్యటిం చారు. అనం తరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం శ్రీకాకుళం కార్పొరేషన్‌లో డయేరియా అదుపులోకి వచ్చిందన్నారు.

2 లో..

## హెరిటేజ్‌పై చర్చకు ప్రభుత్వంసిద్ధంగా లేదు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ముఖ్యమైన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, కల్తీ నెయ్యి వ్యవహారంపై చర్చకు అంగీకరించిన ప్రభుత్వం.. సభలో మాత్రం సమాధానం చెప్పలేక ఉద్దేశపూర్వకంగా వాయిదా వేయించిందని, మంత్రి పయ్యావుల కేశవ్ అనుచితంగా వ్యవహరించారని మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. వెలగపూడిలోని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్సీలతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఇందాపూర్ ముసుగులో చంద్రబాబు కుటుంబ సంస్థ హరిటేజ్ చేసిన అవినీతి గురించి చర్చ జరగడం ఇష్టం లేకనే అడుగడుగునా ఆటకం కల్పించడంతోపాటు, సభా నియమాలను సైతం ఉల్లంఘించారని ఆరోపించారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కూడా రేవంత్ రెడ్డి మాటలను ఖండించకుండా వత్తాసు పలికేలా మాట్లాడారని వెల్లడించారు. వారి సన్నిహిత సంబంధాలు, రాజకీయ ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహం చేస్తున్నారని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు.

2 పేజీలో..

### సభలో అడుగడుగునా ఆటంకాలు కల్పించారు

- లఘు చర్చలో స్టేట్‌మెంట్ అంటూ కొత్త సాంప్రదాయం
- సభను తెలుగుదేశం కార్యాలయంగా మార్చేశారు
- మంత్రి పయ్యావుల కేశవ్ సభను కనుసైగలతో శాసించారు
- చర్చ జరగకుండా కూటమి సభ్యులు ఛైర్మన్ పోడియం చుట్టుముట్టారు
- బీఏసీలో చర్చకు అంగీకరించి సభలో ఛైర్మన్‌తో అమర్యాదగా వ్యవహరించారు
- మండలి సమావేశాల చరిత్రలో ఇది చీకటి రోజు
- ప్రభుత్వం బాధ్యత లేకుండా ప్రవర్తించింది
- టీటీడీ నిధులు దోపీడీపై మా వద్ద ఆధారాలున్నాయి - డెయిరీ మాఫియాను సృష్టించి హెరిటేజ్ దోచుకుంది
- శాసనసభలో చంద్రబాబు చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలు
- వాటిని ఆధారాలతో సహా నిరూపిస్తామనే కూటమిలో భయం
- సమావేశాల ఆఖరి రోజు వరకు లడ్డూపై చర్చకు పట్టుబడతాం
- స్పష్టం చేసిన వైయస్సార్సీపీ ఎమ్మెల్సీలు



## అసైన్డ్ భూముల చట్టసవరణకు అసెంబ్లీ ఆమోదం

- సౌర విద్యుత్ సంస్థలకు లీజుకు ఇచ్చేలా చట్టం
- రాష్ట్రంలో 10వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టుల లక్ష్యం


ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లును రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. అసైన్డ్ భూములను సౌర విద్యుత్ సంస్థలకు లీజుకు ఇచ్చేలా చట్టసవరణ చేశామని.. హరిత ఇంధన సంస్థలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.



కర్బన ఉద్గారాలు సున్నాకు తీసుకురావటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 10వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అంచనా వేస్తున్నామన్నారు. గతంలో ఇలాంటి ప్రాజెక్టులకు అసైన్డ్ భూములు తీసుకోవడం సాధ్యమయ్యేది కాదని, చట్ట సవరణ ద్వారా అసైన్డ్ భూములు లీజుకు ఇచ్చే వెసులుబాటు కలుగుతోందని మంత్రి తెలిపారు.

2 లో



## మరో ఎన్‌కౌంటర్..

- భద్రతాబలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టుల మృతి
- ఆపరేషన్ కగార్ పేరుతో మావోలపై విరుచుకుపడుతున్న బలగాలు
- ఛత్తీస్ గఢ్ ఇంద్రావతి ప్రాంతంలో మరో ఎన్ కౌంటర్
- మృతదేహాలతో పాటు భారీగా ఆయుధాల స్వాధీనం

2 పేజీలో..

ఛత్తీస్‌గఢ్ : మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపిన సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా సాగుతున్న ఈ ఆపరేషన్ లో వందలాది మంది మావోలు మృతి చెందారు. వీరిలో అత్యంత కీలకమైన మావో లీడర్లు కూడా ఉన్నారు. ఇప్పటికే అనేక మంది మావోలు లొంగిపోయారు. పలువురు మావోలు లొంగిపోవడానికి సిద్దంగా ఉన్నారు. మరోవైపు, మావోలపై భద్రతాబలగాలు విరుచుకుపడుతూనే ఉన్నాయి.

## సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు

ఆపరేషన్ చిన్నారి తల్లి' ప్రత్యేక డ్రైవ్ : ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు. ఏపీ వ్యాప్తంగా 'ఆపరేషన్ చిన్నారి తల్లి' ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించి నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన 'ఆపరేషన్ చిన్నారి తల్లి' పోస్టర్‌ను మంగళగిరి డీజీపీ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడారు. చిన్నారులపై లైంగిక నేరాల నివారణెళె లక్ష్యంగా చర్యలు చేపట్టామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.

- మిగతా 2లో..



# ప్రజాభూమి

శుక్రవారం, ఫిబ్రవరి 27, 2026



## సంపాదకీయం

### మమతా బెనర్జీ కళ్లు తెరవాలి !



బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల అజమాయిషీలో జరగాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటే సర్ ప్రక్రియను అడ్డుకోరాదని మమతా బనర్జీకి సుప్రీం గట్టిగానే సూచించింది. నిజానికి సర్ ప్రక్రియ ద్వారా ఓట్లను సంస్కరించడం అవసరమే. తమిళనాట లక్షల్లో ఓట్లు తొలగించారు. గుజరాత్‌లోనూ తొలగించారు. ఇప్పుడు దక్షిణాదిలో కూడా సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ క్రమంలో ఓట్లు తొలగింపు వల్ల ఎవరైనా తమ ఓటు నిజంగానే కోల్పోతే వారి పక్షాన ప్రభుత్వం పోరాడాలి. అంతే తప్ప అడ్డుకోవడం సరికాదు. ఇదేదో రాజ్యాంగ విఘాతం కలిగించారన్న రీతిలో ప్రచారం చేయడం విపక్షాలకు తగదు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడు తున్నాయి. బ్యాలెట్ బాక్స్ లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్ని కల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ పక్రియలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పిస్తున్నారు. విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. 'సర్' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ అపచారం జరిగిందని అంటున్నారు. ఇలా కాకుండా ఎక్కడైనా ఓట్ల తొలగింపుతో ఎవరైనా నష్టపోతే దానిని ఆధారంగా చేసుకుని పోరాడాలి. కానీ మొత్తం ప్రక్రియనే వ్యతిరేకించడం ద్వారా రాజ్యాంగాన్ని తృణీకరిస్తున్నాయని గుర్తించాలి. సుప్రీం ఇచ్చిన ఆదేశాలు లేదా సూచనలు ఆయా రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇంకా సర్ ప్రక్రియను అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచన నుంచి రాజకీయ పార్టీలు బయటపడాలి. ఎన్నికల కమిషన్ పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళ నాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షు డు రాహుల్గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిలపడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. బీహార్లో 'సర్' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్ను కాంగ్రెస్ పార్టీ విపరీ తంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది. ఎన్నికలు సజావుగానే నడిపించింది. బీహార్లో అప్పటికే అధికారంలో ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. అంటే విపక్షాల అభ్యంతరాలు ఎవరినీ కదిలించలేదన్నది సుస్పష్టం. అయినా కాంగ్రెస్ తదితర పక్షాలు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న ధోరణిలో తమ పిడివాదంతో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ చేస్తోంది. బీహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలో మార్పు తెచ్చుకోగలదని అందరూ భావించారు. కానీ అలా జరుగలేదు. కనీసం ఆది నుంచీ ఒకే మాటమీద వ్యవహా రాన్ని నడిపిస్తున్నారు. బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడడం వంటివి ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయన్నది కాంగ్రెస్ ఆరోపణలు. బిజెపి ఓటర్లకు ఆయా నియోజక వర్గాల్లో నగదు పంచుతున్నా చర్యలు తీసుకోకుండా, ఇసి సహకరిస్తోందని విపక్షాలు గట్టిగా నమ్ముతున్నాయి.

తాజాగా పశ్చిమ బెంగాల్లో ఓటర్ల జాబితా సవరణ మొదలైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఎన్నికల కమిషన్పై రుసరుసలాడుతున్నారు. దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఒక ఉద్దేశపూర్వక కుట్రగా అభివర్ణించారు. బీహార్ లో 'సర్' అమలులో విజయవంతమైన కార్యక్రమంగా రూపొందించి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేప ట్టేందుకు ఇసి నిర్ణయం తీసుకుందంటే అది ఎంతోమంచి కార్యక్రమమేననుకోవాలి. అయినా బిజెపియేతర ఇండియా కూటమిలు ప్రధానపక్షమైన కాంగ్రెస్ఎన్నికల కమిషన్ వివవరణలను ఆకళింపు చేసుకోలేకపోయింది. దానికితోడు దేశవ్యాప్త 'సర్' విచారణ కోసం నియమితులైన 16మంది బిఎల్ఎలు ఒత్తిడి వల్లనే మరణించారన్న వార్తలను ఆసరాగా చేసుకుని ఇసి ఒత్తిడిలపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. పశ్చిమ బంగలోని ధులగోరి, బిరాటి, న్యూటేన్ ఘుసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు ఓటర్ల జాబితా పరిశీలనలో తగు పత్రాలు చూపలేక అక్రమంగా వలస వచ్చినట్లు తేలినవారంతా ఇప్పుడు బంగ్లాదేశ్ దారిపట్టారు. ఇప్పడీ కార్యక్రమం వలన పశ్చిమ బెంగాల్లో సంక్లిష్ట పరిస్థితులేర్పడ్డా యి. బంగ్లాదేశ్ నుంచి వచ్చి బెంగాల్లో ఉండేవారి పత్రా లను చూసే పనిని బిఎస్ఎఫ్ జవాన్లకు అప్పగించారు. వెనక్కివెళ్లే సమయంలోనూ వీరే వారిపత్రాలను పరిశీ లించి పోలీసులకు పంపాల్సి ఉంటుంది. ఈ పక్రియ ఎంతో కష్టమైనది. సుదీర్ఘమైనది. బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రే షన్తో బెంగాల్ పోలీసులు సతమత మవుతున్నారు. సరైన పత్రాలు లేనివారిని నిర్బంధించి జైల్లోపెట్టే పరిస్థితి ఉంది. నిజానికి బంగ్లాదేశీయులు పశ్చిమ బెంగాల్లో ప్రవేశించిన ప్పుడు దళారీల ద్వారా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు, ఓటరు ఐడీలతో ప్రవేశించారు. ఇప్పుడు అలాంటి ఎన్నీ బయటపడి పత్రాలన్నీ నకిలీవని తేలుతున్నందున మమతా బెనర్జీ సిగ్గుపడాలి.

## పుడమితల్లిని పులకింప జేస్తాం..

గతంలో వాజ్ పేయి ప్రభుత్వంలో గంగా- కావేరీ నదుల అనుసంధాన సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయన్నారు. అందుకే రాష్ట్రంలో నదులు అనుసంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే :** 2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్ల వ్యయం చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. గడచిన 20 నెలల్లో రూ.20 వేల కోట్లను ఈ రంగానికి వెచ్చించినట్టు తెలిపారు. 738 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువను విస్తరించి కుప్పంలో పరమసముద్రం చెరువు వరకూ నీటిని తీసుకెళ్లామని అన్నారు. మడకశిర వరకూ నీటిని తీసుకెళ్లి ఆ ప్రాంత వాసుల దాహార్తిని తీర్చామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టుల న్నీ టీడీపీ, కూటమి హయాంలో నిర్మించినవేనని సీఎం స్పష్టం చేశారు. ధవళేశ్వరం బ్యారేజీ కట్టిన కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుంచుకుంటున్నామని అన్నారు. ఆనాడు రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రినీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టింది ఎన్టీఆర్ అని సీఎం స్పష్టం చేశారు. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీరిచ్చి, శ్రీశైలంలో 100 టీఎంసీలను రాయలసీమకు తరలించామని.. అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ పూర్తి చేసి మార్కాపురం, ప్రకాశం జిల్లా సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 30 ఏళ్లకు ముందు ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని.. ఇప్పుడు ఈ ఏడాది జూలైలోనే మొదటి దశ పూర్తి చేసి నీళ్లు ఇస్తామని అన్నారు. ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ఇంకా రూ.2500 కోట్ల మేర వ్యయం చేయాల్సి ఉందని .. బుధవారమే రూ.456 కోట్ల వ్యయంతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసినట్టు వివరించారు. వెలిగొండకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ చోరీ చేసే ప్రయత్నం గత పాలకులు చేశారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కుప్పంలోనూ ట్యాంకర్లు తీసుకువచ్చి కాలువలో నీళ్లు పోశారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపైనా గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని సీఎం ఆక్షేపించారు. రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని వివరించారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి.. డయాఫ్రాం వాల్ ను గోదాట్లో కలిపేశారని సీఎం వ్యాఖ్యానించారు. మళ్లీ ఆ ప్రాజెక్టును పరుగులు పెట్టించి పుష్కరాలకంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. అలాగే చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేసి ఏలూరు, కృష్ణా జిల్లాల్లోని ఎగువ భూములకు నీరందేలా చర్యలు చేపడతామన్నారు.

**ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు :** రాష్ట్రంలోని అన్ని చిన్నా పెద్ద రిజర్వాయర్లలో 1312 టీఎంసీల మేర నిల్వ చేసుకునే అవకాశం ఉందని ప్రస్తుతం 793 టీఎంసీల మేర నీటితో రిజర్వాయర్లు కళకళ లాడుతున్నాయని సీఎం అన్నారు. అందుకే పంట సీజన్ ను ముందుకు జరిపేలా మే 15 నాటికే నారుమళ్లకు నీరు ఇచ్చేలా ప్రణాళిక చేస్తున్నామన్నారు. దీనికి అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులంతా రైతులను చైతన్యవంతులను చేయాలని స్పష్టం చేశారు. 16 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ తో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఉందని ముఖ్యమంత్రి వివరించారు. నీటి నిర్వహణ నుంచి పొదుపు చేసే వరకూ వివిధ కార్యక్రమాలను రైతులతో కూడిన నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పెంపునకు కూడా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని.. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సగటున 7.3 మీటర్ల లోతున భూగర్భజలాలు ఉన్నాయని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జల సంరక్షణా చర్యల కారణంగా సగటున 6 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయన్నారు. తద్వారా చాలా ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల ద్వారా విద్యుత్ వినియోగం కూడా తగ్గిందని.. రూ 91 కోట్ల మేర విద్యుత్ కూడా ఆదా అయ్యిందని వివరించారు. నదులు పారే చివరి రాష్ట్రంగా ఏపీకి ఉండే నీటి భద్రత మరే రాష్ట్రానికీ లేదన్నారు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని.. తిరుమలలో 89 శాతం మేర పచ్చదనం ఉందన్నారు.

**పోలవరం-నల్లమల సాగర్ లింకు రెండు రాష్ట్రాలకూ లాభమే**

పోలవరం - నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని.. పొరుగు రాష్ట్రం దీనిపై అభ్యంతరాలను తెలియచేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి శాసనసభలో వ్యాఖ్యానించారు. గోదావరి నుంచి వృధాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను మాత్రమే తరలించేలా ఈ ప్రాజెక్టు చేపట్టామని అన్నారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా.. దీనికి తాము ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుతో రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందన్నారు. గత పాలనలో గుండ్లకమ్మ గేట్లు కొట్టుకు పోతే వాటిని పెట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని.. పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకు పోయినా దానిని గుర్తించలేని పరిస్థితి సీఎం ఎద్దేవా చేశారు. తాను చేయని తప్పు కు అరెస్టు చేసిన తనను 53 రోజుల పాటు జైల్లో పెట్టారని సీఎం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. నీటి భద్రతను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యల్ని తీసుకువస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రతీ ఎకరాకు సాగునీరు, ప్రతీ ఇంటికీ సాగునీరు, పరిశ్రమలకు నీరు ఇచ్చేలా సంకల్పంతో పనిచేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.

## హెరిటేజ్‌పై చర్చకు ప్రభుత్వంసిద్ధంగా లేదు

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీలతో కలిసి మాట్లాడిన మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఇంకా ఏమన్నారంటే..” తిరుమల శ్రీవారి ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని ఆరోపిస్తూ, గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం, జగన్‌గారిపై బురద చల్లి, చివరకు దేవ దేవుణ్ని కూడా రాజకీయాల్లోకి లాగి చంద్రబాబు చేసిన కుట్రలు, తిరుమల సొమ్మును దోచుకోవడానికి ఆయన చేసిన అవినీతి వ్యవహారం సీబీఐ సిట్ ఛార్జ్‌షీట్, హెరిటేజ్--ఇందాపూర్ డెయిరీ బంధం వెలుగులోకి రావడంతో.. బట్టబయలయ్యాయి. అయినా ఇంకా నిస్సిగ్గుగా ఎదురుదాడి చేస్తూనే ఉన్నారు. పార్టీ అధికారంలో ఉంది కాబట్టి ఈరోజు తప్పించుకుని ఉండొచ్చుగాక, కానీ వారు చేసిన అపచారాలకు భవిష్యత్తులో మాత్రం ఖచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదు. చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారు. మేము మాత్రం ఆ అంశాలపై చర్చ విషయంలో వెనుకంజ వేయబోము. సమావేశాల చివరి రోజు వరకు కల్తీ నెయ్యి, ఇందాపూర్--హెరిటేజ్ సంబంధాలపై చర్చకు పట్టుబడుతూనే ఉంటాం. కాగా, మీడియా పబ్లిసిటీ కోసం సభా మర్యాదలు, వ్యక్తుల గౌరవాన్ని కించపరచడం ఏ మాత్రం తగదు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారు? అసలీ ప్రాజెక్టు ఎందుకు ఆగింది? తెలంగాణ అసెంబ్లీలో ఆ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు నిజమా కాదా? అని మండలిలో ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తే దానికి నేరుగా సమాధానం చెప్పకుండా పిట్టకథలతో డైవర్ట్ చేయాలని చూశారు. రాయలసీమ ప్రాంతానికి జీవనాధారం లాంటి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తూ కల్లబొల్లు మాటలతో కాలక్షేపం చేశారు. కీలకమైన ప్రాజెక్టు గురించి సమాధానం చెప్పే సత్తా లేక ప్రభుత్వం చేతులెత్తేసింది. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఈ ప్రభుత్వం ఖండించలేకపోతోంది.

'మీరడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పం. మాకు నచ్చిన వాటి గురించి మాట్లాడతాం' అనే విధంగా వ్యవహరించారు. నేరుగా సమాధానం చెప్పలేక మధ్యలో హరీశ్‌రావు పేరును, బీఆర్ఎస్ పార్టీని తీసుకొచ్చి చర్చను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారు. వారి రాజకీయ ప్రయోజనాల కోసం హరీశ్‌రావు, బీఆర్ఎస్ పార్టీ ఏం వ్యాఖ్యలు చేసి ఉన్నా వాటిని వైయస్సార్‌సీపీ ఖండిస్తోంది. కానీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కూడా రేవంత్ రెడ్డి మాటలను ఖండించకుండా వత్తాసు పలికేలా మాట్లాడారు. వారి సన్నిహిత సంబంధాలు, రాజకీయ ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహం చేస్తున్నారు.

దేవదేవుడి లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు కలిసిందంటూ సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని సీబీఐ సిట్ ఛార్జిషీట్ సాక్షిగా తేలిపోయింది. చంద్రబాబు తన వ్యక్తిగత స్వార్థం, రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలే ధ్యేయంగా స్వామి వారిని రాజకీయాల్లోకి లాగాడని ఆధారాలతో సహా ప్రజలు అర్థం చేసుకున్నారు. ఇందాపూర్ డెయిరీ ముసుగులో టీటీడీ సొమ్మును హెరిటేజ్ కి దోచిపెట్టడానికే కల్తీ నెయ్యి పేరుతో దుష్ప్రచారం చేశాడు. తిరుమలకు నెయ్యి సరఫరాలో ఇందాపూర్, వైష్ణవి, సంగం డెయిరీల పాత్రపై కూలంకషంగా చర్చ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాం. బీఏసీ సమావేశంలో అన్నింటికీ అంగీకరించి మా సభ్యులు మాట్లాడటానికి ఛైర్మన్ అవకాశం కల్పిస్తే, క్వశ్చన్ అవర్ ముందు పెట్టాలని కొత్త సాంప్రదాయం తీసుకొచ్చారు. ఆ తర్వాత స్టేట్ మెంట్ ఇస్తామని చర్చ ప్రారంభం కాకుండానే ముగించారు.

షార్ట్ డిస్కషన్‌లో స్టేట్‌మెంట్ ఇవ్వడం ఏంటి? ఛైర్మన్‌కు కూడా తెలియకుండా సభను హైజాక్ చేసే ప్రయత్నం చేశారు. మండలిని టీడీపీ కార్యాలయం అనుకుంటున్నారేమో!. చంద్రబాబు కుటుంబ సంస్థ హెరిటేజ్ అవినీతి బాగోతం బయటపడుతుందనే భయంతోనే ప్రభుత్వం చర్చ జరపకుండానే ముగించింది. చేతిలో అధికారం ఉంది కదా అని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీ సభ్యులు ఛైర్మన్ పోడియం వద్దకి వచ్చి గొడవ పెట్టి సభను వాయిదా వేయించడం ఎప్పుడూ జరగలేదు. చర్చకు భయపడి ఛైర్మన్ గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడటమే కాకుండా వైయస్సార్‌సీపీ వాకౌట్ చేసిందని అధికార పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు. ఎన్నాళ్లయినా కల్తీ నెయ్యిపై చర్చకు వైయస్సార్‌సీపీ పట్టుబడుతూనే ఉంటుంది.

ఇందాపూర్ డెయిరీ అనేది చంద్రబాబు కుటుంబ సంస్థ హెరిటేజ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ అనే విషయం వారి వెబ్‌సైట్‌లోనే రాసుకున్నారు. ఇదే ఇందాపూర్ డెయిరీ బహిరంగ మార్కెట్‌లో కేజీ నెయ్యి రూ.560లకు విక్రయిస్తూ టీటీడీకి మాత్రం రూ.658లకు సప్లై చేయడం అవినీతి కాదా? వైష్ణవి డెయిరీ, సంగం డెయిరీలు వేర్వేరు కాదనీ తేలిపోయింది. ఏఆర్ డెయిరీ పంపిన నెయ్యి ట్యాంకర్లను కల్తీ అని టీటీడీ తిరస్కరించి పంపితే, అవే ట్యాంకర్లు వైష్ణవి డెయిరీ పేరుతో మళ్లీ ఎలా టీటీడీపీలోకి ప్రవేశించాయి? ఆ నెయ్యిని లడ్డూ తయారీలో ఎందుకు వాడారు? ఇది కూటమి ప్రభుత్వంలోనే కదా జరిగింది? వాటన్నింటిపై చర్చకు డిమాండ్ చేస్తే ప్రభుత్వం పారిపోయింది.

ఇప్పుడే కాదు గతంలో 2014--19 మధ్య చంద్రబాబు సీఎంగా ఉండగా హెరిటేజ్ డెయిరీకి మజ్జిగ సరఫరా కాంట్రాక్టు ఇచ్చి దోచుకున్నాడు. వీటన్నింటిపై మండలిలో సమాధానం చెప్పలేకపోయింది. దేవుడిని అడ్డం పెట్టుకుని భారీ అవినీతికి పాల్పడిన చంద్రబాబు, దాన్ని కప్పి పుచ్చుకునేందుకు కల్తీ నెయ్యి పేరుతో రాజకీయ కుట్రకు తెర లేపిందే కాకుండా ఆ నెపాన్ని వైయస్సార్‌సీపీ మీదకు నెట్టాడు.

చిట్టచివరికి చంద్రబాబు పాపం పండింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగి ఆయన చేసిన కుట్రలు, తిరుమల సొమ్మును దోచుకోవడానికి చేసిన అవినీతి బయటపడింది. దేవుడి ముసుగులో చేయరాని తప్పులు చేశారు. ఆలయ ప్రతిష్టను దెబ్బతీయడమే కాకుండా కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు. దేవుడి సంపదను దోచుకోవడం కోసం ఆయన పవిత్ర ప్రసాదంపై నిందలేయడం క్షమించరాని తప్పు. అధికారంలోకి ఉంది కాబట్టి ఈరోజు తప్పించుకుని ఉండొచ్చుగాక, కానీ వారు చేసిన అపచారాలకు భవిష్యత్తులో మాత్రం ఖచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదు. చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారు. మాయమాటలతో తిరుమల తిరుపతిని ఏ విధంగా దోచుకుంటున్నారో ప్రజలందరికీ తెలియాలి.

దేవుడి ముసుగులో చంద్రబాబు చేసిన కుట్రలన్నీ బయట పడిపోతుంటే సమాధానం చెప్పుకునే ధైర్యం లేక దివంగత వైయస్సార్‌ని తీసుకొచ్చి ఏడు కొండలను రెండు కొండలు చేశాడంటూ చంద్రబాబు మరో తప్పుడు ప్రచారానికి తెరలేపాడు.


అది కూడా తప్పని జీవో నెంబర్లతో సహా రుజువు చేశాం. రాజకీయ లబ్ధి కోసం ఏడు కొండలను రెండు కొండలుగా చేస్తామని ప్రచారం చేసిన ఘనుడు చంద్రబాబేనని ప్రజల ముందు ఆధారాలు పెట్టాం. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమి వచ్చాక, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆలయాల్లో వరుసగా దుర్ఘటనలు జరిగి ఎంతోమంది అమాయకులైన భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు. తిరుమతి, సింహాచలం, కాశీబుగ్గ, కోటప్పకొండ ఆలయాల్లో జరిగిన దుర్ఘటనలే ఉదాహరణలు. శ్రీశైలం ఆలయంలో దర్శనానికి వచ్చిన భక్తులు అలమటించిపోయారు. ఆలయంలో భక్తులపై లాఠీచార్జి చేయడం ఏంటి? ఎప్పుడూ చూడని దారుణాలు కూటమి పాలనలోనే జరుగుతున్నాయి.

గతంలోనూ పుష్కరాల పేరుతో ఆలయాలను నేలమట్టం చేశారు. చంద్రబాబు ప్రచార పిచ్చికి 29 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఇవన్నీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జరిగినా దుర్ఘటనలే. ప్రభుత్వం చేసిన హత్యలుగానే చూడాలి. కానీ ఏ దుర్ఘటనలోనూ నిందితులపై చర్యలు తీసుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూనే ఉన్నారు. అందుకే, ఈ దుర్ఘటనలకు ఫుల్‌స్టాప్ పడటం లేదని” మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు.

## సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు

పోక్సో కేసుల్లో జీరో పెండెన్సీ - 60 రోజుల్లో ఛార్జ్‌షీట్లు, స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా శిక్షల శాతం పెంచుతున్నామని తెలిపారు. తరచూ లైంగిక నేరాలకు పాల్పడే వారిపై సెక్సువల్ ఆఫెండర్స్ షీట్స్ (ఎస్ఓఎస్) నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు. సున్నిత ప్రాంతాల్లో పటిష్టమైన రాత్రి గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లలో 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్'లపై అవగాహన కార్యక్రమాలు... చిన్నారుల తల్లులను అప్రమత్తం చేస్తున్నామని వివరించారు. బాధితులకు కౌన్సిలింగ్, పునరావాస సహాయం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

## ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు



ఆ తరువాతి స్థానాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో (15 మిలియన్ ఫాలోవర్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా (14.4 మిలియన్ ఫాలోవర్లు), తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్ (11.6 మిలియన్ ఫాలోవర్లు), అ÷-జ్గ÷ంటీనా ప్రెసిడెంట్ జేవియర్ (6.4 మిలియన్ ఫాలోవర్లు) ఉన్నారు. ట్రంప్‌తో పాటు ఆ తరువాత నాలుగు స్థానాల్లో ఉన్న నేతల ఫాలోవర్లు సంఖ్యను కూలిపి చూసినా ప్రధాని మోదీ కంటే తక్కువగానే ఉండటం గమనార్హం. ఇక భారతీయ నేతల్లో కూడా ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని నెం.1గానే ఉన్నారు. ప్రధాని తరువాతి స్థానంలో ఉన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు 16.1 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు ఉండగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉన్న ఫాలోవర్ల సంఖ్య 12.6 మిలియన్లు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ప్రధాని ఇన్‌స్టా వేదికగా వివిధ అధికారిక కార్యక్రమాలు, అంతర్జాతీయ పర్యటనలు, రాజకీయ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు వివరాలను పంచుకుంటూ ఉంటారు. తన మనసులోని భావాలను కూడా ఫాలోవర్లతో షేర్ చేసుకుంటుంటారు.

## అసైన్డ్ భూముల చట్టసవరణకు అసెంబ్లీ ఆమోదం

తద్వారా అసైన్డ్ భూముల యజమానులకు అ÷-దదే రూపంలో ఆదాయం వస్తుందన్నారు. రెండేళ్లకు ఒకసారి లీజు మొత్తాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వాలు కలిపి 35 లక్షల ఎకరాల భూములను అసైన్డ్ చేశాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అసైన్డ్ భూములు చాలా చోట్ల చేతులు మారాయని.. పేదల నుంచి భూములు తీసుకున్నవారు లబ్ది పొందుతున్నారని తెలిపారు. అసలు లబ్దిదారులకే లీజు డబ్బు అందేలా చూడాలని సూచించారు. కొన్ని చోట్ల అసైన్డ్ భూముల్లో పండ్ల తోటలు సాగు చేస్తున్నారని, అలాంటి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైసీపీ హయాంలో భూముల ఫ్రీ-హోల్డ్‌లో కుంభకోణం జరిగిందని, దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

## ఏపీ సీఎస్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం..

గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం గ్రూప్-1 ద్వారా ఎంపికైన వారిని దర్యాప్తును ప్రభావితం చేయని అప్రాధాన్య (నాన్-ఫోకల్) పోస్టుల్లోకి తక్షణం బదిలీ చేయాలని కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఆ ఆదేశాలు అమలు కాకపోవడంపై ధర్మాసనం సీఎస్‌ను నిలదీసింది. “మీరు పదవీ విరమణకు దగ్గరగా ఉన్నారు. మిమ్మల్ని నాలుగు రోజులు జైల్లో ఉంచితే మిగిలిన అధికారులు దారిలోకి వస్తారు. కోర్టు ఆదేశాలను సీఎస్ గౌరవించకపోతే కింది స్థాయి అధికారులు ఏం నేర్చుకుంటారు?” అని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. డిప్యూటీ కలెక్టర్లు, డీఎస్పీల వంటి కీలక పోస్టుల్లో ఉన్నవారిని బదిలీ చేయడానికి ఇబ్బంది ఏమిటని ప్రశ్నించింది. “అభ్యర్థులు మిమ్మల్ని మేనేజ్ చేశారా? లేక మీరు వారితో కుమ్మక్కయ్యారా?” అంటూ సూటిగా ప్రశ్నించింది. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) వాదనలు వినిపిస్తూ.. ఫోకల్, నాన్-ఫోకల్ పోస్టుల నిర్వచనంపై స్పష్టత లేనందునే న్యాయసలహా కోరామని తెలిపారు. ఈ వాదనను కోర్టు తోసిపుచ్చింది. “ఏఐని అడిగినా ఆ పదాలకు అర్థం చెబుతుంది, మీకే తెలియదా?” అని ఎద్దేవా చేసింది.

“జైలుకు వెళ్తారా? లేక ఆదేశాలు అమలు చేస్తారా?” అని సీఎస్‌ను ధర్మాసనం నిలదీయగా.. గురువారం నాటికి ఉత్తర్వులు అమలు చేసి నివేదిక సమర్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మలతో కూడిన ధర్మాసనం ఈ హామీని నమోదు చేసుకుని, విచారణను గురువారానికి వాయిదా వేసింది. ఆదేశాలు అమలు చేస్తే సీఎస్ వ్యక్తిగతంగా హాజరుకావాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.

## డయేరియా నివారణకు అన్ని చర్యలు తీసుకున్న ప్రభుత్వం

ప్రభుత్వం డయేరియా వ్యాప్తి జరుగుతుందని తెలిసిన వెంటనే అన్ని రకాల చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుతానికి 102 మంది మాత్రమే చికిత్స పొందుతున్నారని.. మొత్తం 120 కేసులు రిపోర్ట్ అయ్యాయని వెల్లడించారు. ప్రజలను ఆదిలోనే అప్రమత్తం చేయటంతో ప్రాణనష్టం నివారించగలిగామని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించిందని అన్నారు. మంచినీటి సమస్య ఉందనే అపోహలు ఉన్నాయని... దానిపై మరింత విస్తృతంగా పరీక్షలు చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిపై చర్చకు రాగలరా అంటూ వైసీపీకి సవాల్ విసిరారు కేంద్రమంత్రి. గత ప్రభుత్వంలో పనులన్నీ అయినవారికి కేటాయించి డబ్బులు తినేశారని ఆరోపించారు. రూ.100 కోట్లు పైగా గ్రాంట్స్ మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. డయేరియా విషయంలోనూ వైసీపీ శవ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో కాంట్రాక్టులు సిండికేట్ చేసి కమిషన్లు తీసుకున్నారని కేంద్రమంత్రి ఆరోపించారు. విమర్శలు చేస్తున్న వైసీపీ నేతలు.. వారి హయాంలో ఎందుకు పనులు మొదలు పెట్టలేదని కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రశ్నించారు. డయేరియా వల్ల చనిపోయిన ఒకరికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించామని.. మిగతా వారి మరణాలపై పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వైసీపీ నేతలు.. ప్రజల చావులను కోరుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ కూర్మారావు సేవలు కార్పొరేషన్‌కు అవసరమని అన్నారు. హీట్ ఆఫ్ మూమెంట్‌లో ఆయన్ను సస్పెండ్ చేశారని.. దీనిపై ప్రభుత్వంతో మాట్లాడతానని చెప్పారు. కమిషనర్ కూర్మారావు విధుల్లో చేరిన 20 రోజుల్లో మంచి పనులు చేపట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## ఎన్‌కౌంటర్.. మరో ఎన్‌కౌంటర్..

తాజాగా, ఛత్తీస్ గఢ్ బీజాపూర్ జిల్లా ఇంద్రావతి ప్రాంతంలో మరో ఎన్ కౌంటర్ చోటు చేసుకుంది. భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోలు హతమయ్యారు. ఘటనా స్థలి నుంచి మృతదేహాలతో పాటు, భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ... జంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రావతి నది ప్రాంతంలో ఈ ఘటన జరిగిందని తెలిపారు. పారిపోయిన మావోల కోసం కూంబింగ్ జరుగుతోందని వెల్లడించారు.

# చేనేత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



### రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభు త్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు చేనేత ఉత్పత్తుల విక్రయాలు పెంచేలా ఎగ్జిబి షన్లు, స్టా ళ్లు ఏర్పాటు చేస్తోంద న్నారు. ఏపీ బడ్జెట్ సమా వేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవర ణలో ఏర్పా టు చేసిన చేనేత స్టాళ్లను మంత్రి కొలుసు పార్థ సారథి గురువారం సందర్శిం చారు.ఈ సంద ర్భం గా ఆయన వివిధ జిల్లాల నుంచి వచ్చిన చేనేత ఉత్పత్తులను, వాటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల స్పం దనతో అమ్మకాల గురించి ఆరా తీశారు. నేతన్నల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి నేతన్న లకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయబోతు న్నామన్నారు. చేనేత సహకార సంఘాలకు విడతలవారీగా బకాయిలు సైతం విడుదల చేశామన్నారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలో నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నారని మంత్ర కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు.


## ఏపీలో కూడా 'నో హెల్మెట్ - నో ఫ్యూయ ల్'




**అసెంబ్లీలో బాపట్ల ఎమ్మెల్యే కీలక ప్రతిపాదన**
**ప్రజల ప్రాణ రక్షణే ధ్యేయం — సీఎం చంద్రబాబు దార్శనికతకు ఎమ్మెల్యే ప్రశంసలు**
**యూపీ తరహాలో కఠిన నిబంధనలు అమలు చేయాలని విన్నపం**
**ద్విచక్ర వాహనదారుల భద్రతపై అసెంబ్లీలో గళమెత్తిన నరేంద్ర వర్మ రాజు**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అసెంబ్లీ వేదికగా ఒక వినూత్న ప్రతిపాదన చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో ప్రజల ప్రాణా లకు అత్యంత విలువ ఉందని పేర్కొన్న ఆయన, ఉత్తరప్రదేశ్ తరహాలో ఆంధ్రప్ర దేశ్‌లో కూడా 'నో హెల్మెట్ - నో ఫ్యూల్' (హెల్మెట్ లేకపోతే పెట్రోల్ లేదు) నిబంధనను అమలు చేయాలని కోరారు. ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ ; ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తారు. సురక్షిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా మౌలిక వసతులతో పాటు పౌరుల ప్రాణ రక్షణ కోసం వినూత్న చట్టాలు తీసుకురావడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు" అని ఎమ్మెల్యే కొనియాడారు.

## జన గణ మన.. జయహే





కృష్ణాజిల్లా మచిలీపట్నం
(ప్రజా భూమి ప్రతినిధి)
భారత గడ్డమీద పుట్టిన ఏ పౌరుడికైనా రెపరెపలాడే మువ్వన్నెల జెండాను చూడగానే ఎదో తెలియని ఉత్సాహం ఆనందం. మన జెండా జాతీయ జెండా మనం తలెత్తుకుని చూడాలి అలాగే మన తల పైకి ఎత్తితే జెండా కనిపించాలి. కాని కృష్ణాజిల్లా మచిలీప ట్టణం మంగినపూడి బీచ్ లో ఎంతో ఖర్చు చేసి జాతీయ జెండా స్థూపం ఏర్పాటు చేశారు. ఆ కమ్మని దృశ్యాన్ని కనులారా చూడాలి తనువూ పిలకించి పోయేలా ఆ జెండాను చూసి కాసేపు బీచ్ లో విహరించాలి అని ఎంతోమంది సందర్శకులు మచిలీపట్టణం మంగినపూడి బీచ్ కు రావడం నిరాశతో వెను తిరగడం జరుగుతోంది. ఈ బీచ్ లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా నిర్వాహకుల లోపమా లేక ప్రకృతి లోపమో తెలియదు. నాలుగురోజులు జెండా ఉంటే మళ్ళి నెల రోజుల పాటు జాతీయ జెండా కనిపించదు.ఈ విషయమై అక్కడి నిర్వాహకులను వివరణ అడిగితే మైండ్ బ్లోయింగ్ సమాదానం ఇచ్చారు. బీచ్ ఏరియాలో ఇంత పెద్ద జాతీయ జెండాను పర్యాటకుల కొరకు ఎప్పుడు ఎగిరేలా చేయడం అంత ఈజీ కాదు తెలుసా వారం రోజులకు ఒక జెండా మార్చాలి, జెండా ఖరీదు అక్షరాల 40 వేల రూపాయలు తెలుసా అన్నారు.బీచ్లో నిత్యం మనం చూసే జెండా ఖరీదు 40 వేల రూపాయలా? అది కూడా ఎప్పటి కప్పుడు డిల్లీ నుండి రావాలా? మరి ఇన్ని వివరాలు తెలియకుండానే బీచ్ లో జాతీయ జెండా ఏర్పాటు చేశారా అని సందర్శకులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని చోట్ల ఉన్న జాతీయ జెండా ఖరీదు 25వేల రూపాయలు అయితే మచిలీపట్టణం మంగినపూడి బీచ్ లో ఉన్న జెండా ప్రత్యేకం అందుకే అంత రేటు అని అందరూ ముక్కున వేలు వేసుకుంటున్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ పై చర్యలు తీసుకోవాలి

### -లంకిశెట్టి బాలాజీ

ప్రజా భూమి ప్రతినిధి, మచిలీపట్నం :
పట్టాభి స్మారక భవన నిర్మాణ విషయంలో హైకోర్టు వారి ఉత్తర్వులను గౌరవించని మున్సిపల్ కౌన్సిల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రముఖ న్యాయవాది, పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షుడు లంకి శెట్టి బాలాజీ జిల్లా కలెక్టర్ ను కోరారు. పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ సమావేశం గురువారం బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది, పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షుడు, లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ హైకోర్టు వారు రిట్ పిటిషన్ నెంబర్ 33303/2023 నందు జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయని మచిలీపట్నం నగర కార్పొరేషన్ కౌన్సిల్ పై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను పట్టాభి స్మారక భవన కమిటీ తరఫున కోరుతున్నాము అన్నారు. హైకోర్టు వారి ఉత్తర్వులను అమలుపరిచి కౌన్సిల్ సమావేశంలో చర్చించి బ్యాంకు వారికి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు కౌన్సిల్ వారు ఏమీ చేయకుండా బ్యాంకు వారు కౌన్సిల్ వారిని కలవలేదని మచిలీపట్నం నగర కార్పొరేషన్ మేయర్, వైసిపి కార్పొరేటర్లు మాట్లాడటం చూస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు అన్నారు. పట్టాభి స్మారక భవన కమిటీ ప్రధాన కార్యదర్శి, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ పట్టాభి స్మారక భవనం నిర్మాణ కమిటీ తరపున మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ పలుమార్లు ఇంటికి వెళ్లి కలిసిన స్మారక భవన కమిటీ తరపున ఇచ్చిన రిప్రజెంటేషన్ చెత్త బుట్టలో వేసి, బ్యాంకు వారిని సంప్రదించక పోవడం చూస్తుంటే అధికార గర్వం ఎంతుందో మచిలీపట్నం నగర కార్పొరేషన్ వైసిపి అధికార కౌన్సిల్ వారికి అని ప్రజలు గ్ర హించాలి అన్నారు.కౌన్సిల్ పదవీకాలం త్వరలో ముగియబోతోంది అని, ఇప్పటికైనా వైసీపీ మేయర్, కార్పొరేటర్లు మచిలీపట్నం నగర అభివృద్ధికి సహకరించి వెంటనే పట్టాభి స్మారక భవనం కోసం రాజకీయాల కు అతీతంగా పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం తీర్మానం చేసి ఆ భవన నిర్మా ణంలో వైసిపి మేయర్, కార్పొరేటర్లు భాగస్వాములు అవ్వాలని ప్రజల ఆకాంక్షను తీర్చాలని వారిని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ సభ్యులు, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, నిమ్మ గడ్డ శ్రీధర్, లంకి శెట్టి



సంతోష్, కేబీవీ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 ఫిబ్రవరి 2026 మాసపత్రిక ఆవిష్కరించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట,ప్రజా భూమి ప్రతినిధి
జగ్గయ్యపేట నియోజక వర్గానికి సంబంధించిన స్వర్ణాంధ్ర 2047 మాసపత్రికను శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తమ నివాసంలో ఘనంగా ఆవిష్క రించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ గారు మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర 2047 విజన్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే దిశగా రూపొందించబడిం దని పేర్కొన్నారు. విద్య, వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, సాంకేతికత వంటి కీలక రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గం అభివృద్ధి కూడా ఈ విజన్‌లో కీలక భాగమని, నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు. మాసపత్రిక ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు, ప్రజలకు చేరువయ్యే సమాచారాన్ని సులభంగా అందించవచ్చని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిల్ సభ్యురాలు పి సుందరమ్మ , పలువురు ప్రముఖులు, అధికారులు నేతలు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజా భూమి ప్రతినిధి,మచిలీపట్నం :
మచిలీపట్నం మండలం కానూరు పంచాయతీ లో ఇటీవల మృతి చెందిన చిటికినేటి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ , పిఎసిఎస్ అధ్యక్షులు గోపు ప్రతాప్ నరేష్ కుమార్ లు కలిసి కో ఆపరేటివ్ బ్యాంకు తరుపున 10,000/- రూపాయల నగదును మట్టి ఖర్చుల నిమిత్తము కుటుంబ సభ్యులకు అందించారు. రైతుల కుటుంబాలకు ఇలాంటి సమస్యలు వస్తే కో ఆపరేటివ్ బ్యాంకు లోన్ సభ్యులకు తోడుగా నిలుస్తుందని భరోసా కల్పించారు.
ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సెక్రటరీ అడపాల శ్రీనివాసరావు, జొన్నల నాగ మల్లేశ్వర రావు, సిదిరెడ్డి పాండురం గారావు, అల్లం వెంకటేశ్వ రరావు, చిటికినేటి నాగరాజు, గోపు కనక పెద్దిరాజులు , బొల్లిశెట్టి రంగా, వీర శ్రీనివాస రావు, వీర అలీ బాబు, చిటికినేటి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.




## జగ్గయ్యపేటలో జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

### జనసేన పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించి పట్టణంలో తొలి సభ్యత్వం నమోదు చేసుకున్న సామినేని ప్రసాద్ బాబు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయంగా, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం జగయ్యపేట పట్టణంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తనయులు యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ జగ్గయ్యపేట పట్టణంలో స్థానిక బస్ స్టాండ్ సమీపంలో ప్రారంభించి తొలి సభ్యత్వాన్ని తీసుకున్నారు. అనంత రం కృష్ణ ప్రసాద్ బాబు మాట్లా డుతూ నియోజకవర్గంలోని ప్రతి పల్లె, ప్రతి వార్డులో జనసేన సిద్ధాం తాలను నమ్మే జన సైనికులను ఏకం చేసే దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేశారు. 2014లో కేవలం 150 మందితో మొదలై, నేడు 13 లక్షల మందికి పైగా సభ్యులతో బలమైన శక్తిగా ఎదిగిన జనసేన, మరింత ఉన్నత శిఖరాలకు చేరుతుందని ఆయన తెలియజేశారు. పార్టీ కోసం



శ్రమించే కార్యకర్తల క్షేమమే ధ్యేయంగా, ప్రతి క్రియాశీలక సభ్యునికి రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని పార్టీ కల్పిస్తోంది అన్నారు. ఈ బీమా ప్రీమియం మొత్తాన్ని పార్టీ నిధి నుండే చెల్లిస్తారని తెలియజేసి ఇందుకోసం ఇప్పటికే తన వంతుగా రూ. 2 కోట్ల భారీ విరాళాన్ని పార్టీకి అందజేసిన జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పటిష్ట భద్రత నడుమ ఈవీఎం, వీవీప్యాట్ గోదాములు..

### - ఈవీఎం, వీవీప్యాట్ గోదాము వద్ద నిరంతర పర్యవేక్షణ..

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఈవీఎం, వీవీప్యాట్ల గోదాముకు పకడ్బందీ భద్రత కల్పించడం జరిగినప్పటికి నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక విద్యుత్ పరికరాలను పరిశీలించి అనంతరం పర్యవే క్షణ రిజిస్టర్లో సంతకం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదాము ను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ మూడు నెలలకు ఒక సారి (త్రైమాసిక) తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు.ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీలో జిల్లా కలెక్టర్ తో పాటు డిప్యూటీ సీఈవో, ఈవీఎంల నోడల్ ఆఫీసర్ ఆంజనేయులు, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, కందుల పరమేశ్వరరావు (ఆమ్ ఆద్మీ పార్టీ), జె.శ్రీనివాసరావు (జనసేన), బి.కృష్ణారెడ్డి (బీజేపీ), సురేష్ సిపిఐ (ఎం), కో-ఆర్డినేషన్ సూపరింటెండెంట్ పి.సలీమ్, డిప్యూటి తహాశీల్దార్ ఎ.ఎస్.ఆర్ గోపాల రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రయోజకులైతే సంతోషించేది తల్లిదండ్రులే

### - కెయూ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ
### - కెయూ లో ప్రాంగణ ఎంపికలు



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :
విద్యార్థులు చదువు పూర్తి చేసిన తర్వాత మంచి ఉద్యోగం సాధించి బయటకు వెళితే ముందు సంతోషించేది మీ తల్లిదండ్రులే అనే విషయాన్ని గుర్తించి ముందడుగు వేయాలని కృష్ణా విశ్వవిద్యా లయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ ఉద్బోధించారు. గురువారం హెటిరో డ్రగ్స్ కంపెనీ సౌజన్యం తో కృష్ణా విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ , ట్రైనింగ్ విభాగం చేపట్టిన ప్రాంగణ ఎంపికలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం ఫార్మా రంగానికి కేంద్రంగా మారిందని, నైపుణ్యం కలిగి ఉంటే ఉద్యోగం ఖచ్చితంగా వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ప్రాంగణ ఎంపికలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త ఆచార్య వైకె సుందరకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష, ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ కిషోర్, హెటిరో డ్రగ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రాంగణ ఎంపికల్లో 46 మంది ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, బి ఫార్మసీ విద్యార్థులు ఎంపికయ్యారు.

## దగా...దగా...



### కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు
### చోద్యం చూస్తున్న రెవెన్యూశాఖ

**దర్జాగా దండుకొంటున్న భూ బకాసురులు**
**నివ్వెర పోతున్న ప్రజానీకం**
**నిద్రమత్తులో అధికార యంత్రాంగం**

ప్రజాభూమి ప్రతినిధి,పెందుర్తి
ముందు దగా వెనుక దగా కుడి ఎడమల దగా అన్న చందాన ప్రభుత్వ భూములు దర్జాగా దళారులు ఆక్రమించు కుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికార యంత్రాంగం అమ్యామ్యాలతో కాలం గడువుతూ అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్న అపవాదులు అనేకం అక్కడ బహిర్గతం అవుతున్నాయి. అయినా అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికార యంత్రాంగం అలసత్వం వహిస్తూ కాలయాపన చేస్తున్నాయన్న విమర్శలు లేకపోలేదు.ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే... మండల పరిధిలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురి అవుతున్నాయి.తేరగా కనిపించే కొండలు,చెరువులు,గెడ్డలు, ఆఖరికి మురువు పోయే కాలువ జాగాలైనా మాకేంటిలే ఆక్రమించేస్తాం అనే ఆసాముల జోరు ఊపు పెరుగుతోంది. అడ్డుకట్ట వేసే అధికారులను మచ్చిక చేసుకుని పనులు కానిస్తున్న మనుషులే ఎక్కువ య్యారని జనాలు ఒకటే పనిగా చెవులు కొరుక్కుం టున్నారు.. అయినా నాకేంటిలే అని కబ్జా రాయళ్లు తమ ఆక్రమణల పర్వాన్ని యధేచ్ఛగా కొనసాగి స్తూనే ఉన్నారు.చినముషిడివాడ రెవిన్యూ గ్రామం 197 సర్వే సంఖ్య లోని కొండ పోరంబోకు జాగాను కొందరు పెద్ద మనుషులు చడీ చప్పుడూ లేకుండా కబ్జా చేసేస్తూ... వేరే స్కీం వివరాలు చూపిస్తూ ఇక్కడి జనాల్ని,రెవిన్యూ అధికారులను బురిడీ కొట్టిస్తున్నారు. ఇది ఇలా ఉండగా స్థానిక జనాలు మాత్రం ఇక్కడి కొండ పోరంబోకు జాగా ని కబ్జా చేస్తున్న వారు రెవిన్యూ అధికారులతో డీల్ కుదుర్చు కున్నారని అనుకుంటున్నారు. దీనిపై వివరణ కోరే ప్రయత్నం చేయగా అధికారులు అందుబాటులో లేకపోవడం గమనార్హం. మరి ఈ అక్రమాల పై ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# ఈదురు గాలులకు నేలకొరిగిన మొక్కజొన్న చేలు

- ఏడు రెవెన్యూ గ్రామాలలో 140 ఎకరాలు నేలమట్టం
- కన్నీరు మున్నీరు అవుతున్న రైతులు

**ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట**

కామవరపుకోట మండలంలో అకాల వర్షం మరియు ఈదురు గాలుల వలన తడికలపూడి, సాగిపాడు, కళ్ళచెరువు, కే.ఎస్ రామవరం మరియు గుంటుపల్లి గ్రామాలలో రబీ సీజన్లో విత్తన ఉత్పత్తి కొరకు సాగు చేస్తున్న మొక్కజొన్న పంట ఈదురు గాలుల వలన కిందకు పడిపోవడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి డి ముత్యాల రావు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వారు షేక్ హబీబ్ భాషా , గురువారం నాడు తడికలపూడి మరియు సాగిపాడు గ్రామాలలో పడిపోయిన మొక్కజొన్న పంటను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం మొక్కజొన్న పాలు పోసుకునే దశ నుండి గింజ గట్టిపడే దశలో ఉందని వాస్తవంగా ఈ దశలో ఈ విధంగా జరగడం వలన రైతుకి అపార నష్టం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బందితో ప్రాథమిక నష్టం అంచనా వేయించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా విత్తన అభివృద్ధి కొరకు ఇచ్చిన కంపెనీ వారికి ముందుగా రైతులు తప్పనిసరిగా తెలియపరచాలని తెలిపారు. వ్యవసాయ



శాఖ ద్వారా కూడా తప్పనిసరిగా ప్రాథమిక నష్టం అంచనా వివరాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ముఖ్యంగా కామవరపుకోట మండలంలో తడికలపూడి, సాగిపాడు, కళ్ళచెరువు, కె ఎస్ రామవరం, గుంటుపల్లి గ్రామాలలో సాగు చేస్తున్న విత్తన ఉత్పత్తి మొక్కజొన్న కు నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రస్తుతం కామవరపుకోట మండలం పరిధిలో 7 రెవె న్యూ గ్రామాలలో, 90 మంది రైతులు మరి యు 140 ఎకరాలు ప్రాథమిక నష్టం అంచనా వేయడం జరిగిందని తెలిపారు. చేతికి వచ్చే సమయంలో నేలమట్టంతో రైతులకు కన్నీరుగా విలపిస్తున్నారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు, తడికలపూడి సొసైటీ అధ్యక్షులు తూత బాలకృష్ణ, వ్యవసాయ గ్రామ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 5వ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు**

ఏలూరులో జనసేన పార్టీ 5వ విడత "ఉద్యమి సభ్యత్వ నమోదు" కార్యక్రమాన్ని ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ప్రారంభించారు. పార్టీ బలోపేతం,కార్యకర్తల సంక్షేమానికి ఈ సభ్యత్వ నమోదు కీలకమని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రణాళికాబద్ధంగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, నగర గౌరవ అధ్యక్షుడు నాగిరెడ్డి కాశీ నరేష్, నగర అధ్యక్షులు వీరంకి పండు పాల్గొన్నారు.

## శ్రీ భూ సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవం



**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు.**

స్థానిక 6వ డివిజన్ చాటపర్రు రోడ్డు, బాలాజీ నగర్ నందు శ్రీ భూ సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), విజయవాడ జోన్ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్,ఎ ఎం సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, క్లస్టర్ ఇంచార్జి పైడి వెంకట్రావు, డివిజన్ ఇంచార్జి పూజారి నిరంజన్, డివిజన్ కో ఇన్ఛార్జ్ మాకాల రమేష్, ఆలయ చైర్మన్ రత్నాకర్ రావు,కమిటీ సభ్యులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెల ఈశ్వరరావు,గిరిజాపు గోపి , చాపల డాక్టర్ వాసు, వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్‌గా కర్రి శ్రీనివాసరావు ఏకగ్రీవం



**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు**

ఏలూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా కర్రి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.12వ డివిజన్ కార్పొరేటర్ అయిన ఆయనను 30వ వార్డు కార్పొరేటర్ పప్పు ఉమా మహేశ్వరరావు ప్రతిపాదించగా, 28వ వార్డు కార్పొరేటర్ తంగిరాల అరుణ బలపరిచారు. ఇతర నామినేషన్లు లేకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.ఎన్నిక ప్రక్రియను ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, ప్రత్యేక అధికారి వి. విశ్వేశ్వరరావు నిర్వహించి, అనంతరం అధికారిక ధృవపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మేయర్ షేక్ నూర్జహాన్ నూతన డిప్యూటీ మేయర్‌ను అభినందించారు. నగర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.కర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఏలూరు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# అనూరియా బాధితులకు మంత్రి కందుల దుర్గేష్ మనో ధైర్యం

- రాజమహేంద్రవరం కిమ్స్ ఆస్పత్రిలో బాధితులను పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్
- నిందితులపై కఠిన చర్యలు తప్పవు – బాధితులకు రూ. 10 లక్షల పరిహారం
- రాజమహేంద్రవరంలోనే అధునాతన టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని వెల్లడి



**ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం**

రాజమహేంద్రవరం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కల్తీ పాల ఘటన (అనూరియా) బాధితులను రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ గురువారం స్వయంగా పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి దుర్గేష్.. వెంటిలేటర్లపై ఉన్న వారికి ధైర్యం చెప్పారు. కన్నీరుమున్నీరవుతున్న బాధిత కుటుంబాలను ఓదార్చి, బాధితుల భుజం తట్టి, కరచాలనం చేసి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ కీలక అంశాలను వెల్లడించారు.

**బాధితులకు భరోసా – మెరుగైన వైద్యం**

ఈ ఘటన అత్యంత హృదయవిదారకం. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులతో సహా మొత్తం 15 మంది ఈ ప్రభావానికి లోనయ్యారు. ప్రస్తుతం 8 మంది బాధితులు చికిత్స పొందుతుండగా, అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ కోలుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా బాధితులకు రూ. 10 లక్షల పరిహారం ప్రకటించారు. వైద్యానికి అయ్యే ప్రతి పైసా ప్రభుత్వమే భరిస్తుంది అని తెలిపినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

**ప్రత్యేక వైద్య బృందం – 'ఫోమి ఫీజోల్' డ్రగ్**

డాక్టర్ సుధాకర్ నేతృత్వంలో కిమ్స్ ఆస్పత్రిలో బాధితులకు మెరుగైన వైద్యం అందుతోంది. ఈ విభాగంలో నిపుణుడైన డాక్టర్ రవిరాజా పర్యవేక్షణలో బాధితులకు చికిత్స అందిస్తున్నాం. ఇటువంటి సమస్యలకు సమర్థవంతంగా పనిచేసే 'ఫోమి ఫీజోల్' అనే డ్రగ్ వాడకం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఎంతో చొరవ చూపి ఈ మెడిసిన్ అందుబాటులోకి తెప్పించారని మంత్రి దుర్గేష్ కొనియాడారు.

**కల్తీ రాయుళ్లకు మంత్రి కందుల దుర్గేష్ హెచ్చరిక:**

కల్తీకి కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవరినీ వదిలే ప్రసక్తి లేదు. ఇప్పటికే నమూనాలు సేకరించాం, నివేదికలు రాగానే బాధ్యులపై ఉక్కుపాదం మోపుతాం. వ్యాపారస్తులు ప్రజల ఆరోగ్యంతో ఆటలాడకూడదు, నిర్దేశిత ప్రమాణాలను పాటించాల్సిందే. నిబంధనలు అతిక్రమిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మంత్రి దుర్గేష్ హెచ్చరించారు.

**భవిష్యత్ ప్రణాళిక:**

విశాఖలో చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందడం బాధాకరం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తోంది. పరీక్షల నిమిత్తం వేరే రాష్ట్రాలకు వెళ్లకుండా, రాజమహేంద్రవరంలోనే అత్యాధునిక టెస్టింగ్ సెంటర్ నెలకొల్పాలన్న విజ్ఞప్తిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్తానని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వ్యాఖ్యానించారు. ప్రజలు కూడా ఆహారం, పాలు, నీరు విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సురక్షితమైన ఆహారాన్ని తీసుకోవాలని మంత్రి దుర్గే ష్ సూచించారు. జిల్లా యంత్రాంగం నిరం తరం పరిస్థితిని సమీక్షిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

# జనసేన 'ఉద్యమి' సభ్యత్వ నమోదును ప్రారంభించిన మంత్రి దుర్గేష్

- ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడాలని, సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచన
- పర్యాటక మంత్రిగా వచ్చిన అవకాశంతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో నిడదవోలుకు చోటు కల్పించాని స్పష్టం

**ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు**

నిడదవోలు క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గురువారం ఘనంగా ప్రారంభించారు. స్వయంగా పోర్టల్‌లో లాగిన్ అయి ఉద్యమి సభ్యత్వాన్ని నమోదు చేసిన మంత్రి దుర్గేష్, అనంతరం పట్టణంలోని వీధి వ్యాపారులు, చిరువ్యాపారుల వద్దకు వెళ్లి పార్టీ సభ్యత్వాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.."జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నేటి నుండి క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రారంభమైంది. సభ్యత్వం పొందిన వారికి ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే పార్టీ తరపున రూ.5 లక్షల బీమా అందిస్తున్నాం. గతంలో రూ.500 ఉన్న ఇన్సూరెన్స్ ప్రీమియంను ఈ ఏడాది రూ.400కు తగ్గించాం. ఈ వ్యత్యాసాన్ని భరించడానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సొంత నిధులనుండి రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. గతేడాది 14 లక్షల సభ్యత్వాలు చేయగా, ఈసారి అంతకంటే భారీగా నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.

**రాష్ట్రంలో పర్యాటక ప్రగతికి నాంది పలికాం:**

ఫిబ్రవరి 26 నుండి మార్చి 10 వరకు జరిగే ఈ సభ్యత్వ నమోదులో జనసైనికులు, వీరమహిళలు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకం కావాలి. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుత ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పని చేయాలి. పదవులు పొందిన వారు మరింత బాధ్యతగా ఉండి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని దిశానిర్దేశం



చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'జై జనసేన – పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం వర్ధిల్లాలి', మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో నిడదవోలు హోరెత్తింది.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ జై జనసేన – పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు.

అంతకుముందు జనసేన ఉద్యమి లాగిన్ అయి సంబంధిత సందేశాన్ని మంత్రి దుర్గేష్ చదివి వినిపించారు .. జనసేన ఉద్యమ సభ్యత్వం విజయవంతంగా నమోదైంది..అందుకు అభినందనలు.. మిమ్మల్ని మనస్ఫూర్తిగా జనసేన కుటుంబంలోకి ఆహ్వానిస్తున్నాం.. సమాజం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జనసేనాని పవన్ కళ్యాణ్ పోరాటానికి మీ వం తు సాయాన్ని అందించేందుకు ఈ క్రింది లింకును క్లిక్ చేయండి అని చదువతూ మంత్రి దుర్గేష్ పోర్టల్‌లో లాగిన్ అయ్యారు.అనంతరం జనసేన పోర్టల్ ను ఫోన్ ద్వారా పార్టీశ్రేణుల కు చూపించారు.ఈ సందర్భంగా పట్టణంలో పర్యటించిన మంత్రి దుర్గేష్ వీధి వ్యాపారులు, చిరువ్యాపారులు, దుకాణదారులకు వద్దకు స్వయంగా వెళ్లి ఆప్యాయంగా మాట్లాడి పార్టీ లక్ష్యాలు, ఆశయాలు వివరించి జనసేన సభ్య త్వాన్ని నమోదు చేశారు.75-100 మందికి లింకులు ఇవ్వాలన్న పార్టీ ఆదేశాల మేరకు ఇప్పటికే 100కు పైగా లింకులు నిడదవోలు నియోజకవర్గంలో ఇచ్చామని తెలిపారు.

# పడవల పునరాగమనం... మత్స్యకారుల ఆశలకు కొత్త ఆరంభం

## "పీఎం లంక బోట్స్" ప్రాజెక్ట్‌తో తుఫాను బాధిత మత్స్యకారులకు నూతన ఉత్తేజం

**ప్రజాభూమి ప్రతినిధి–భీమవరం**

గోదావరి తీరం వద్ద ఉదయం వెలుగు రాకముందే మత్స్యకారుడి రోజు మొదలవుతుంది. వలలు సరిచూసుకోవడం, గాలి దిశ అంచనా వేయడం, పడవను నీటిలోకి నెట్టడం–ఇది వారి దైనందిన జీవితం. పశ్చిమ గోదావరి జిల్లాలో మత్స్యకారులకు తరతరాలుగా పడవ జీవనాధారమే కాక, వారి జీవన భాగస్వామిగా నిలిచింది. ఇటీవల వచ్చిన మొంథా తుఫాను ఆ బంధాన్ని ఒక్క రాత్రిలో ఛిన్నాభిన్నం చేసింది. అనేక మంది సంప్రదాయ మత్స్యకారులు తమ పడవలు, వలలు కోల్పోయారు. తీరానికి కొట్టుకువచ్చింది కేవలం చెక్క ముక్కలు కాదు, అవి ఆశల శిథిలాలు. రోజువారీ ఆదాయంపై ఆధారపడే కుటుంబాలు అకస్మాత్తుగా ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. కొందరు కూలి పనులకు వెళ్లాల్సి వచ్చింది. మరికొందరు అప్పుగా వలలు తీసుకుని వేటకు వెళ్లాల్సి వచ్చింది.ఈ పరిస్థితుల్లో రామకృష్ణ మిషన్ 'పీఎం లంక బోట్స్' ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. ఇది కేవలం సహాయం మాత్రమే కాదు, పునరుద్ధరణ చర్యగా రూపుదిద్దుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 300 మంది పేద మత్స్యకార కుటుంబాలకు రూ.2.10 కోట్ల విలువైన పడవలు, వలలు పూర్తి ఉచితంగా అందించనున్నారు. మొదటి దశలో 100 మందికి



సుమారు రూ.70 లక్షల విలువైన సామగ్రి ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 28న జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పడవలను పంపిణీ చేయనున్నారు.

**కేవలం చెక్క కాదు... నమ్మకం**

మత్స్యకారుడికి పడవ అంటే నమ్మకం. అది అతడిని అనిశ్చిత జలాల్లోకి తీసుకెళ్లి, ఆశలతో తిరిగి తీరానికి తీసుకువస్తుంది. పడవ కోల్పోవడం అంటే స్వావలంబన కోల్పోవడం. కొత్త పడవ పొందడం అంటే గౌరవాన్ని తిరిగి పొందడం. ఈ ప్రాజెక్ట్ కింద తయారు చేసిన పడవలు స్థానిక పరిస్థితులకు అనుకూలంగా బలంగా తయారు చేశారు. నాణ్యమైన వలలు కూడా అందిస్తున్నారు. దీంతో మత్స్యకారులు అద్దె పడవల అవసరం లేకుండా స్వయంగా వేటకు వెళ్లగలుగుతారు. ఎక్కువసేపు వేట



చేయడం, మంచి చేపల ప్రాంతాలకు చేరుకోవడం సాధ్యమవుతుంది.

**ఒక పడవ... అనేక కుటుంబాలకు ఆధారం**

మత్స్య వృత్తి కేవలం ఒకరి ఉపాధి కాదు. మార్కెట్లలో చేపలు అమ్మే మహిళలు, చేపలు ఎండబెట్టే కుటుంబాలు, రవాణా కార్మికులు–ఇలా అనేక మంది ఈ వృత్తిపై ఆధారపడి ఉంటారు. ఒక పడవ పునరుద్ధరించబడితే, ఒక చిన్న గ్రామ ఆర్థిక వ్యవస్థ మళ్లీ చురుకుగా మారుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా కుటుంబాల ఆదాయం పెరగడంతో పాటు పిల్లల విద్య, కుటుంబ భద్రత కూడా మెరుగుపడే అవకా శం ఉంది. అప్పుల బారిన పడే పరిస్థితులు తగ్గుతాయి.

**దాతృత్వం సద్వినియోగం అవుతుందన్న నమ్మకం కలిగితే వ్యధాన్యులకు కొదవ ఉండదు: కలెక్టర్ నాగరాణి**

రామకృష్ణ మిషన్ ఈ కార్యక్రమానికి ముందుకు రావటం వెనుక కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి కీలకంగా వ్యవహరించారు. దాతృత్వం సద్వినియోగం అవుతుందన్న నమ్మకం కలిగితే వ్యధాన్యులకు కొదవ ఉండదన్న దానిని నిజం చేశారు. రామకృష్ణ మఠం ప్రతినిధులతో పలు దఫాలుగా చర్చించి దాతల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక విధానాలు అమలు చేశారు. నిజంగా నష్టపోయిన మత్స్యకారులను గుర్తించేందుకు ప్రత్యేకంగా వ్యక్తిగత పరిశీలనలు నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపికలో నిష్పక్షపాతంగా వ్యవహరించి, అర్హులకే సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. స్థానిక అధికారులతో సమన్వయం పెంచి, పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా నిరంతరం పర్యవేక్షించారు. దీంతో నిర్ణీత గడువులోనే పడవలు సిద్ధమయ్యాయి. దాతల సహాయం సక్రమంగా ఉపయోగపడుతుందన్న నమ్మకాన్ని ఈ కార్యక్రమం మరింత బలపరిచింది. ఫలితంగా ఫిబ్రవరి 28 సమీపిస్తున్న కొద్దీ లబ్ధిదారుల్లో ఉత్సాహం పెరుగుతోంది. వరుసగా నిలబెట్టిన కొత్త పడవలు వారికి కొత్త ఆరంభానికి సూచికగా మారాయి.

## వైసీపీ ఎమ్మెల్సీల దాడి సిగ్గుచేటు: పాలూరి సత్యానందం


**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**



భారతీయ జనతా పార్టీ శాసన మండలి ఫ్లోర్ లీడర్‌గా ఉన్న సోము వీర్రాజుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు దాడికి దిగడం సిగ్గు చేటు చర్య అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం తీవ్రంగా ఖండించారు. సీనియర్ సభ్యుడిపై ఇలా దాడులకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాసన మండలిలో జరిగిన ఘటన రాష్ట్ర రాజకీయాల్లో ఆందోళన కలిగించిందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ జరుగుతున్న సమయంలో మైక్ తీసుకుని మాట్లాడుతున్న సోము వీర్రాజును ప్రశ్నలు అడగకుండా అడ్డుకునేందుకు వైసీపీ ఎమ్మెల్సీలు మైక్ లాక్కొనే ప్రయత్నం చేసి దాడికి దిగారని తెలిపారు. ఈ ఘటనను ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సభలో మహిళా మంత్రులు ఉన్నప్పటికీ కూడా వైసీపీ సభ్యులు ప్రవర్తించిన తీరు అనుచితమని పాలూరి సత్యానందం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికే మీ పార్టీకి చమరగీతం పాడిన విషయాన్ని మర్చిపోయారా అని ప్రశ్నించారు. అయినప్పటికీ వైసీపీ నాయకులు తమ తీరును మార్చుకోలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతును అడ్డుకోవడం సరైంది కాదని, ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై జరిగిన దాడికి బాధ్యులు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడే బాధ్యత అందరిపై ఉందని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మండలంలో అభివృద్ధి పనులకు మంత్రి సారథి శ్రీకారం

**ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి**



రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం ఆగిరిపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. మల్లిబోయినపల్లి–కొత్త ఈదర మధ్య రూ.3.70 కోట్లతో నిర్మించిన బీటీ రహదారిని ప్రారంభించడంతో పాటు కొత్త ఈదర, కె.ఈదర, రావిచెర్ల ప్రాంతా ల్లో సీ.సీ, బీటీ రోడ్లు మరియు ఆయుష్మాన్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అలాగే మండలంలోని 28 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయనున్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## కోర్టు ఉత్తర్వులతో ఎంపీడీవో భార్గవి రిలీవ్



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

2022 సంవత్సరంలో గ్రూప్-1లో ఎంపికై ప్రభుత్వ ఉద్యోగం పొందిన అధికారుల విషయంలో కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఆగిరిపల్లి మండల ఎంపీడీవో బి.భార్గవి బుధవారం సాయంత్రం రిలీవ్ అయ్యారు. ఈ మేరకు సంబంధిత ఉన్నతాధికారుల ఆదేశాలు అందిన వెంటనే ఆమె బాధ్యతల నుండి వైదొలిగినట్లు తెలిసింది. ఆమె స్థానంలో బాధ్యతలను ఏ ఓ షేక్.అబ్దుల్ సలాం పర్యవేక్షిస్తున్నారు.

## నిరుద్యోగ యువతకు కంప్యూటర్ హార్డ్వేర్ కోర్సులో ఉచిత శిక్షణ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు జిల్లాలోని నిరుద్యోగ యవత కంప్యూటర్ హార్డ్వేర్ కోర్సులో మూడు నెలల ఉచిత శిక్షణ అందించనున్నట్లు డి.ఎల్.టి.సి సహాయ సంచాలకులు డీ. భూషణం తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్ అండ్ పెరిఫెరల్స్ కోర్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ లేదా అంతకంటే పై విద్యార్హత కలిగి 15 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 2లోగా డి.ఎల్.టి.సి కార్యాలయం, జిల్లా కలెక్టరేట్, ఏలూరు వద్ద దరఖాస్తులు సమర్పించాలని, వివరాలకు 9493482414 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలంలో శుక్రవారం ఉప్పలగుప్తం సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ ఉప్పలగుప్తం ఫీడర్ లైన్స్ వర్క్ జరుగుతుందని మండలంలోని ఉప్పల గుప్తం,గొల్లవిల్లి, గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రాంబాబు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ద

## ఏజెన్సీలలో శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వర్రావు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతంలో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరావు అన్నారు.ఈరోజు జీలుగుమిల్లి పోలీస్టేషన్లో మంత్లీ సబ్ డివిజనల్ క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. జీడిమల్లి సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై క్రాంతి కుమార్ ఈ మీటింగ్ నందు 7 మండలాల ఎస్ఐలు, సీఐలు పాల్గొన్నారు.

# రావులపాలెంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

### రాజమండ్రి కల్తీ పాలు ఘటనతో అప్రమత్తమైన ఉన్నతాధికారులు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రాజమండ్రిలో ఇటీవల వెలుగుచూసిన కల్తీ పాలు ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఆహార భద్రతా విభాగం తనిఖీలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలో కోనసీమ జిల్లా ఆహార భద్రత అధికారి (ఫుడ్ ఇన్స్పెక్టర్) యేపూరి రామయ్య ఆధ్వర్యంలో రావులపాలెం పట్టణంలోని పలు పాల కేంద్రాలు, మిల్క్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాలు నిల్వ విధానం, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను అధికారులు పరిశీలించారు. తనిఖీల సందర్భంగా పలు కేంద్రాల నుంచి పాలు నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపినట్లు అధికారులు తెలిపారు. ల్యాబ్ నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నమూనాల్లో విషపదార్థాలు లేదా కల్తీ పదార్థాలు ఉన్నట్లు తేలితే సంబంధిత అమ్మకం దారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు నాణ్యమైన పాలను మాత్రమే వినియోగించాలని, అనుమానాస్పద పరిస్థితులు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆహార భద్రతాధికారులు సూచించారు. ఇటీవల జరిగిన ఘటనల నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాల్లో తనిఖీలు కొనసాగనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# స్టాండింగ్ కమిటీ సమ్మావేశంలో పాల్గొన్న ఎంపీ హరీష్ బాలయోగి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఢిల్లీలో జరిగిన కార్మిక జౌళీ మరియు నైపుణ్యాభివృద్ధి పార్లమెంటరీ కమిటీ సమావేశంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవ స్థాపకత మంత్రిత్వ శాఖ, జౌళీ మంత్రిత్వ శాఖ మరియు కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖల గ్రాంట్ల డిమాండ్లను కమిటీ పరిశీలించిందన్నారు.

ప్రతిపాదిత బడ్జెట్ కేటాయింపులు, పథకం వారీగా వ్య యం, నిధుల వినియోగ ధోరణులు మరియు ముఖ్య కార్యక్రమాల కింద భౌతిక పురోగతి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగిందన్నారు. కేటాయించిన నిధులు ఉపాధి, జీవనోపాధి మరియు పారిశ్రామిక అభివృద్ధిపై ఫలితాలను ఇవ్వడానికి, ఫలితాల ఆధారిత బడ్జెటింగ్, ఆర్థిక క్రమశిక్షణ మరియు నిధుల సమర్థ విని యోగం అత్యంత అవసరమని కమిటీ ప్రధానంగా ఆవశ్యకతను వెల్లడించిందని ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.

# జీలుగుమిల్లి మండలం వైఎస్ఆర్సిపి కమిటీలు పూర్తి

### మండల కన్వీనర్ సందా ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు మండల,గ్రామ కమిటీలు మరియు అనుబంధ కమిటీల డిజిటైజేషన్ లో భాగంగా మన జీలుగుమిల్లి మండలం జీలుగుమిల్లి, కామయ్యపాలెం, పి.అంకంపాలెం, రాచన్నగూ డెం, అంకన్నగూడెం , తాటియకులాగూడెశీ, పాలచర్ల, వంకావారెగూడెశీ, గంగన్నగూడెం, స్వర్ణ వారిగూడెం గ్రామ కమిటీల డిజిటైజేషన్ ఈ రోజుతో పూర్త చేసామని మండల కమిటీ కన్వీనర్ చందా ప్రసాద్ చెప్పారు . ఈ కార్యక్రమనికి సహకరించిన పార్టీ గ్రామ నాయకులకి మండలం నాయకులు కి మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్ , ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మన నాయకులు జగన్ మోహన్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు బాలరాజు , పార్టీ కోసం కష్టపడి పని చేయటానికి మరింత ముందుకు వస్తాము అని తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్ , నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు కుమ్మరి టోని, మండల స్పీసెల్ బొంతు వెంకట్రావు, రాచన్నగూడెం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ వనమ రామకృష్ణ , జిలుగుమిల్లి మండలం సోషల్ మీడియా కన్వీనర్ శ్రీపతి సాయి, భాస్కర్, పారేపల్లి సాయి,మరియు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ నాయకుడు నూతలపాటి నాగభూషణం కన్నుమూత



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఉమ్మడి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా సేవలందించిన ఆగిరిపల్లి గ్రామానికి చెందిన నూతలపాటి నాగభూషణం గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని వారు పేర్కొన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా విజయవాడలో నివసిస్తున్న నాగభూషణం, ఆగిరిపల్లి మండలంలో జరిగే పలు అభివృద్ధి మరియు పార్టీ కార్యక్రమాలకు తరచూ హాజరవుతూ కార్యకర్తలకు మార్గనిర్దేశం చేసేవారు. గతంలో మండలంలో తెలుగు దేశం పార్టీ ఎదుగుదలకు విశేష కృషి చేసి, పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా ఆగిరిపల్లి మండల టిడిపి అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, ఆగిరిపల్లి టౌన్ టిడిపి అధ్యక్షుడు పామర్తి నరసయ్య, సర్పంచి లక్ష్మీ విక్టర్ బాబు, గ్రామ ప్రముఖులు మదుపల్లి గోపాల్, టీవీఎస్ కిరణ్ తదితరులు ఆయన మృతిపై సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఇండియా స్కిల్స్ సౌత్ రీజినల్స్‌లో ఎన్ఆర్ఐ విద్యార్థికి వెండి పతకం




ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఇండియస్కిల్స్ సౌత్ రీజినల్స్ పోటీలలో ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి జి. శ్రీనివాస్ ప్రతిభ చాటాడు. హైదరాబాద్‌లో ఇటీవలి నిర్వహించిన ఈ పోటీలలో సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ విభాగంలో రెండో స్థానం సాధించాడు. వెండి పతకంతో పాటు రూ.50,000 నగదు బహుమతి అందుకున్నాడు.డేటా సైన్స్ నాలుగో సంవత్సరం చదువుతున్న శ్రీనివాస్, ఈ విజయంతో జాతీయ స్థాయి ఇండియస్కిల్స్ కాంపిటీషన్ పోటీలకు అర్హత సాధించాడు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రావి వెంకటరావు, ప్రిన్సిపాల్ నాగ భాస్కర్, సీఈఓ తేజ సాయి, డైరెక్టర్ జి. సాంబశివ రావు, సి.ఎస్.డి విభాగాధిపతి వెంకట మురళీ కృష్ణ, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల సమన్వయకర్త జి. ఆదిలక్ష్మి అభినందనలు తెలిపారు.

# అమలాపురం పార్లమెంట్ జనసేన సాధక్ (క్రియా వాలంటీర్లు)తో సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు నేటి నుండి ప్రారంభం సందర్భంగా గురువారం బోడసకుర్రు బి ఆర్ కె కన్వెన్షన్ నందు అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి పార్లమెంటరీ నియోజకవర్గ ఉద్యమి సభ్యత్వ నమోదు సమన్వయకర్త, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ తో కలిసి కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. నేటి నుండి ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 7నియోజకవర్గాల్లో అధికసంఖ్యలో వేగవంతంగా నమోదు కార్యక్రమం జరిగేలా చూడాలని స్థానిక నాయకులకు సూచించారు. ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ పార్టీని క్షేత్రస్థాయిలో బలంగా తీసుకువెళ్లాలని, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏదైతే మెంబర్షిప్ టూ లెండర్షిప్ ఆలోచనతో మొదలుపెట్టిన ఈ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి సాధక్ టీమ్ ద్వారా క్షేత్రస్థాయిలో చేరే విధంగా కృషిచేయాలన్నారు. రానున్న రోజుల్లో వచ్చే కమిటీలకు ఈ మెంబర్షిప్ అవసరం అని తెలిపారు. సాధక్ సభ్యులకు స్థానిక నాయకులు అన్ని విధాలుగా సహకరించాలని, అధిక సంఖ్యలో సభ్యత్వాలు జిల్లాలో నమోదు అవ్వాలని కోరారు.

# తునికాకు కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రవి




ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు

గిరిజనల జీవన ఆధారమైన తునికాకు కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలని, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ జిల్లాకు ఎటువంటి ప్రయోజనం చేకూర్చే విధంగా లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రవి అన్నారు. గురువారం నాడు స్థానిక సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం షేక్ వలీ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏ రవి పాల్గొని మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా తునికాకు కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం వల్ల చింతూరు ఏలూరు డివిజన్లో గిరిజనులు తీవ్రమైన ఆదాయ నష్టాన్ని ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభం అవుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్లో ఇంకా చర్యలు లేకపోవడం గిరిజన పై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 -27 బడ్జెట్ జిల్లాకు ఎటువంటి ప్రయోజనం కలిగించే విధంగా లేదన్నారు ఏలూరు జిల్లాకు సంబంధించిన పోలవరం నిర్వాసితుల సమస్యలు చింతలపూడి కొల్లేరు వంటి కీలక అంశాలపై స్పష్టత లేకపోవడం ప్రభుత్వ ప్రాధాన్యతలను ప్రశ్నార్థకంగా మారుస్తుందన్నారు .విద్య సంక్షేమం గ్రామీణ అభివృద్ధి రంగాలకు కేటాయింపులు తగ్గించడం ఉపాధి హామీకి తగిన నిధులు లేకపోవడం మహిళలు మరియు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలపై ప్రస్తావన లేకపోవడం ఈ బడ్జెట్ ప్రజా వ్యతిరేకతను స్పష్టంగా చూపుతున్నాయని విమర్శించారు .తునికాకు కొనుగోలు ప్రక్రియను వెంటనే ప్రారంభించి గిరిజన ఆదాయాన్ని రక్షించాలని ఏ రవి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ ,నాగమణి జిల్లా కమిటీ సభ్యులు ఎర్రం శెట్టి నాగేంద్రరావు మండల కార్యదర్శి ఎర్రం సాయికిరణ్ సభ్యులు పీ లక్ష్మయ్య సీతమ్మ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో విద్యార్థులకు ఎస్ ఎస్ సి పరీక్షా కిట్లు పంపిణీ చేసిన బండారు సంజీవ్



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

విద్యార్థులు పదో తరగతి పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ఆత్రేయపురం ప్రభుత్వ హైస్కూల్‌లో పరీక్షా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. క్షత్రియ యువజన సమాఖ్య (కే వై ఎఫ్), హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్తపేట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బండారు సంజీవ్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు తో కలిసి, పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థి విద్యార్థినులకు పరీక్షా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండారు సంజీవ్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, గురువులకు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల విద్యాభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్షత్రియ యువజన సమాఖ్య సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్రేయపురం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న జిల్లా వైసీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గురు వారం ఆత్రేయపురం గ్రామంలో అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించిన శ్రీ వెంకటే శ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారి పాదాల చెంత భక్తితో నమస్కరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా పెద్ద సంఖ్యలో భక్తులు గోవింద మాలలు ధరించి గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, వెంకటేశ్వర స్వామి వారి కృపతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఇలాంటి బ్రహ్మోత్సవాలు భక్తి, సంప్రదాయాలు, సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్రేయపురం గ్రామ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## ఘనంగా సీతారామ విగ్రహా ప్రతిష్ట మహోత్సవం


ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పాలకొల్లు మండలం వడ్లవానిపాలెం గ్రామంలో శ్రీ సీతారామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. మాజీ సర్పంచ్ పెన్మత్స సాయిరాజు, శ్రీనివాసరాజుల నేతృత్వంలో శ్రీ సీతా రామ నూతన ఆలయ నిర్మాణం,విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఈ నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఏఎంసీ చైర్మన్ కోడి విజయ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ పెన్మెత్స పద్మ, యేసు రాజు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో షోడశ దినోత్సవ పండుగ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలోని శ్రీ శోభనాచల గట్టు పై ఉన్న స్వయంభూ బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో దేవా గణేష్ రేణుక దంప తులచే వసగబడిన నూతన శివపార్వతుల పంచలోహ విగ్రహాలకు సంప్రోక్షణ కార్యక్రమం ఈనెల 12న ఘనంగా నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణ అధికారి సీహెచ్ సాయి తెలి పారు. అలాగే స్వామివారి కళ్యాణ మహోత్సవం కూడా వైభవంగా జరిగిందన్నారు.శుక్రవారం 16 రోజుల( షోడస దినోత్సవ) పండుగను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విశేష పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాస్ పేర్కొ న్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని వారు కోరారు.

## మండల సమస్యలపై ఎంపీ ని కలిసిన టిడిపి మండల అధ్యక్షులు

ప్రజా భూమి ప్రతినిధి-కుకునూరు

కుక్కునూరు మండలంలోని ప్రధానంగా ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల గురించి కుకునూర్ మండల టిడిపి అధ్యక్షులు మొలిశెట్టి నాగేశ్వరరావు ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ను గురువారంనాడు కలిశారు. ఎంపీ పుట్ట మహేష్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లిన విషయాలను పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మండలంలో ముంపు లేని ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మించాలని ,వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను 45 కాంటూరు లో ఉన్న గ్రామాలను 41 కాంటూరు లో కలపాలని, నాన్ లోకల్ గా పరిగణించబడిన వారందరికీ ప్యాకేజీ వర్తింపచేయాలని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేయాలని ,మిగిలిన పొలాలకు కూడా పరిహారం అందించాలని ఈ సమస్యలను ఎంపీ పుట్ట మహేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు ములిసెట్టి నాగు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం ఉదయ్ చుంచు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి మార్గదర్శకులు జర్నలిస్టులు

- కలెక్టర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్
- కలెక్టరేట్ లో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్
- అర్హులై ఉండి ఇంకనూ మిగిలిపోయి ఉన్న జర్నలిస్టులకు త్వరలోనే రెండవ దఫా కమిటీ సమావేశంలో మంజూరు చేస్తాం

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు అని కలెక్టర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో 2026 - 27వ సంవత్సరానికి సంబంధించి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయాలన్నారు. అక్రిడిటేషన్ కార్డులను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులై ఉండి ఇంకనూ మిగిలిపోయి ఉన్న జర్నలిస్టులకు త్వరలోనే రెండవ దఫా కమిటీ సమావేశంలో మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం మేరకు అనంతపురం జిల్లాలో తొలి విడతగా 607 అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ చేయనున్నామని ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ మరియు డిఎంఏసి మెంబర్ కన్వీనర్ ఏ.బాలకొండయ్య తెలిపారు. ఈరోజు నుంచి అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో పని దినాలలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఏ.షఫీఉల్లా, ఆర్.రామంజినేయులు, ప్రసాద్, ఐ.అండ్.పీఆర్ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, పిఆర్ఓ వి.సూర్యనారాయణ రెడ్డి, టైపిస్ట్ దామోదర్ రెడ్డి, టెక్నీషియన్ కమల్, ఫోటోగ్రాఫర్ కోటప్ప, తదితరులు పాల్గొన్నారు.

# రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోండి : వ్యవసాయ అధికారి



ప్రజాభూమి, ఎన్.పి కుంట

రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు

రైతు విశిష్టత సంఖ్య నమోదు గురించి మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో 840 మంది రైతులు ఇంకా నమోదు చేసుకోలేదు. ఈ యొక్క 11 అంకెల ఫార్మర్ యూనిక్ ఐడి నమోదు చేసుకోవడానికి ఫిబ్రవరి 28 వరకు మాత్రమే గడువు ఉంది., కనుక మిగిలి ఉన్న రైతులందరూ మీ సమీప రైతు సేవా కేంద్రంలో ఆధార్ మరియు భూమి పాస్ పుస్తకం వివరాలతో వెళ్లి త్వరగా నమోదు చేయించుకోవాలని తెలిపారు., ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించు కోకపోతే పీఎం కిసాన్ యొక్క తదుపరి విడతల సాయం నిలిచిపోతుందని తెలియజేశారు. రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకొని రైతులు ముందు మీ భూమి రికార్డులు సక్రమంగా అప్డేట్ చేయబడ్డాయా లేదా అని నిర్ధారించుకోవాలి, మీ సేవలో మొబైల్ నెంబర్ ఇచ్చి ఆధార్ సీడింగ్ చేయించుకోవాలి, వెబ్ ల్యాండ్ లో మ్యుటేషన్ అప్డేట్ చేయించుకోవాలి మరియు చివరగా నమోదు ప్రక్రియలో ఆటంకాలు రాకుండా ఖాతా సంఖ్యను ముందస్తుగా చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఇంతియాజ్, నారాయణస్వామి, కార్తీక్, కృష్ణా నాయక్, సలీం మాలిక్ జగన్మోహన్ నాయుడు, రాధా, బేబీ, సునీత, ఆఫీయ పాల్గొన్నారు

# మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు వేగవంతం

- భూమి హ్యాండోవర్‌పై తక్షణ చర్యలు కోరిన హ్యాండ్లూమ్స్ శాఖ.
- భూమి లీజ్, కేంద్ర నిధులు, పరిపాలనా చర్యలు పూర్తి -- మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ అమలుకు మార్గం సుగమం
- వేలాది చేనేత కార్మికులకు ఉపాధి ఆశలు -- మెగా క్లస్టర్ ఏర్పాటుకు కీలక దశ
- చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా -- వేలాది చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు.

ప్రజా భూమి, ధర్మవరం

హ్యాండ్లూమ్ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందడుగు వేస్తున్న నేపథ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం అవుతున్నట్లు మంత్రి కార్యాలయం వారు వెల్లడించారు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దూరదృష్టి, ప్రత్యేక చొరవ మరియు హ్యాండ్లూమ్ కార్మికుల సంక్షేమంపై ఉన్న కట్టుబాటు ఫలితంగానే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చుతోందని మంత్రి కార్యాలయం వారు పేర్కొన్నారు. హ్యాండ్లూమ్ పరిశ్రమకు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ధర్మవరం పట్టణంలో ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన భూమిని వెంటనే హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ శాఖకు అప్పగించాలని సంబంధిత అధికారులను హ్యాండ్లూమ్స్ ఉ టెక్స్టైల్స్ శాఖ కమిషనర్ జీ. రేఖా రాణి ఉన్నతాధికారులకు అధికారిక లేఖ రాసి, ప్రాజెక్ట్ అమలులో ఆలస్యం జరగకుండా భూమి హ్యాండోవర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. ఈ ప్రాజెక్ట్‌ను శ్రీ సత్య సాయి జిల్లా, పరిధిలోని ధర్మవరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో సుమారు 9.84 ఎకరాల భూమిపై ఏర్పాటు చేయనుండగా, ఇప్పటికే 25 సంవత్సరాల లీజ్ పద్ధతిలో భూమి కేటాయింపుకు అనుమతి లభించినట్లు మంత్రి కార్యాలయం వారు తెలియజేశారు. జాతీయ హ్యాండ్లూమ్ అభివృద్ధి కార్యక్రమం కింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మద్దతుతో అమలు అవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ ద్వారా నిధులు మంజూరై, తొలి విడతగా రూ.298.03



లక్షలు విడుదలైనట్లు మంత్రి కార్యాలయం వారు వెల్లడించారు. డిజైన్ స్టూడియో ఏర్పాటు, మార్కెటింగ్ మరియు బ్రాండింగ్ అభివృద్ధి, విలువ ఆధారిత ఉత్పత్తి యూనిట్లు, ప్రాజెక్ట్ అమలు సహాయక వ్యవస్థలు, హ్యాండ్లూమ్ కార్మికులకు ఆధునిక సదుపాయాల కల్పన వంటి సమగ్ర కార్యక్రమాల ద్వారా ధర్మవరం హ్యాండ్లూమ్ రంగాన్ని జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని వివరించారు. ఇప్పటికే నిధులు విడుదలైన నేపథ్యంలో ప్రాజెక్ట్ అమలులో ఎలాంటి ఆలస్యం జరగకుండా భూమిని వెంటనే హ్యాండ్లూమ్స్ శాఖకు అప్పగించాలని అధికారులను కోరిన చర్యలు అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయి. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో హ్యాండ్లూమ్ కార్మికుల జీవనోపాధి బలోపేతం, స్థానిక ఉపాధి అవకాశాల విస్తరణ, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి లక్ష్యాలతో ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొంటూ, ఈ ప్రాజెక్ట్ అమలులోకి రావడం ద్వారా ధర్మవరం హ్యాండ్లూమ్ రంగానికి కొత్త ఊపు లభించడంతో పాటు స్థానిక నేయుగాళ్లకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలవనుందని మంత్రి కార్యాలయంవారువిశ్వాసం వ్యక్తం చేశారు.

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పరిటాల శ్రీరామ్

## శాంతి నగర్ లో శ్రీ వరాల వరసిద్ధి వినాయక విగ్రహ పున:ప్రతిష్ఠ

## వైఎస్ఆర్ కాలనీలో శ్రీ సీతారామలక్ష్మణ సమేత అంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ట

## శ్రీరామ్ కు ఘన స్వాగతం.. ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని పలు కాలనీల్లో జరిగిన దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. పట్టణంలోని శాంతి నగర్ లో శ్రీ వరాల వరసిద్ధి వినాయక విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. గోపుర కలశ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలను భక్తి శ్రద్ధలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన శ్రీరామ్ కు స్థానికులు, ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరామ్ ప్రారంభించారు. వైఎస్ఆర్ కాలనీలో జరిగిన శ్రీ సీతారామలక్ష్మణ సమేత అంజనేయ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి కూడా హాజరయ్యారు. అక్కడ కాలనీ వాసులు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కర్నీ పలుకరిస్తూ శ్రీరామ్ ముందుకెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎప్పటికీ ఉండాలని.. వారంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ధర్మవరంలో మొదటి నుంచి ఆధ్యాత్మికత ఎక్కువ అని.. ఇటీవల కాలంలో అన్ని కాలనీల్లో ఆలయాలు నిర్మాణాలు జరగడం మంచి పరిణామమన్నారు.



# దేవాలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

- దేవాదాయశాఖ మంత్రి ఆనంకి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన మంత్రి ఆనం
- మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ను కలిసిన ఎమ్మెల్యే సునీత



ప్రజా భూమి, ధర్మవరం

రాప్తాడు నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని.. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె మంత్రిని ప్రత్యేకంగా కలసి ఆలయాల పరిస్థితి గురించి చర్చించి.. నిధుల మంజూరు కోసం వినతి పత్రం అందజేశారు. జిల్లాలో ప్రసిద్ధి చెందిన పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.14.20 కోట్లు మంజూరు చేయాలని కోరారు. శ్రీ పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయంకి అదనంగా గాలిగోపురం, రోడ్డు, భజన మందిరం, శ్రీదేవి భూదేవి మందిరాలు నిర్మాణం, ధ్వజస్తంభం, లక్ష్మీదేవి దేవాలయ నిర్మాణం, రాజగోపురం, ప్రాకారం, ఫ్లోరింగ్ కోసం రూ.5.86 కోట్లు మంజూరు చేయాలని కోరారు. రామగిరి మండలం నసనకోట శివాలయం, వెంకటాపురంలో ఉన్న పెద్దమ్మ గుడి, గంగంపల్లి తండాలో ఉన్న మారెమ్మ గుడి, ఎస్సీ కాలనీ మాదాపురంలో ఉన్న పెద్దమ్మ గుడి, అలాగే చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం శివాలయం, ఆత్మకూరు మండలం తలుపూరు పెద్దమ్మ అమ్మవారి దేవాలయాలు నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం రూరల్ మండలం సోమల దొడ్డిలో ఉన్న అశ్వర్థ నారాయణస్వామి ఆలయం మరమ్మత్తులు, డైనింగ్ హాల్ నిర్మాణం కోసం నిధులు అవసరం అన్నారు. నియోజకవర్గంలోని 6మండలాల్లోని దేవాలయాలకు ధూప దీప నైవేద్యం, అర్చకుల జీతాల కోసం కమిషనర్ కి నివేదికలు పంపామన్నారు. నియోజకవర్గంలో 45 భజన మందిరాలను మంజూరు చేసి నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే సునీత వినతులపై మంత్రి ఆనం సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ని శాసనసభ స్పీకర్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత మర్యాదపూర్వకంగా కలిశారు. గత ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఇద్దరు మంత్రులుగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గురించి చర్చించుకున్నారు. నియోజకవర్గంలో ఆసుపత్రుల నిర్మాణాలు కోసం అవసరమైన నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో రాప్తాడులో చాలా అభివృద్ధి చేశారని మాజీ మంత్రి కామినేని అన్నారు.

# కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



విజయవాడ నుంచి గురువారం స్వర్ణాంధ్ర, జీరో పావర్టీ పి4 ప్రోగ్రామ్, కీ పర్ఫార్మన్స్ ఇండికేటర్స్, తదితర అంశాలపై గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రణాళిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ పీయూష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సిపిఓ అశోక్ కుమార్, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, పద్మావతి, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, ఈఈ షాకిర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు స్వర్ణాంధ్ర, జీరో పావర్టీ పి4 ప్రోగ్రామ్, కీ పర్ఫార్మన్స్ ఇండికేటర్స్ లలో మరింత పురోగతి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కీ పర్ఫార్మన్స్ ఇండికేటర్స్ పై ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తూ అందులో పురోగతి వచ్చేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ ప్లాన్ యూనిట్స్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా అవసరాలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ధర్మవరం ఎన్డీఏ కూటమి ప్రతినిధులు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు గురువారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనా కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి తరఫున ధర్మవరం నియోజకవర్గానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సేవల మెరుగుదల, ఆరోగ్య సదుపాయాల విస్తరణ వంటి విషయాలపై తమ అభ్యర్థనలు వివరించారు. ఈ సమావేశంలో ధర్మవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు కోటి బాబు, చిగిచెర్ల ఓబీరెడ్డి, వసంతపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు. తమ గ్రామాలలో ఎదురవుతున్న సమస్యలు, అభివృద్ధి అవసరాలు మరియు ప్రజల ఆశలు--ఆకాంక్షలను వివరంగా మంత్రికి వివరించారు. మంత్రి నాయకులు ప్రస్తావించిన అంశాలను శ్రద్ధగా విని, ప్రజలకు మేలు చేకూరే విధంగా సాధ్యమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధర్మవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు మరింత సమర్థవంతంగా అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.

# బెంగళూరు రోడ్డుకు నూతన శోభ

## -రూ.5 కోట్లతో సెంట్రల్ లైటింగ్ డివైడర్ల పనులకు శ్రీకారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో బెంగళూరు రోడ్డుకు మరింత అందం చేకూర్చే దిశగా కీలక అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు వాల్మీకి సర్కిల్ నుంచి హౌసింగ్ బోర్డ్ కాలనీ వరకు రోడ్డుమధ్యలో సెంట్రల్ లైటింగ్ డివైడర్ల నిర్మాణానికి గురువారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూపురం అభివృద్ధి కోసం ఇటీవల మంజూరైన రూ.92.50 కోట్ల నిధుల్లో భాగంగా రూ.5 కోట్ల వ్యయంతో ఈ డివైడర్, సెంటర్ లైటింగ్ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులు పూర్తయ్యాక బెంగళూరు రోడ్డుకు నూతన శోభ చేకూరి పట్టణ సౌందర్యం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు సునీత, సతీష్ కుమార్, రాఘవేంద్ర, ఆయుబ్, టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు అన్వర్, పట్టణ ప్రధాన కార్యదర్శి దుర్గా నవీన్, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, నాయకులు అమరనాథ్, డైమండ్ బాబా, వాసు, సురేష్ నాయక్, సంధ్యారాణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 

శుక్రవారం 27 ఫిబ్రవరి 2025

# రైతులకు ఊరటనిచ్చేలా జిల్లా అధికారి ఆకస్మిక తనిఖీ





ప్రజా భూమి తొండూరు :
తొండూరు మండలంలో ఈ రోజు జరిగిన అధికారుల ఆకస్మిక సందర్శన రైతుల్లో ఆసక్తిని రేకెత్తించింది. జిల్లా పరిపాలన రైతుల సమస్యలపై ఎంతటి శ్రద్ధ చూపుతోందో ఈ తనిఖీ స్పష్టం చేసింది.

మల్లెల కొనుగోలు కేంద్రంలో తనిఖీ

తొండూరు మండలంలోని మల్లెల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అధికారి చంద్ర నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు సమయంలో పారదర్శకత, వేగం, మరియు సరైన తూకం పాటించాలని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ప్రకృతి వ్యవసాయం కేంద్రం సందర్శన :** తన పర్యటనలో భాగంగా తొండూరులోని ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన జీవ వనరుల ఉత్పత్తి కేంద్రాన్ని కూడా జిల్లా అధికారి సందర్శించారు. అక్కడ జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించి, ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించాలని సూచించారు. రైతు సేవ సిబ్బందికి ఈ-పంట నమోదు మరియు ఈ-కేవైసీ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనాల కోసం డిజిటల్ నమోదు ప్రక్రియలు సమయానికి పూర్తవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి, ముద్దనూరు మరియు తొండూరు మండల వ్యవసాయ అధికారులు రాజు, రామానుజన్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధికారుల ఈ ఆకస్మిక తనిఖీ రైతుల్లో విశ్వాసాన్ని పెంచిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
రైతులను దళారుల నుంచి కాపాడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి)పై పంటల కొనుగోలు చేపట్టాయని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి అన్నారు. పులివెందల మార్కెట్ లో ఏర్పాటుచేసిన నూతన కేంద్రాన్ని గురువారం మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ తో కలిసిరిబ్బన్ కట్ చేసి ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో ధరలు తక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్ణయించిన ఎంఎస్పి ద్వారా పంటలను కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శనగలు,మినుము లు, కందులు, పెసర్లు (గ్రీన్ గ్రామ్) వంటి పప్పు ధాన్యాలను ఎం ఎస్ పిపై కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శనగలు ప్రభుత్వం మద్దతు ధర5,875 తో కొనుగోలు చేస్తుందన్నారు. మార్కెట్లో ధరలు శనగల ధర 5300 లేదా 5400 రూపాయలు ఉన్నాయన్నారు. మినుముల సుమారు 7,800 రూపాయలుగా ఉందని, కందులు కూడా ఎం ఎస్ పి ప్రకారం కొనుగోలు జరుగుతు న్నాయని ఆయన తెలిపారు.రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఎం ఎస్ పి ప్రకారం రైతుల నుంచి పంటలను నేరుగా కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంత రం మార్కెట్ యార్డు చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూకడప జిల్లాలో సుమారు 20 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.జిల్లాలో లక్షల ఎకరాల్లో పప్పుధాన్యాలు పండించిన రైతులు ఈ సదుపాయాన్ని వినియో గించుకోవాలని ఆయన రైతులను కోరారు.రైతులు ఎలాంటి సందేహం లేకుండా ప్రభుత్వ మద్దతు ధర పథకాన్ని ఉపయోగించుకుని రైతుల పండించిన పంటలను అమ్ముకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గతంలో కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్ పై థర్డ్ డిగ్రీ ఉపయోగించిన డిఎస్పి, రూరల్ సీఐలు

## జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆశ్రయించిన పార్నపల్లె కిషోర్

## డీఎస్పీ, రూరల్ సీఐ ల పై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు

ప్రజాభూమి,పులివెందుల
కులం పేరుతో దూషించి,థర్డ్ డిగ్రీ ఉపయోగించి పౌరహక్కులకు భంగం కలిగించిన ఆరోపణలలో డిఎస్పీ మురళి నాయక్, గతంలో రూరల్ సీఐ గా పనిచేసిన రమణ ల పై నాలుగు వారాల లోపు విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ కు ఆదేశాలు జారీ చేసింది. కులం పేరుతో దూషించి, థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలు గురిచేశారని గత సంవత్సరంలో కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్ జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆశ్రయించిన విషయం విధిత మే. గత సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ నిర్వ హించిన మహానాడు సందర్భంగా పట్టణంలోని అంబకపల్లె రింగ్ రోడ్,పార్నపల్లె రోడ్డు లో ఉన్న దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన జెండాలు ఫ్లెక్సీలను వైకాపా నాయకులు తొలగించారని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్ తో పాటు 13 మంది వైకాపా కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరు పరచకుండా వేముల స్టేషన్ కు తీసుకొని పోయి తమపై థర్డ్ డిగ్రీ ప్రయోగించా రని గతంలో వైకాపా నాయకులు ఆరోపించారు. తాను వైకాపా కౌన్సిలర్ అనే కారణంగా కక్ష సాధింపుగా తనను కులం పేరుతో దూషించి, చిత్రహింసలు గురిచేసి,కక్ష సాధింపుగా అక్రమ కేసులతో పాటు అక్రమంగా రౌడీ షీట్ ఓపెన్ చేశారని కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ జాతీయ మానవ హక్కుల కమీషన్ ను ఆశ్రయించాడు. నాలుగు వారాల్లోగా డిఎస్పీ మురళి నాయక్, రూరల్ సీఐ ఎన్వీ రమణల పై చర్యలు తీసుకో వాలని కడప జిల్లా ఎస్పీని జాతీయ మానవహ క్కుల కమిషన్ ఆదేశించింది.

**నాకు న్యాయం జరిగింది.. పార్నపల్లె కిషోర్ :** జాతీయ మానవ హక్కుల కమిషన్ తనకు న్యాయం జరిగేట్లు చేసిందని కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్ హర్షం వ్యక్తం చేశారు.తనను డీఎస్పీ మురళి నాయక్, సిఐ ఎన్. వి. రమణలు చిత్రహింసలకు గురి చేశారని, కులం పేరుతో దూషించి తనను లాటీలు విరిగేటట్లు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని జాతీయ మానవ హక్కుల కమిషన్ ముందు ఆశ్రయించడంతో మానవ హక్కుల కమిషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడం శుభ పరిణామం అని ఆయన తెలిపారు.

**వరుస కేసులతో రూరల్ సీఐ ఉక్కిరిబిక్కిరి** : సింహాద్రిపురం పోలీస్ స్టేషన్లో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ పోలీసులకు పట్టుబడ్డ రూరల్ సీఐ రమణ వరుస కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. సీఐ రమణ ఎస్ఐ అనిల్ కుమార్ లు ఒకటిన్నర లక్ష లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం విధితమే. ఈ సంఘటనకు సంబంధించి ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి ఎసిబి కోర్టు ముందు హాజరు పరచగా కోర్టు 14 రోజులు రిమాండ్ ఆదేశించింది. అనంతరం ఏసీబీ అధికారులు సీఐ రమణ నివాసాలతో పాటు తన బంధువుల నివాసాలు నిర్వహించిన సోదాలలో భారీగా బంగారు, నగదు, అక్రమ మద్యం, కోట్లు విలువ చేసే రిజిస్ట్రేషన్ పత్రాలు లభించడంతో రూరల్ సీఐ పై అక్రమ ఆస్తుల కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారు లు తెలిపారు. అలాగే సీఐ నివాసంలో 59 బాటిళ్ల అక్రమ మద్యం ను ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకొని ఎక్సైజ్ అధికారులకు అప్పజెప్పారు. దీంతో ఎక్స్చేంజ్ అధికారులు అక్రమమద్యాన్ని నిలువ ఉంచారని సిఐ రమణ పై కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉంటే వైకాపా కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్ ను చిత్రహింసలకు గురిచేశారని డిఎస్పి మురళి నాయక్, సిఐ రమణలపై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశించడంతో సీఐ రమణ పై మరోమారు చర్యలు తప్పడం లేదు అని చెప్పవచ్చు.

# సమాజం పట్ల అవగాహన, సేవా తత్పరత పెంపొందించాలి

## - హెడ్మాస్టర్ షేక్. మస్తాన్ వల్లి




ప్రజాభూమి, వేంపల్లె
మండలం లోని చింతలమడుగు పల్లిలో వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-×× ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరం ఘనంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల హెడ్మాస్టర్ షేక్ మస్తాన్ వల్లి మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చక్కని ప్రవర్తనతో సమాజం పట్ల అవగాహన కలిగి, సేవా తత్పరతతో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావడం సంతోషదాయకమని పేర్కొన్నారు. యువత సేవాభావంతో ముందుకు సాగితే సమాజంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఏడు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో పలు సామాజిక కార్యక్రమాలు, పరిశుభ్రత, ఆరోగ్య అవగాహన, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వాలంటీర్లకు బహుమతులు ప్రదానం చేయగా, పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.సి. మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ వారం రోజుల కార్యక్రమాల్లో విద్యార్థులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రతి విద్యార్థి సేవాభావంతో ముందుకు సాగి దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్రా కులస్థుల కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి కులస్తులు తరలిరావాలి

ప్రజాభూమి, వేముల
పట్రా కులస్థుల సహాయ సహకారంతో వైయస్సార్ కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టి మార్చి 8 వ తేదీన ప్రారంభిస్తున్న పట్రా నాయుళ్ళ కళ్యాణ మండపం కి రాష్ట్రము లోనే కాకుండా పక్క రాష్ట్రాల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్క పట్రా కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలి అని ఆంధ్రా ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పెద్దపోతుల చిన్న ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు పెద్దపోతుల హనుమంత రాయుడు,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,సత్య సాయి జిల్లా అధ్యక్షులు గుజ్జు రామాంజనేయులు,మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ రాష్ట్ర నాయకు వెంకట కృష్ణ, ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్,తలుపుల లోకేశ్వర్,నందీశ్వర, వేణు గోపాల్,చిన్న వెంగముని,గుండాలు కరపత్రాలు పంపిణీ చేసి పిలుపునిచ్చారు.గురువారం ఉదయం పులివెందుల లోని స్థానిక రంగనాయకులు స్వామి దేవస్థానం నందు వివిధ ప్రాంతాల పట్రా కులస్తులకు కరపత్రాలు పంపిణీ చేశారు. వేంపల్లి మండలం వెలమవారిపల్లి,అశోక్ నగర్,బుగ్గ కొట్టాల,వేముల మండలం వేల్పులలో కరపత్రాలను పంపిణీ చేసి కులస్తులను కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి ఆహ్వానించి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి అని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సుబ్బు,రాజశేఖర్ పట్రా కులస్తులు ఉన్నారు.



# వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల పర్యటన విజయవంతం

## ప్రజలతో,నాయకులతో, కార్యకర్తలతో బిజీబిజీగా గడిపిన వైఎస్ జగన్

## అందరిని ఆప్యాయంగా పలకరించిన వైయస్ జగన్

## హెలికాప్టర్ లో నెల్లూరుకు వెళ్లిన వైఎస్ జగన్



ప్రజాభూమి,పులివెందుల
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల రెండు రోజుల పర్యటన విజయవంతంగా ముగిసింది రెండు రోజులపాటు ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకొని వారితో మమేకమై వారి సమస్యలను సాబుదానంగా విన్నారు. రెండవ రోజు వేంపల్లి మండలం నంది పల్లె గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన నందీశ్వర ఆలయ విగ్ర ప్రతిష్ట



మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ రెండు రోజులు పాటు జగన్ పులివెందులలో బిజీబిజీగా గడిపారు. ఇతర జిల్లాల నుండి ఆయనను కలిసేందుకు వచ్చిన నాయకులతోనూ ప్రజలతోనూ ఆయన కార్యాలయంలో ఉండి ప్రజాదర్బార్ కార్య క్రమాన్ని నిర్వహించి వారి సమస్యలను విన్నారు. కొంతమంది సమస్యలను ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను అక్కడే పరిష్కరించే విధంగా కృషి చేశారు. మరి కొంత మంది వారి సమస్యలను అర్జీల రూపంలో ఇచ్చిన వారి సమస్యలను ఆయన పరిశీలించి వాటికి పరిష్కారం చూపాలని వారికి తెలిపారు. మూడోరోజు గురువారం ఉదయం ఆయనను కలిసినందుకు నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. వారితో కూడా ఆయన మమేకమై ఆప్యాయంగా అందరిని పలకరించారు. క్యాంపు కార్యాలయం నుండి హెలిపాడ్ చేరుకునే సమయంలో దారి వెంబడి ఉన్న ప్రజలను పలకరిస్తూ యువతతో వైఎస్ జగన్మోహన్ రెడ్డితో సెల్ఫీలు తీసుకునేందుకు ఎగబడ్డారు. వారిని పలకరిస్తూ వాటితో సెల్ఫీలు తీసుకున్నారు . దారి పొడవున ఉన్న ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వెళ్లారు. హెలిప్యాడ్ చేరుకొని అక్కడినుండి నెల్లూరుకు వెళ్లారు. ఆయనతోపాటు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,పట్టణ అధ్యక్షు డు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైకాపా నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని కదిరి రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న ఎస్వీఎస్సార్ ఫంక్షన్ హాల్ లో చిన్నకోట్ల ఆంజనేయులు,చిన్నకోట్ల పద్మావతి ల కుమారుడు గురుసాయితేజ ,అర్చన ల వివాహానికి మునిసిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ లు గురువారం హాజరై నూతన వధూవరుల నుఆశీర్వదించారు .ఈ కార్యక్రమం హరి,తదితరు లు పాల్గొన్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గరలోనే... విజయం మీ చేతుల్లోనే వుంది!







ప్రజా భూమి తొండూరు :
మార్చిలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థుల్లో ఉత్తేజం నింపేలా తొండూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కెవి సుబ్బారెడ్డి ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. కృషి, పట్టుదల, సమయపాలనతో చదివితే అద్భుత ఫలితాలు సాధించడం ఖాయం అని ఆయన పేర్కొన్నారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విజయానికి మంత్రం ఏమిటి? పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తొండూరు మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. పరీక్షలను భయపడకుండా ధైర్యంగా రాయాలని, ప్రతి ప్రశ్నకు సమర్థవంతంగా సమాధానం ఇవ్వాలని సూచించారు. ఆయన మాటల్లో, క్రమశిక్షణ ం సమయపాలన ం పాఠ్యాంశాలపై పట్టు -విజయానికి మార్గం. ఉపాధ్యాయులు కూడా పరీక్షల సమయంలో పాటించాల్సిన నియమాలు, సమాధానాలు రాయాల్సిన సరైన విధానం, మార్కులు పెంచే చిట్కాలు వంటి అంశాలపై విలువైన సలహాలు అందించారు. సరైన ప్రణాళికతో చదువుకుంటే లక్ష్యాన్ని చేరుకోవడం అంత కష్టమేమీ కాదని వారు స్పష్టం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి వీడ్కోలు కార్యక్రమం అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సినిమా పాటలు, భక్తి గీతాలకు చేసిన నృత్య ప్రదర్శనలు సభలో ఉత్సాహాన్ని నింపాయి. చివరగా, భావోద్వేగభరిత వాతావరణంలో కార్యక్రమం ముగిసింది. ప్రతి విద్యార్థి పరీక్షల్లో విజయాన్ని సాధించి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

# కడప - చెన్నై జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

## తిరుపతి బర్డ్స్ ఆసుపత్రికి తరలింపు



ప్రజాభూమి, సిద్ధవటం: కడప - చెన్నై జాతీయ రహదారిపై గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండలంలోని భాకరాపేట సమీపంలో గల రాజస్థాన్ డాబా వద్ద ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో సిద్ధం బాబు అనే వ్యక్తికి బలమైన గాయాలయ్యాయి. స్థానికులు మరియు బాధితుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతి జిల్లా పెనగలూరు మండలం ఎన్.ఆర్ పురం గ్రామానికి చెందిన సిద్ధం బాబు తన ద్విచక్ర వాహనంపై కడప వైపు వెళ్తుండగా, కడప నుండి రాజంపేట వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సిద్ధం బాబు ఎడమ కాలు పూర్తిగా దెబ్బతిని తీవ్ర రక్తస్రావమైంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు మరియు హైవే పెట్రోలింగ్ పోలీసులు స్పందించి, 108 అంబులెన్స్ ద్వారా అతడిని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. రిమ్స్ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని బర్డ్స్ ఆసుపత్రికి తరలించారు. సిద్ధం బాబు భార్య రేణుక గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో కడప రిమ్స్లో చికిత్స పొందుతున్నారు. గురువారం ఆమెను ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయించి ఇంటికి తీసుకెళ్లేందుకు వెళ్తుండగా మార్గమధ్యలో ఈ ప్రమాదం జరగడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బత్యాల నందగోపాల్ దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించిన టిడిపి నేతలు

ప్రజాభూమి, సిద్దవటం: సిద్దవటం మరియు ఒంటిమిట్ట మండలాలకు చెందిన తెలుగుదేశం



పార్టీ నాయకులు గురువారం తిరుపతిలో మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగలరాయుడు గారిని పరామర్శించారు. చెంగలరాయుడు సోదరుడు దివంగత బత్యాల నందగోపాల్ దశదిన కర్మ కార్యక్రమం తిరుపతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, ఉన్నం కిరణ్ స్వామి, కడితం రామ్మోహన్ నాయుడు, గుండ్ల నాగేంద్ర, పుత్తా శివానంద తదితరులు పాల్గొని నందగోపాల్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బత్యాల చెంగలరాయుడు గారిని కలిసి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాలకు చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మూలపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన నాలుగు గోకులం షెడ్లను నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పశువుల అభివృద్ధి, రైతుల ఆర్థికాభివృద్ధి కోసం రాయితీపై గోకులం షెడ్లను, పశుగ్రాసాన్ని అందిస్తోందన్నారు. పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ నాగూరి వీరభద్రుడు, సింగిల్ విండో అధ్యక్షుడు దశరధ రామ నాయుడు, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు నాగముని రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 8

శుక్రవారం 27 ఫిబ్రవరి 2025


## స్కూప్స్ ఐస్ క్రీమ్' పార్లర్ ప్రారంభోత్సవం: ముఖ్య అతిథిగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి నగరంలోని బైరాగిపట్టిడ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ప్రముఖ ఐస్ క్రీమ్ బ్రాండ్ 'స్కూప్స్ ఐస్ క్రీమ్' అవుట్‌లెట్‌ను గురువారం ఉదయం తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి .ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి .మాట్లాడుతూ: వేగంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతి నగరంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐస్ క్రీమ్ రుచులను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. సంస్థ మరింతగా అభివృద్ధి చెందాలని ఆయన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకముందు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి .రిబ్బన్ కట్ చేసి అవుట్ లెట్ ను ప్రారంభించిన ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అవుట్ లెట్ నిర్వహుకులు, వినియోగ దారులు,స్థానిక నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ

### తిరుపతి నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్‌లి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ సహా మరో 8 మంది యూత్ కాంగ్రెస్ సభ్యులను అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ తిరుపతి బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న డా॥ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ పాటు 8 మంది యూత్ కాంగ్రెస్ సభ్యులను అక్రమంగా అరెస్టు చేశారని, ఈ చర్య బీజేపీ ప్రభుత్వం యొక్క "నియంతృత్వ ధోరణులు, పిరికితనాన్ని" ప్రతిబింబిస్తోందని అన్నారు. ఇలాంటి చర్యకు యూత్ కాంగ్రెస్ భయపడదని, తాము దేశ ప్రయోజనాల కోసం, రైతుల సంక్షేమం కోసం, యువత కోసం పోరాడుతూనే ఉంటామని అన్నారు. అంతేకాకుండా శాంతియుత నిరసన కాంగ్రెస్ చారిత్రక వారసత్వమని, 'అది మా రక్తంలో ఉందని గుర్తుచేశారు. ప్రశ్నించడం ప్రతి భారతీయుడి ప్రజాస్వామ్య హక్కు' అని గుర్తుచేశారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ కు, ఇతర ఐవైసీ సభ్యులకు తమ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. యు. ఐ నగర అధ్యక్షులు జావిద్, అన్నబతున్న. వంశీ కృష్ణ, అత్తులూరు ఆకాష్, హరికృష్ణ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీల నుండి చెరకు బకాయిలను రైతులకు ఇప్పించాలి

### - ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలను ఆదుకోవాలి

### - ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



నింద్ర నేతమ్ షుగర్స్, బుచ్చినాయుడు కండ్రిగ మయూర షుగర్స్ ఫ్యాక్టరీలు రైతుల ద్వారా తోలుకున్న చెరకు కు డబ్బులు కోట్లాది రూపాయలు ఇవ్వకుండా ఫ్యాక్టరీలు మూసివేశారని, దీంతో ఏడాది పాటు చెరకు పండించిన రైతులు అప్పుల పాలై వీధిన పడ్డారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఏపీ అసెంబ్లీలో గళమెత్తారు.ఏళ్ళు గడుస్తున్న రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు మాత్రం ఇవ్వడం లేదని, ప్రభుత్వం చొరవ తీసుకొని రైతుల బకాయిలను ఇప్పించేలా చర్యలు చేపట్టి అన్నదాతలను ఆదుకోవాలని ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే వివిధ ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## తిరుపతి జిల్లాకు తలమానికంగా అత్యాధునిక జిల్లా కోర్టు సముదాయం: తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి జిల్లా కేంద్రంలో నిర్మించతలపెట్టిన నూతన జిల్లా న్యాయస్థానాల భవన సముదాయ స్థలాన్ని తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి .ఈరోజు తుడా మరియు రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. న్యాయ వ్యవస్థకు కావాల్సిన అన్ని హంగులతో, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .ఆశయాల మేరకు తిరుపతిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం. అందులో భాగంగానే జిల్లా కోర్టుల నిర్మాణం పారదర్శకంగా, పటిష్టంగా జరిగేలా తుడా పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. కోర్టు సముదాయం కోసం కేటాయించిన భూమిని క్షుణ్ణంగా పరిశీలించి, భవన నిర్మాణ ప్లాన్, ఎంట్రీ మరియు ఎగ్జిట్ పాయింట్లపై అధికారులతో చర్చించారు. భవిష్యత్తులో పెరిగే ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని, వాహనాల పార్కింగ్ కోసం విశాలమైన స్థలాన్ని కేటాయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ డా శ్రీకాంత్ బాబు, ఎస్ ఈ రవీంద్రయ్య ఇతర ఉన్నతాధికారులు మరియు ఇంజనీరింగ్ విభాగం,గుత్తేదారు సంస్థ ప్రతినిధులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర కిసాన్ మోర్చా ఇన్చార్జిగా కోలా ఆనంద్.



ప్రజా భూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ మోర్చా ఇంచార్జిగా నియమితులైన ,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్,కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన,రేణిగుంటమండల ఉపాధ్యక్షుడు రాయల్ రాజా. ఇలాంటి పదవులు మరెన్నో భవిష్యత్తులో అధిరోహించాలని, మనస్ఫూర్తిగా, కోరుకుంటున్నామని, రేణిగుంటమండల బిజెపి నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

# హతిరాంజీ మఠం భూములను కాపాడండి...... సిపిఎం ధర్నా..

- పేదలకు న్యాయం జరగకపోతే నిర్మించిన గోడను కూలుస్తాం.....సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరా జు హెచ్చరిక...
- హతిరాంజీ భూముల ఆక్రమించిన వారిని తక్షణమే అరెస్టు చేయండి...
- హతిరాంజి మటం ఎదుట సిపిఎం ఆందోళన....

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి రూరల్ మండలం గాంధీపురం గ్రామపంచాయతీలో సర్వేనెంబర్ 13 లో ఉన్న ఒక ఎకరా తొమ్మిది సెంట్లు 32 మంది కొన్న భూమిని ఆక్రమించిన రామసుబ్బారెడ్డి పై చర్యలు తీసుకోవాలని, హతిరాంజి భూములు బోర్డు నాటాలని ఆ భూమిని రక్షించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ తిరుపతి కమిటీ ఆధ్వర్యంలో హతి రామ్ జీ మట్టం ఎదురుగా ధర్నా నిర్వహించడం జరిగింది... బాదిత కుటుంబ సభ్యులు, మరియు పిల్లలతో ధర్నా నిర్వహించడం జరిగింది. మాభూమి రక్షించండి.. అంటూ, మా భూమిని కాపాడాలి మా భూమి ఆక్రమించిన రామసుబ్బారెడ్డి ని అరెస్టు చేయాలని నినదీస్తూ ధర్నా చేయడం జరిగింది..ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాని నాగరాజు మాట్లాడుతూ హతిరాంజీ మఠం సంబంధించిన 13వ సర్వే నెంబరు భూమి పెద్దల ఆక్రమిస్తే దానికి అధికార పార్టీ అండదండలతో గోడ నిర్మించడం అనేది దుర్మార్గం.ఆ భూమి పేదలకు సంబంధించింది సర్వహక్కులు ఉన్నాయని అన్నారు. తిరుపతి రూరల్ లో వందల ఎకరాల భూములను అధికార పార్టీకి చెందిన నేతలు ఆక్రమిస్తుంటే అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరించడం సోచనీయమన్నారు... మఠం భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ జయచంద్ర డాక్టర్ పి సాయి లక్ష్మి మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ సర్వేనెంబర్ 13 లో ఒకటి తొమ్మిది ఎకరాల భూమిని 32 మంది కూలీనాలీ చేసుకున్న పేదలు కొనుక్కోవడం జరిగింది. అక్కడ కొన్న పేదలంతా కూలి పని మేస్త్రి పని పెయింటింగ్ పని ఆటోలు నడుపుతూ రూపాయి రూపాయి కూడా పెట్టి బంగారు నగలు తాకట్టు పెట్టి భార్య మెడలో ఉన్న పుస్తెలు తాకట్టు పెట్టి అప్పులు చేసి 2014లో 50 లక్షల రూపాయలు పెట్టి కొనుగోలు చేయడం జరిగింది. 2014 నుంచి కొనుగోలు చేసిన అప్పటివరకు రామసుబ్బారెడ్డి ఆ భూమి నాది అని చెప్పి అక్కడికి రాలేదు. ఆ తర్వాత 2023లో కొచ్చి శేషగిరిరావు ఇది మొత్తం భూమి మాది టైటిల్ నా పేరుతో ఉందని నాకు డిక్లేర్ అయిందని ఆ భూమి మీదికి రావడం జరిగింది. అప్పటికే తమ మోసపోయినామని గ్రహించిన కొంతమంది పెద్ద మనుషులతో ఏర్పాటు చేసుకొని శేషగిరిరావు 54 లక్షల డబ్బులు చెల్లించి శాశ్వత డాక్యుమెంట్ రాసుకోవడం జరిగింది. ఆ తర్వాత రామ సుబ్బారెడ్డి సంవత్సర రోజుల క్రితం భూమిలోకి వచ్చి నిర్మాణంలో ఉన్న ఇల్లను జెసిబి తో కూల్చివేశాడు. వందల మంది రౌడీలు ఏర్పాటు చేసుకొని ఆ స్థలంలోకి వెళ్లిన ప్రతి ఒక్కరిని గాయపరచడం జరిగింది. పోలీసులు కూడా పట్టించుకోవడం లేదు. అధికార పార్టీ అండదండల తో ఆ పేదలను భూమిలోకి వెళ్లకుండా భయభ్రాంతులకు గురిచేశారు. పోలీస్ స్టేషన్ కి వెళ్లి కేసు ఇస్తే పిలిపించి మాట్లాడతామని చెప్పి పంపించారు..... అక్కడ కూడా న్యాయం జరగలేదు.. మా భూములు ఆక్రమించిన రామ సుబ్బారెడ్డి ని అరెస్ట్ చేయాలని కోరుతూ ఆర్డిఓ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడం జరిగింది. ఇప్పటి వరకు అధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోవడంతో ముఖ్యమంత్రులకు మంత్రులకు లెటర్ రాయడం జరిగింది. అయినా ఎటువంటి స్పందన లేకపోవడం బాధాకరమైన విషయం... ఈ రాష్ట్రంలో కూటమిపాలన డబ్బులు ఉన్న భూ బకాసురులకు న్యాయం జరుగుతుందన్నారు పేదవాడికి ఎటువంటి న్యాయం జరగడం లేదు అని అన్నారు..... కోట్ల రూపాయల విలువ చేసే భూములను యదేచ్ఛగా విచ్చలవిడిగా దౌర్జన్యాలు చేసి ఆక్రమించుకుంటుంటే అధికారులు కానీ పోలీసులు గాని నమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు..... కాబట్టి న్యాయం జరగలేదు కారణంతో మఠం ఆఫీస్ ముందర పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగింది.... భవిష్యత్తులో ఈ సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని మఠం అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం..హతిరంజి మఠంఅడిషనల్ ఈవో గారు మీ సమస్యను పది రోజుల్లో లోపల పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది... కొత్తగా ఈవో గారు వచ్చిన వెంటనే సర్వే చేయించి అక్కడ బోర్డును పాడుతామని హామీ ఇవ్వడం జరిగింది..... అప్పటివరకు ఆ భూములకి ఇరు పార్టీకి సంబంధించిన వ్యక్తులు వెళ్లకూడదని చెప్పడం జరిగింది..ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కే సుమన్, వాసు, శేఖర్ శంకర్,మహేష్,రమేష్ బాధితులు ఏలుమలై కుమార్ రెడ్డి శేఖర్ కోటయ్య వరముని నరసింహ సతీష్ ధరణి లక్ష్మి సుగుణ కొండయ్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## జనసేన సభ్యత్వంలో తిరుపతిని మొదటి స్థానంలో నిలుపుతాం: ఆరణి మదన్

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:(తిరుపతి):



జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్యాలయ ఆవరణలో ఆరణి మదన్ గురువారం ఉదయం ప్రారంభించారు. ఆరణి మదన్ తన సభ్యత్వాన్ని రెన్యూల్ చేసుకుని సభ్యత్వాన్ని ప్రారంభించారు. జనసేన క్రీయాశీలక సభ్యత్వ నమోదులో పార్టీ నాయకులు, వీరమహిళలు, సాదక్ లు కీలకంగా వ్యవహరించాలని ఆరణి మదన్ కోరారు. రెన్యూవల్స్ తోపాటు కొత్త సభ్యత్వంతో పార్టీని ప్రజలకు చేర్చాలని ఆయన సూచించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు ఇంటింటికి తీసుకెళ్ళడంతోపాటు క్షేత్రస్థాయిలోని సమస్యలు తెలుసుకోవాలని ఆయన కోరారు. 2023లో నాలుగువేల నూట ఇరవై నాలుగు మంది సభ్యత్వం తిరుపతిలో ఉంటే 2025 నాటికి పదహారు వేల అరవై ఐదు మందికి చేరి రాయలసీమలో మొదటి స్థానంలో నిలిచిందని ఆయన వివరించారు. జెన్ జీ తరాన్ని పార్టీకి చేరువ చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ఉద్యమి కి ఐదు లక్షల భీమా సౌకర్యం పార్టీ కల్పించి వారి కుటుంభ సభ్యులకు భరోసా ఇస్తున్నదని ఆయన చెప్పారు ఉద్యమి సహజ మృతికి లక్ష రూపాయలు, చిన్న ప్రమాదానికి యాభై వేలు, ప్రమాద తీవ్రత ఎక్కువుగా ఉంటే రెండు లక్షలు భీమా లభిస్తుందని ఆయన వివరించారు. పార్టీ నాయకత్వంలో కానీ, నామినేటర్ పదవులలో ఇకపై సభ్యత్వం ఉన్న వారికే దక్కుతాయని ఆయన తెలిపారు. మార్చి పదవ తేదీ వరకు జరిగే సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని జనసేనశ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంలో ప్రదాత లు కూడా ఎంతో ముఖ్యమని ఉమ్మడి జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. సభ్యత్వ నమోదులో తిరుపతిని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. జనసేన బలోపేతానికి రెన్యూవల్స్ తోపాటు కొత్త సభ్యత్వం ఎక్కువుగా చేసేందుకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## రాయలసీమ రీజియన్ బిఆర్సి యాజమాన్యుల శిక్షణ కార్యక్రమం

- ఇన్పుట్స్ తయారీ విధాన శిక్షణ, -ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన
- మహిళా సంఘ సభ్యులతో ప్రకృతి వ్యవసాయంపై బిఆర్సి యాజమాన్యులు ముఖాముఖి

ప్రజా భూమి ప్రతినిధి ,తిరుపతి రూరల్/రామచంద్రపురం



నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్ కార్యక్రమంలో భాగంగా రాయలసీమ రీజనల్(తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, అనంతపురం ,సత్యసాయి నంద్యాల, కర్నూలు) 8 జిల్లాల బిఆర్సి (బయో ఇన్పుట్స్ రిసోర్స్ సెంటర్) శిక్షణ కార్యక్రమం తిరుపతి జిల్లా డి ఆర్ డి ఏ కార్యాలయంలో 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఐదు రోజులు శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ తిరుపతి జిల్లా డిపిఎం షణ్ముగం ఆధ్వర్యంలో జరుగుతుంది. శిక్షణ కార్యక్రమంలో గురువారం మూడవ రోజులో భాగంగా తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలోని అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను బిఆర్సి యాజమాన్యులు 64 మంది సందర్శించారు. ఉదయం ఏటీఎం మోడల్ లో విత్తనాలు, పలు రకాల నారు నాటడం చేశారు. ప్రకృతి వ్యవసాయ విధానాల్లో భాగంగా ముఖ్యంగా ఇన్పుట్స్ తయారీలో భాగంగా ఘనజీవామృతం, జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, దశపర్ని కషాయాలు మరియు పంచగవ్య తయారు చేయు విధానాలను ప్రత్యక్షంగా చేశారు. చెరుకులో వినూత్నంగా ప్రయోగంలో భాగంగా ఆకుకూరలు, కూరగాయలు విత్తనాలు నాటారు. పిఎండిఎస్ విత్తనాలను వెదజల్లారు. బిఆర్సి యాజమాన్లకు పూర్తిస్థాయిలో కషాయాలు తయారీ విధానాన్ని ప్రకృతి వ్యవసాయ రైతు అయ్యప్ప నాయుడు, బి ఆర్ సి ట్రైనర్స్ క్షుణ్ణంగా వివరించారు. మధ్యాహ్నం గ్రామంలోని మహిళా సంఘా సభ్యులతో ప్రకృతి వ్యవసాయంపై బి ఆర్ సి యాజమాన్యులు ముఖాముఖి చర్చించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు అడిషనల్ డి పి యం పట్టాభిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ మిషన్ ప్రకృతి వ్యవసాయం విస్తరణలో భాగంగా ప్రతి పంచాయతీలోనూ ఇంపుట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్య ఉద్దేశంతో బి ఆర్ సి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని , బి ఆర్ సి యాజమాన్యులు ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తారని ప్రతి ఒక్క రైతుకి ప్రకృతి వ్యవసాయ విధానాలు కషాయాలు గ్రూప్ ప్రమోటర్స్ గ్రామపంచాయతీ స్థాయినించే వృద్ధి చెందే విధంగా వివరించాలని సూచించారు. మహిళా సంఘ సభ్యులు ప్రతి ఒక్కరు వారి ఇంటిదగ్గర పెరటి తోటల పెంపకంతో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించాలని తద్వారా కుటుంబంలోని అందరి ఆరోగ్యం బాగుంటుందని, వెలుగు సంఘాల అత్యున్నత స్థాయికి చేరాయి అంటే మహిళలతోనే సాధ్యమైందని, ముఖ్యంగా ప్రభుత్వాలు మహిళా సాధికారతోనే ప్రకృతి విస్తరింప చేయాలని మహిళా సంఘాల సభ్యులను ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలను సమన్వయం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగేశ్వరరావు, వై ఈ ఎల్ నాగేంద్ర, వెలుగు సిసి రమేష్, ఎం పి ఎం ఎంటి సత్యనారాయణ,, బి ఆర్ సి యజమానులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## గాదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ సెలబ్రేషన్స్..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



పాకాల మండలం, గాదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు దినోత్సవమునుపాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ ఆధ్వర్యంలో 'ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీటీసీ,పాఠశాల కో-ఆప్షన్ సభ్యుడు ఇరుగు గురుమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇరుగు గురుమూర్తి మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు చదువులు,క్రీడలు పట్లే కాకుండా సమాజసేవలో కూడా ముందుండాలని సందేశం ఇచ్చారు.కూటమి ప్రభుత్వంలో చదువుకునే విద్యార్థులకు అన్ని సదుపాయాలు,వసతులు కల్పిస్తూ ప్రోత్సాహం ఇస్తున్నారు. తల్లిదండ్రుల పైన ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వమే విద్యార్థులకు అండగా అన్ని విధాలా సహాయం అందిస్తున్నదని తెలిపారు.విద్యార్థినీ,విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతసాధించాలని పేర్కొన్నారు.విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించి మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు హాల్ టికెట్ చూపించి పరీక్ష కేంద్రం వరకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని పేర్కొన్నారు.అనంతరంఇరుగు గురుమూర్తి ని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ,శివ,హసీనా బేగం,రెడ్డి సుశీల,వరలక్ష్మి,గౌరీదేవి,కల్పన, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### త్వరలో ఐటిఐ కళాశాలకు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుంది-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు/ విజయపురం:



త్వరలో ఐటిఐ కళాశాలకు కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, గురువారం విజయపురం మండలంలో ప్రధాన కేంద్రంలో ఉన్న ఐటిఐ కళాశాలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఐటిఐ లో, ఎలక్ట్రికల్, పిట్టర్, ఆటోమొబైల్, మోటార్ మెకానిక్, కార్పెంటర్, సివిల్ ట్రేడ్ లను , డీజిల్ మెకానిక్ వివిధ సెక్షన్లోనూ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి, ఈ కోర్సులు సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగాలు పొందాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు, తల్లిదండ్రులు మీ పైన ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నారని వారి ఆశయాలను మీరు నెరవేర్చాలని తెలిపారు ఈ కళాశాలకు కావలసిన అన్ని మౌలిక వసతులు త్వరలో పూర్తి చేస్తామని అందుకు సంబంధించిన నిధులు ఎంత మేర అవసరమో నివేదికలు అందజేయాలని కలెక్టర్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.శిక్షణ నాణ్యతను మెరుగుపరచి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కాలభైరవ, లెక్చరర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# “ధైర్య స్పర్శ” కార్యక్రమంలో బాగంగా అవగాహన సదస్సు

## పాల్గొన్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్

## “ధైర్య స్పర్శ” పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ మరియు ట్రైనీ ఐపిఎస్ డా.తరుణ్ పహ్వా

## “డ్రగ్స్ ఒద్దు బ్రో” అంటూ నినాదించిన పాఠశాల విద్యార్థులు.

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు




ధైర్య స్పర్శ కార్యక్రమంలో బాగంగా గురువారం చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలంలోని ఎస్.ఆర్. కండ్రిగ గ్రామంలో జడ్పీ హై స్కూల్ నందు సుమారు 700 మంది విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఐపీఎస్ పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎస్పీ కి పాఠశాల విద్యార్థులు బ్యాండ్ ద్వారా ఘన స్వాగతం పలికారు. అనంతరం పాలసముద్రం ఎస్.ఐ. రాజశేఖర్ రెడ్డి ధైర్య స్పర్శ అంటే ఏమిటి అది ఎలా పని చేస్తుంది అని వివరంగా విద్యార్థులకు వివరించారు. తరువాత పాఠశాల విద్యార్థులు “డ్రగ్స్ వాడకం వలన కలిగే నష్టాలు”, “రోడ్డు ప్రమాదాలు”, “బాల్య వివాహాలు” వంటి వాటి పై అవగాహన కల్పిస్తూ స్కిట్ ల రూపంలో ప్రదర్శించారు.ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఐపీఎస్ మాట్లాడుతూ...మొదటగా స్కిట్ ల ద్వారా విద్యార్థులందరూ చాలా చక్కగా ప్రదర్శించారని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు, ఉపాధ్యాయులు, పోలీసులకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తును సరైన దారిలో నడిపిస్తాయని అన్నారు.క్షణిక ఆనందం కోసం వేగంగా బైక్ నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందని, రోడ్డు మీద నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని సూచించారు.పొగాకు, గుట్కా, మత్తు పదార్థాల వాడకం వల్ల ఆరోగ్యం మాత్రమే కాదు, భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని చెప్పారు. “సే నో టు డ్రగ్స్” అంటూ పిల్లలతో కలిసి నినాదాలు చేయించారు.పోలీస్ అంటే తప్పు చేసినవారికి భయం ఉండాలని, పిల్లలకు మాత్రం పోలీస్ ఒక స్నేహితుడిగా ఉండాలని స్పష్టం చేశారు. మీకు ఏదైనా సమస్య ఉంటే భయపడకుండా మీ ఉపాధ్యాయులకు చెప్పాలని, వారు పోలీసులకు తెలియజేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.బాల్య వివాహాలపై మాట్లాడుతూ, అది చట్ట విరుద్ధమే కాకుండా మీ జీవితానికే కాదు, రాబోయే తరాల భవిష్యత్తుకూ పెద్ద సమస్యగా మారుతుందని తెలిపారు. సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, డ్రగ్ వినియోగం వంటి అంశాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.– డ్రోన్ ఫ్లైయింగ్ గురించి విద్యార్థులతో ముచ్చటిస్తూ, భవిష్యత్తులో మీకు డ్రోన్ వినియోగించడం నేర్పిస్తామని, అయితే అందుకు ముందుగా బాగా చదవాలి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు.అనంతరం కార్యక్రమం ఉద్దేశించి డా.తరుణ్ పహ్వా, మాట్లాడుతూ...పోలీసులు మరియు విద్యార్థుల మధ్య మంచి సంబంధాలు ఉండడం చాలా అవసరమని సూచించారు. విద్యార్థులు పోలీసులను భయపడకుండా స్నేహపూర్వకంగా చూడాలని, అవసరమైనప్పుడు సహాయం కోరాలని తెలిపారు. తమ పాఠశాలలు, కాలనీలు, పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న చట్ట విరుద్ధ కార్యకలాపాలు, అసాంఘిక చర్యలు లేదా అనుమానాస్పద విషయాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇలా సమాచారం ఇవ్వడం ద్వారా నేరాలను ముందుగానే నివారించవచ్చని చెప్పారు. విద్యార్థుల సహకారం పోలీసు శాఖకు బలమని, సమాజ భద్రత అందరి బాధ్యత అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ సందర్భంగా “ధైర్య స్పర్శ” పోస్టర్‌ను ఎస్పీ, ఏఎస్పి, ఎంఈఓ, పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు మరియు పోలీసు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, డ్రగ్ అవగాహనపై నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మొమెంటో మరియు సర్టిఫికేట్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్వేటినగరం ఇన్స్పెక్టర్ హనుమంతప్ప, ఎస్.బి. ఇన్స్పెక్టర్ శ్రీ మురళీమోహన్, క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, జి.డి.నెల్లూరు ఇన్స్పెక్టర్ ప్రసాద్, పాలసముద్రం ఎస్.ఐ. రాజశేఖర్ రెడ్డి, ఎస్.ఆర్. పురం ఎస్.ఐ. సుమన్, ఎంఈఓ లు రాజేంద్ర ప్రసాద్, శ్రీమతి గిరిజ, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి హరిత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.







# 28 న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ జిల్లాకు రాక

- మార్చి 1 ననూతన జిల్లా కోర్టు భవన నిర్మాణానికి భూమి పూజ
- పర్యటన ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- పటిష్ట భద్రత ఏర్పాట్ల ఉండేలా చూసుకోవాలి : జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు





ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

తిరుపతి జిల్లా దామినేడు వద్ద నూతనంగా నిర్మించనున్న జిల్లా కోర్టు భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఫిబ్రవరి 28 న తిరుపతికి రానున్నారని, పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అడిషనల్ జిల్లా జడ్జి గురునాథం, ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమి నాథన్, డి ఆర్ ఓ నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్ డి ఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, డీఎస్పీ లతో కలిసి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటన ఏర్పాటులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 01 న దామినేడు దగ్గర నిర్మించనున్న నూతన జిల్లా కోర్టు కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొననున్న నేపథ్యంలో తాజ్ హోటల్, కార్యక్రమం జరుగు ప్రాంతాలలో భద్రత, పారిశుధ్యం, వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, ఇతర సౌకర్యాలను పకడ్బందీ నిర్వహించాలని, పోలీసు, అగ్నిమాపక అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు, కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. అత్యవసర వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. అగ్నిమాపక వాహకం, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. భూమి పూజకు ప్రధాన న్యాయమూర్తితో పాటు ఇతర అత్యున్నత న్యాయ మూర్తులు పాల్గొననున్నారని, నోడల్ అధికారులను నియమించడం జరుగుతుందని, చిన్నపాటి లోపాలకు తావు లేకుండా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటన లో పటిష్టమైన భద్రతతో పాటు ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటులను చేయాలన్నారు. భద్రతకు సంబంధించిన నోడల్ అధికారులు నియమించడం జరుగుతుందన్నారు. సమీక్ష అనంతరం దామినేడు నందు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జిల్లా కోర్టు సముదాయానికి భూమి పూజ చేయనున్న నేపథ్యంలో ఎస్పీ సుబ్బరాయుడు, సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లును పర్యవేక్షించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్. ఈ కార్యక్రమంలో తుడా సెక్రెటరీ, శ్రీకాంత్, ఈ ఈ రవీంద్ర, సంబంధిత జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, తాసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు..

# వాకాడులో ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు సబ్ స్టేషన్ ఆవరణంలో విద్యుత్ అదాలత్ చైర్ పర్సన్,రిటైర్డ్ న్యాయమూర్తి శ్రీనివాసఆంజనేయమూర్తి అధ్యక్షతన వాకాడు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వి నరేంద్రరెడ్డి పర్యవేక్షణలో గురువారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు.వివిధ విద్యుత్ సమస్యలపై ప్రజల నుంచి 3 వినతులు అందినట్టు స్థానిక విద్యుత్ శాఖ ఏఈ విజయలక్ష్మి పేర్కొన్నారు.ఇందులో బిల్లుల తేడాలు వంటి రెవెన్యూ కి సంబంధించింది వినతులు కాగా,మరో కొన్ని వినతులు పేర్లు మార్పు,విద్యుత్ స్తంభాలు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయడం,ఇండ్లపై పోతున్న విద్యుత్ తీగలను తొలగించడం వంటివి ఉందన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు గంటలకు ప్రత్యేక విద్యుత్ అదాలత్ ప్రారంభం కాగానే ప్రజలు పలువురు విద్యుత్ సమస్యలపై అదాలత్ చైర్ పర్సన్,రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తికి వినతలు అందించారు.ఈ నేపథ్యంలో అధిక లోడు తొలగించాలని బాలిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన అమర్నాథ్ రెడ్డి వినతి అందించారు.విద్యుత్ సర్వీసు అధిక లోడు వలన సర్వీస్ మీటర్ మార్చాలని గద్దలమెట్ట కు చెందిన ప్రసాద్ రెడ్డి వినతి ఇచ్చారు.తమ విద్యుత్ మోటార్ పంప్ సెట్టు సంబంధించి దెబ్బతిన్న విద్యుత్తు వైర్లను మార్చాలని పలువురు విన్నవించారు.ఓల్టేజ్ సమస్య వల్లన మా గ్రామానికి రెండు ట్రాన్స్ఫర్ కావాలని కల్లూరు కొత్తపాలెం గ్రామానికి చెందిన రాయపు రవీంద్ర ఫిర్యాదు చేశారు మండలం నుంచి పలువురు విద్యుత్ సమస్యలపై వినతులు ఇచ్చారు.ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని రిటైర్డ్ న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయమూర్తి విద్యుత్ ఉన్నతాధికాలను కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు మధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాసబాబు,స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి,ఎస్ఏఓ శ్రీనివాసులు,విద్యుత్ శాఖ ఏఈ విజయలక్ష్మి దేవి,సిబ్బంది పలువురు పాల్గొన్నారు



# లైఫ్ సిల్క్ మోడల్స్ జీవన నైపుణ్యాలపై బాలలకు అవగాహన సదస్సు

## ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి రూరల్ మండలం పాపన్నపల్లి గ్రామంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లైఫ్ స్కిల్స్ మాడ్యూల్స్ జీవన నైపుణ్యాలపై బాలలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ బాల్య దశలోనే జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని స్వీయ గుర్తింపు సమూహ గుర్తింపు విభిన్న రకాల ఆలోచనలలోని తేడాలు ఇతరుల కంటే భిన్నంగా ఆలోచించడం కాలానుగుణంగా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం జీవితంలో ఎదురయ్యే బాల్య దశ నుండి ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కొని నైపుణ్యాలు పెంపొందించుకుని ఇతరుల కంటే భిన్నంగా అభివృద్ధి సాధించాలని బాలలకు సంబోధించారు స్వీయ గుర్తింపులో వ్యక్తుల వయస్సు లింగం విద్యా సామర్థ్యం వైకల్యం ప్రతిభ పిల్లల అభివృద్ధి వివిధ దశల్లో జరుగుతుందని మరియు వారి పరిసరాల ప్రభావంతో పిల్లలకు స్వతంత్రంగా తమ పనులను పూర్తి చేసే అవకాశం కల్పించాలని అప్పుడు తమదైన శైలిలో భిన్నంగా ఆలోచించి అసాధారణంగా తమ శక్తి సామర్థ్యాలు వివిధ రంగాల్లో ప్రదర్శిస్తారని తెలిపారు రేణిగుంట పాప నాయుడుపేట ఏర్పేడు మండలాల్లో కూడా ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల కన్వీనర్ చంద్రశేఖర్.ఏర్పేడు మండల కన్వీనర్ శిరీష. రేణిగుంట మండల కన్వీనర్ జయలక్ష్మి. ప్రగతి సిబ్బంది రామచంద్ర. మురగయ్య. వెంకటేశు. సురేషు. సుభాష్ చంద్రబోస్.విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# మధ్యాహ్న భోజన పథకాన్ని సమీక్షించిన ఎంఈఓ మునిసుబ్రమణ్యం

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండల పరిధిలోని వెస్ట్ వర్తుర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి మునిసుబ్రమణ్యం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై సమగ్ర పరిశీలన చేపట్టారు. ముందుగా వంటశాలను సందర్శించిన ఎంఈఓ, విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానం, వంటసామగ్రి పరిశుభ్రత తదితర అంశాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నారా లేదా అన్నది ఆరా తీశారు. ఆహార ధాన్యాల నిల్వ గదులను పరిశీలించి, శుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వంట సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం రుచిగా ఉందా, సమయానికి అందుతున్నదా, పరిమాణం సరిపోతుందా వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శుభ్రమైన వాతావరణంలో భోజనం అందించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. పాఠశాలలో హాజరు నమోదు పుస్తకాలు, మధ్యాహ్న భోజన రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు తదితర పత్రాలను కూడా పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా ప్రమాణాలు, బోధన విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయి వంటి అంశాలపై చర్చించారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పథకాన్ని సక్రమంగా అమలు చేస్తున్నందుకు ఎంఈఓ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు.

# ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాభూమి ప్రతినిధి:యర్రావారిపాలెం.



యర్రావారి పాలెం మండలంలోని ఆదర్శ పాఠశాలలో 6 వ తరగతి ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరళ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వం 6వ తరగతిలో చేరే విద్యార్థులకు ఏప్రిల్ 12 వ తారీఖున ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోందన్నారు. ఆదర్శ పాఠశాలలో చేరే విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఐదో తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష ఉంటుందన్నారు. ఓసీ, బీసీ కులాలకు చెందిన విద్యార్థులు 01-09-2014 నుండి 31-06-2026 , ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01-09-2012 నుండి 31-06-2016 మధ్య పుట్టిన వారై ఉండాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో గత రెండు విద్యా సంవత్సరాల్లో ఒక ఏడాది చదివి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు మార్చి 31 వ తేదీ లోపల ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని పత్రాలను ఆదర్శ పాఠశాలలో చేర్చాలన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులకు రూ. 200, ఎస్సీ, ఎస్టీలకు రూ.125 పరీక్షా ఫీజును ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆరవ తరగతి ప్రవేశంపై కనీస మార్కులు ఓసీ, బీసీ విద్యార్థులకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 30 మార్కులు రావాలన్నారు. వివరాల కొరకు ఆదర్శ పాఠశాలను సంప్రదించాలని సూచించారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రేణిగుంట బస్టాండ్‌లో సిఐ, జయచంద్ర ఆధ్వర్యంలో విస్తృత,నిఖీలు



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా రేణిగుంట పట్టణం లోని రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో పోలీసులు మెరుపు తనిఖీలు నిర్వహించారు. రద్దీ ప్రాంతమైన బస్టాండ్ పరిసరాల్లో నేరాల నియంత్రణే లక్ష్యంగా రేణిగుంట అర్బన్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా అర్బన్ సీఐ జయచంద్ర ప్రయాణికులతో నేరుగా ముచ్చటిస్తూ పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా గొలుసు దొంగతనాలు, సెల్‌ఫోన్ స్నాచింగ్ ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రయాణాల సమయంలో నగదు, బంగారం, ఆభరణాలు, మొబైల్ ఫోన్ల భద్రతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మహిళల రక్షణకు ప్రాధాన్యతనిస్తూ, మహిళలపై జరిగే నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రద్దీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలమని పేర్కొన్నారు.

# తిరుపతి జిల్లాలో బీసీ నవ చైతన్య వేదిక బలోపేతానికి చర్చలు

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి జిల్లాలో బీసీ నవ చైతన్య వేదిక (బీసీఎన్సివి) సంస్థను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దే దిశగా కీలక చర్చలు జరిగాయి.బీసీ నవ చైతన్య వేదిక రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గుత్తి త్యాగరాజు, జిల్లా అధ్యక్షులు మైలాపూర్ రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసి సంస్థాభివృద్ధిపై సమగ్రంగా మంతనాలు జరిపారు.జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండలం, డివిజన్, జిల్లా స్థాయిలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని నిర్ణయించారు. ప్రతి స్థాయిలో బలమైన కమిటీలు ఏర్పాటు చేసి, సామాజిక వర్గాల సమస్యలను సమర్థవంతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.ఈ సందర్భంగా గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ, “బీసీ నవ చైతన్య వేదిక” లక్ష్యాలు గ్రామ స్థాయి వరకు చేరేలా కృషి చేయాలి. సభ్యుల ఐక్యతే సంస్థకు అసలైన బలం. తిరుపతి జిల్లాలో ఆదర్శవంతమైన కమిటీ వ్యవస్థను నెలకొల్పుదాం” అని పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షులు రవీంద్ర స్పందిస్తూ, సభ్యుల చేర్పులు, యువత భాగస్వామ్యం, మహిళా ప్రతినిధులకు ప్రాధాన్యం కల్పిస్తూ బీసీ నవ చైతన్య వేదికను ప్రజా సమస్యల పరిష్కార వేదికగా తీర్చిదిద్దుతామని తెలిపారు.సంస్థ బలోపేతం కోసం రాబోయే రోజుల్లో ప్రత్యేక సభ్యత్వ డ్రైవ్‌లు, సమీక్షా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. తిరుపతి జిల్లాలో బీసీ నవ చైతన్య వేదిక కార్యకలాపాలకు ఇది కొత్త ఊపును తీసుకురానుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 27 ఫిబ్రవరి 2025


# శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠం ఆలయంలో చండీ హోమము- సహస్ర కళశాభిషేకం ..!





ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

చంద్రగిరి మండలంలోని తొండవాడ గ్రామంలో ఉన్న శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠం ఆలయంలో 17వ వార్షిక మహోత్సవం సందర్భంగాచండీ హోమము,హనుమ గాయత్రి హోమము,జయాది హోమము, మహా పూర్ణాహుతి,కలశోద్వాసన,సహస్ర కళశాభిషేకము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పీఠాధిపతి సూరిస్వామి మాట్లాడుతూ ఉత్సవాలలో మూడవ రోజు గురువారం ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు.అనంతరంవేద పండితులు జి.సీతారామ శర్మ బృందంచే ప్రాతః కాలార్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.తదుపరి చండీ హోమము, హనుమ గాయత్రి హోమము, జయాదిహోమము,మహా పూర్ణాహుతి,కలశోద్వాసన,సహస్ర కళశాభిషేకము,అలంకారము, సువాసినీ పూజ,అర్చన నిర్వహించి, ధూప, దీప, నైవేద్య ,కర్పూరహారతులుఇచ్చి భక్తులకుతీర్థ ప్రసాద వినియోగం గావించిరి.ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటలకు శ్రీప్రత్యంగిరాసహస్రనామార్చన నిర్వహించినైవేద్య హారతి ఇచ్చి ప్రసాద వినియోగం గావించిరి. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా లేట్ లింగాల వెంకట కృష్ణారెడ్డి కుమారులు,ఇ. మధుసూదన్ రెడ్డి,టీ.ఎస్.భరణి కుమార్,డాక్టర్ కే.చెంచులక్ష్మి,కందుకూరి యోక్షిత, కే.పద్మావతి,మస్తాన్ నాయుడు, వెంకటాద్రి నాయుడు,పి. ప్రతిభ, అతిరాల మోహన్,ఎం.సాయి దేవాన్స్,ఎన్ .జై శేఖర్ వర్మ, ధర్మినేని జగదీష్ ప్రసాద్,రోషిణి,బి.చందన నాగార్జున, టి. సుబ్రహ్మణ్యం రెడ్డి,కారుణ్య మూర్తి వ్యవహరించిరి.వీరికి ఆలయ కార్య నిర్వాహకులు పూజారి శివశంకర ప్రసాద్,వడ్డీ కాసుల రామ్మూర్తి నాయుడు తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.

## ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తుంటి సుధాయదవ్

### సుధా యాదవ్ కు అభినందనలు వెల్లువ



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర కార్య దర్శిగా తుంటి సుధాయదవ్ ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుర్రా శ్రీనివాస్ యాదవ్ తెలిపారు ఆ నియామక పత్రం ను



గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయన అందజేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ వేదికగా జరిగిన మీడియా సమావేశంలో కుర్రా శ్రీనివాస యాదవ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో యావధవుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడవేు కాక రావాల్సిన పథకాలు బినామీ పేర్లతో పక్క దారి పట్టిస్తున్నారు అన్నారు.రాష్ట్ర బడ్జెట్ 2 లక్షల కోట్లు ఉంటే జనాభా దామాషా ప్రకారం 6 వేల కోట్లు యాదవులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం యాదవ్ సంఘ రాష్ట్ర కార్యదర్శి నియమితులైన తుంటి సుధాయాదవ్ మాట్లాడుతూ తనను నమ్మి రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించిన కుర్రా శ్రీనివాస యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.యాదవుల సమస్యల పరిష్కార దిశగా తన అడుగులు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చిన్ని యాదవ్ సురేష్ యాదవ్ శీను యాదవ్ కృష్ణ యాదవ్ హరి యాదవ్ సునీల్ యాదవ్ ఇతర యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పది పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలి

### పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నా....

### సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోండి



జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు: మార్చి 16వ తేదీన జిల్లాలో నిర్వహించే ౹ూజ పరీక్షలు నందు అన్ని శాఖలు సమన్వయం తో పని చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం సమయంలో కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మార్చి నెల 16వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు ౹ూజ పరీక్ష ల నిర్వహణపై ముందస్తు ఏర్పాట్లు అమలులో భాగంగా సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, డీఈఓ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలలో ఉంటుందని తెలిపారు

## శ్రీకృష్ణదేవరాయలు జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### జాతీయ కాపు సంఘం ప్రధాన కార్యదర్శి గోపి రాయల్



ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం

శ్రీకృష్ణదేవరాయల జయంతిని వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జాతీయ కాప సంఘం ప్రచార కార్యదర్శి గోపిరాయిల్ అన్నారు



గురువారం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ అన్వర్ భాషను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజ కాపు కులాల ఆరాధ్య దైవం శ్రీకృష్ణదేవరాయలను కొనియాడారు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన ప్రాచీన రాజుల జాబితాలో శ్రీకృష్ణదేవరాయల పేరు చేర్చికపోవడం బాధాకరమన్నారు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లు జోక్యం చేసుకొని శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి జయంతులను అధికారికంగా నిర్వహించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు జెడ్ జగన్ చిరంజీవి రాయులు ఈశ్వరరాయ్నరేంద్ర రాయలు ధనంజయలు రాయల్ తదితరులు పాల్గొన్నారు

# దద్దనాల బండ పై కళ్ళం ధ్వంసంపైనే మా ఫిర్యాదు ,,

### గుణసుందరి తహసిల్దార్ చేసిన ఫిర్యాదుకు మాకు సంబంధం లేదు...

### ఉప్పుల వంక గ్రామస్తులు చిన్నమ్మ రెడ్డి, వెంకట రెడ్డ , ఇరగము రెడ్డి ...

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

అనుపల్లి పంచాయతీ ఉప్పుల వంక సమీపంలోని దత్తనాలబండ పై ప్రభుత్వం వాటర్షెడ్ పథకంలో నిర్మించిన కళ్లం ధ్వంసం చేసిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారెడ్డి పైనే గుజాతి చేసామన్నారు వ్యక్తిగత కంచలతో తాసిల్దారు మధుసూదన్ రావుకు చేసిన ఫిర్యాదుకు మాకు ఎటు




వంటి సంబంధం లేదని చిన్నమరెడ్డి లు అన్నారు గురువారం రెవెన్యూకార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ అన్వర్ భాషకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ చేసిన నరసింహ రెడ్డి పై ఫిర్యాదు చేయాలని గ్రామంలో మాకు చెప్పి తన బొలెరో వాహనంలో తీసుకువచ్చిందని అన్నారు ఆమె మాటలు నమ్మి మోసపోయి అర్జీలో సంతకం చేసామని ఆవేదన వ్యక్తం చేశారు గుణసుందరి తాసిల్దార్ కి ఇచ్చిన ఫిర్యాదుకు మాకు ఎటువంటి సంబంధం లేదని కుండలు బద్దలు కొట్టారు కళ్ళం ను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బి, బాలచంద్రా రెడ్డి, వై నారాయణరెడ్డి, కె మంగా రెడ్డి, కె, రాజారెడ్డి, వై, వెంకట రెడ్డి, కృష్ణారెడ్డి, వై, బాలచంద్రారెడ్డి, అంకిరెడ్డి, జయంత్ రెడ్డి, జేజిరెడ్డి, ఇరగమ రెడ్డి, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల భద్రతపై సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది తమ తమ పరిధిలోని పాఠశాలలు మరియు కళాశాలలను



సందర్శించి విద్యార్థులకు చైతన్య కార్యక్రమాలను మహిళా శక్తి టీమ్ సభ్యులు బాలికల కోసం ప్రత్యేకంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు మరియు బాలలపై జరిగే నేరాలు, మత్తు పదార్థాలు, గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్స్ ఫ్రమ్ సెక్సువల్ ఎఫెక్షన్ యాక్ట్ (పోక్సో చట్టం) నిబంధనలు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ అంశాలు, శక్తి యాప్ వినియోగం మరియు దాని ప్రయోజనాలు, అత్యవసర సేవల కోసం డయల్ 112 వినియోగ విధానం, మహిళల రక్షణకు సంబంధించిన వివిధ చట్టాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వేధింపులు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే శక్తి యాప్ ద్వారా లేదా 112కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి, స్వీయ రక్షణ భావనను బలపరచడం, భద్రతా పరిరక్షణపై నమ్మకం పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

## బాల బాలికల రక్షణ కొరకు అవగాహన కార్యక్రమం



మచిలీపట్నం:

శక్తి టీం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టం, మత్తు పదార్థాల నివారణ, ర్యాగింగ్, సోషల్ మీడియా నేరాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్ సుశీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుశీల మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాలను అలవాటు చేసి వారిని మానవ అక్రమ రవాణా చేస్తున్నారని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయకూడదు అని, ఫోక్సో చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని, అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన హెల్ప్లైన్ నంబర్లు 112, 181, 1098, 1930 తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి రాబోవు పబ్లిక్ ఎగ్జామ్స్ ను ఏ విధంగా రాయాలి అని అవగాహన కల్పిస్తూ, ఉన్నత చదువుల కొరకు కళాశాలకు వెళ్ళినప్పుడు అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తూ అక్కడ ఏదైనా ఇబ్బంది కలిగితే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్లు ద్వారా పోలీసులకు సమాచారం తెలియజేయాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్

### జాతి అన్యాయ సామాజిక సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా మార్చి 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ బడనున్నట్లు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (జాతీయ న్యాయసేవాధికార సంస్థ) చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్లో రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు తదితర అంశాలకు సంబంధించిన వివాదాలను వేగవంతంగా, సఖ్యతా పూర్వకంగా పరిష్కరించు కోవచ్చునని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, పెండింగ్లో ఉన్న కేసులను రాజీ ద్వారా ముగించు కోవాలని ఆమె సూచించారు.

## కల్తీ పాల, కలుషిత జలాల సమస్యపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం చంద్రబాబు సమీక్ష

### జిల్లా యంత్రాంగానికి సీఎం స్పష్టమైన దిశా నిర్దేశం...



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎస్పీ డి నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్ ఎం సి, పశు సంవర్ధక శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం అమరావతి నుంచి తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ప్రజా ప్రతినిధులతో కల్తీ పాలు, కలుషిత జలాల పరిస్థితిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్షేత్ర స్థాయిలో ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించండం జరిగింది. జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తత కలిగి ఉండాలని పేర్కొన్నారు. సమస్యలను మూలం నుండే గుర్తించి, ఎటువంటి ఉదాసీనతకు తావు లేకుండా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అందుకు అనుసరించి క్రియాశీలంగా వ్యవహరించాల్సి ఉందన్నారు.డేటా విశ్లేషణ కు సంబంధించిన సేకరించిన సమాచారం సరైన విధంగా విశ్లేషించి, సమస్య పరిష్కార మార్గాలను రూపొందించాలన్నారు. సిద్ధాంతాత్మకంగా కాకుండా ఆచరణ సాధ్యం అయ్యే విధంగా ఫలితాల మీద దృష్టి పెట్టాలన్నారు. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలనీ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆడిట్ ఫలితాలు, ల్యాబ్ రిపోర్టులు క్షేత్ర స్థాయి పరిశీలనలతో సమ్మిళితం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే విధంగా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని, ఆమేరకు స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండేలా, నిరంతర పర్యవేక్షణ చెయ్యడం ముఖ్యం అన్నారు. శనివారం మరో సారి సమీక్ష నిర్వహించండం జరుగుతుందనీ పేర్కొన్నారు.

## స్విమ్స్ 33వ వార్షికోత్సవంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) 33వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్



ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి .పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి .మాట్లాడుతూ: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో స్విమ్స్ సంస్థ గత మూడు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలను కొనియాడారు. స్విమ్స్ కేవలం ఒక ఆసుపత్రి మాత్రమే కాదు, వేలాది మంది పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న ఆశాజ్యోతి అని అన్నారు. రాయలసీమ ప్రాంతంలోనే కాకుండా, పొరుగు రాష్ట్రాల ప్రజలకు కూడా స్విమ్స్ ఒక నమ్మకమైన వైద్య దేవాలయంగా మారిందని ఆయన పేర్కొన్నారు. సీనియర్ వైద్యుల సలహా మేరకు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యం కోసం వచ్చిన వారికి అత్యుత్తమ వైద్య సేవలను అందించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన సూచించారు. వచ్చే ఏప్రిల్ నుండి తిరుపతి బస్ స్టాండ్ మరియు రైల్వే స్టేషన్ దగ్గర నుండి స్విమ్స్ కు వచ్చే వారికోసం ప్రత్యేకమైన వాహన సదుపాయాన్ని తుడా తరుపున ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదేవిధంగా డాలర్స్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు పునర్జన్మ ప్రసాదిస్తున్న వైద్యులను, నర్సింగ్ సిబ్బందిని మరియు పారామెడికల్ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తోందని, స్విమ్స్ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో మరిన్ని అత్యాధునిక వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా స్విమ్స్ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన గుర్తుచేశారు. వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి డాలర్స్ దివాకర్ రెడ్డి. చేతుల మీదుగా అవార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని స్విమ్స్ సిబ్బంది, అధికారులు దుస్సలావతో సత్కరించి, స్వామివారి ప్రతిమని బహుకరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం జేఈఓ, బోర్డు సభ్యులు,స్విమ్స్ డైరెక్టర్, డీన్, ఇతర ఉన్నతాధికారులు వైద్యులు మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాకుంభాభిషేకానికి కంచి పీఠాధిపతులకు ఆహ్వానం



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో త్వరలో నిర్వహించ తలపెట్టిన అత్యంత పవిత్రమైన 'మహాకుంభాభిషేక' మహోత్సవానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమానికి కంచి కామకోటి పీఠాధిపతులను ఆహ్వానించేందుకు దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి (జు.రా) వి.కె. సీనా నాయక్ నేడు కంచి పుణ్యక్షేత్రానికి వెళ్లారు.ఈ సందర్భంగా కంచి మహాస్వామి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారిని మర్యాదపూర్వకంగా కలిసి, పాదాభివందనం చేసి మహాకుంభాభిషేక ఆహ్వాన పత్రికను అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో జరగనున్న ఈ మహాక్రతువుకు విచ్చేసి భక్తులను అనుగ్రహించాలని వారు మహాస్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మర్యాదలతో మహాస్వామి వారికి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేయడం జరిగింది.మహాకుంభాభిషేకం ద్వారా ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభ వెల్లివిరియనుందని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పీఠాధిపతులు, ఆధ్యాత్మిక వేత్తలను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు ఆలయ అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## నాయుడుపేట పరిధిలోని వ్యాపారులకు మున్సిపల్ కమిషనర్ వార్నింగ్



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు నియోజకవర్గంలోని నాయుడుపేట పరిధిలోని వ్యాపారులంతా 28వ తేదీ లోపు ట్రేడ్ లైసెన్సు ఫీజు ఎటువంటి పెనాల్టీ లేకుండా చెల్లించాలని కమిషనర్ షేక్ ఫజులుల్లా స్పష్టం చేశారు. మార్చి 31 తేదీ లోపు చెల్లిస్తే 25 శాతం పెనాల్టీ ఆ తరువాత 50% పెనాల్టీ విధించబడుతుందన్నారు లేబర్ లైసెన్స్ ఉన్న ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి అని అధికారులు హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే నోటీసులు జారీ చేసి కోర్టులో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా వ్యాపారులు చెత్తను రోడ్లపై ఇష్టానుసారంగా వేయకుండా డబ్బాల ద్వారా ఇవ్వాలని సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని తగ్గించాలని సూచనలు ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతో పాటు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

# శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి -మాక్ కోర్టు నిర్వహణ అద్భుతం

## -టెక్ ఎక్స్ ఫో- 2026 ప్రారంభంలో న్యాయమూర్తులు కంపల్లె శైలజ, వెంకటేశ్వర్లు నాయక్

ప్రజాభూమి, హిందూపురం టౌన్






విద్యార్థులు శాస్త్ర, సాంకేతికతను పెంపొందించుకొని గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా అదనపు న్యాయమూర్తి కంపల్లె శైలజ, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ విద్యార్థులకు సూచించారు. గురువారం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులుతో కలిసి న్యాయమూర్తుల ప్రారంభించారు. విద్యార్థులు నిర్వహించిన మాక్ కోర్టు నిర్వహణను న్యాయమూర్తులు చూసి విద్యార్థులను ప్రశంసించారు. విద్యార్థి దశలోనే కోర్టుపై అవగాహన పెంచడం చాలా సంతోషంగా ఉందని, మరింత అవగాహన పెంచుకోవడానికి స్థానికంగా ఉన్న కోర్టును సందర్శించడానికి అవకాశం ఇస్తామన్నారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రయోగ నమూనాలను న్యాయమూర్తులు పరిశీలన చేసి, అవి పని చేసే విధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తులు మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతలను విద్యా వ్యవస్థ లో అనుసంధానం చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తు ఉద్యోగావకాశాలు, పరిశోధనలు, అవిష్కరణలు అన్ని సాంకేతిక ఆధారితంగానే రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు బాల్యంలోనే శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించుకుంటే, వారి ఆలోచనా శక్తి, సమస్యల పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మకత మరింత అభివృద్ధి చెందుతాయి. ఏఐ, రోబోటిక్స్, కోడింగ్ వంటి అంశాలపై ప్రాథమిక అవగాహన కలిగిం చడం ద్వారా వారు భవిష్యత్తులో ఉన్నత విద్యలో, పరిశోధన రంగాల్లో మెరుగైన అవకాశాలను సొంతం చేసుకోగలరని అభిప్రాయపడ్డారు. అలాగే పాఠశాల స్థాయిలోనే సైన్స్ ప్రదర్శనలు, టెక్ ఎక్స్ పోలు, ప్రయోగాత్మక బోధన విధానాలు అమలు చేయడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించవచ్చని సూచించారు. సరైన మార్గదర్శకత్వం, సాంకేతిక వనరులు అందుబాటులో ఉంటే, నేటి విద్యార్థులే రేపటి గొప్ప శాస్త్రవేత్తలు, అవిష్కర్తలు అవుతారని పేర్కొన్నారు. వీటితో పాటు విద్యార్థులు నిర్వహించిన మాక్ కోర్టు చాలా అద్భుతంగా ఉందన్నారు. నిజ జీవితంలో విద్యార్థులు ఎప్పుడు కోర్టులను చూడకుండానే కేవలం సినిమాల్లోనే కోర్టులను చూసి సివిల్ కేసులను న్యాయవాదులు వాదించడం, న్యాయమూర్తి తీర్పు చెప్పడం, ఐపిఎస్ అధికారి హటరీదాలో ఉన్న విద్యార్థి అవిల్ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించడం అద్భుతంగా ఉందని అభిప్రాయపడ్డారు. పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు రూపొందించిన ప్రతి నమూనా వారి మేధస్సుకు ప్రతిబింబమని,ముఖ్యంగా కలామ్ విజన్, స్పేస్ రీసెర్చ్ స్టేషన్, అక్వా వరల్డ్, బ్లూమ్ ఫీస్టా, అర్ట్ అఫ్ వీవింగ్, సీజన్స్, హ్యాండ్ మేడ్ హెవెన్, రోబో, గెలాక్సీ, ఎకోవిల్లా, ట్రైబల్ ఫారెస్ట్, హైటెక్ ఎ హోటో స్టూడియో, సింద్రెల్లా డిస్నీ, ట్రాన్స్ పో మోడ్స్, కమ్యూనికేషన్ వింగ్స్- వైఫై, యూనిటీ ఇన్ డైవర్సిటీ, ఫెస్టివల్స్ ఫెస్టో, టిన్ని టా య్స్ అండ్ డిస్కవరీస్, మా పల్లె సీమ వంటి అంశాలకు సంబంధించిన నమూనాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నట్లు వివరించారు . రాష్ట్ర ప్రభుత్వం ఏఐ విజ్ఞానాన్ని విద్యా పాఠ్యాంశాలలో భాగం చేయాలన్న అలోచనలను దృష్టిలో ఉంచుకుని, ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించినట్లు వెల్లడించారు. ఈ ప్రదర్శనను తిలకించడానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.ఎస్. నందకుమార్, అకడమిక్ డైరెక్టర్లు స్మిత, నందిత, హెచ్.ఎమ్. గాయత్రి, ఏఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏ.హెచ్.ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు

## -పట్టణంలో పోలీస్ 30 యాక్ట్ అమలు - -జిల్లా అదనపు ఎస్పీ అంకితా సురానా

ప్రజాభూమి, హిందూపురం టౌన్





శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు ఎస్పీ అంకితా సురానా పేర్కొన్నారు. ఇటీవల పట్టణంలో శివాజీ విగ్రహ స్థాపన సందర్భంగా జరిగిన శోభాయాత్ర సమయంలో తీసిన ఫోటోలను ఉపయోగించి ఏఐ సహాయంతో ఓ వర్గం మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎడిట్ చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేశారు. దీంతో కొంత మంది యువకుల మధ్య తీవ్ర అలజడి రేగింది. దీంతో పెద్ద ఎత్తున యువకులు బుధవారం రాత్రి వన్ టౌన్ స్టేషన్ వద్దకు చేరుకొని సామాజిక మాధ్యమాల్లో ఏఐ సహాయంతో ఎడిట్ చేసి పోస్ట్ చేసిన ఫోటోలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు పెట్టిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని పట్టుబడ్డారు. ఆ సమయంలో పోలీసులు ఉదయం చర్చించి, అభ్యంతర పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి పంపారు. అయితే గురువారం యువకులు పెద్ద ఎత్తున స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పట్టణంలో గతంలో జరిగిన పరిమాణాల నేపథ్యంలో డి.ఎస్.పి కెవి మహేష్ పట్టణంలో పోలీస్ 30 యాక్ట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. సామాజిక మాధ్యమాల్లో ఏఐ క్రియేషన్ తో వీడియోలు పోస్ట్ చేసి ఓ సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టారంటూ ఫిర్యాదు అందిందని, పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా సుమారు 200 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా అదనపు ఎస్పీ అంకిత సురానా వన్ టౌన్ స్టేషన్ చేరుకొని పోలీస్ అధికారులతో ఈ విషయంపై సమీక్షించారు. అనంతరం ఇరువర్గాల మత పెద్దలతో సమావేశాన్ని నిర్వహించి, ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన చర్యలు చేపట్టారు. దీంతోపాటు ఇరువర్గాల మత పెద్దలతో అన్ని వర్గాల వారు సంయమనం పాటించాలని, అభ్యంతర పోస్టులు పెట్టిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటారని వీడియో రూపంలో సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేయించారు. దీంతోపాటు అందరిని అదనపు ఎస్ పి అంకిత సురానా రాజీ చేయించారు. అనంతరం అదనపు ఎస్ పి, డి.ఎస్.పి మహేష్ లు మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువకులు ఏఐ క్రియేషన్ వీడియోలు, వివాదాస్పద పోస్టులు చేయడం వల్ల తమ భవిష్యత్తు ప్రమాదంలో పడేయకూడదన్నారు. సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, శాంతి భద్రతలకు బంధం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనార్ధన్ తో పాటు ఇతర పోలీసు అధికారులు మత పెద్దలు పాల్గొన్నారు.

**పట్టణంలో డ్రోన్ ద్వారా నిఘా** :పట్టణంలో చోటు చేసుకున్న సంఘటనల నేపథ్యంలో జిల్లా ఎస్.పి. సూచనల మేరకు పట్టణ సిఐలు డ్రోన్ ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. భద్రత చర్యలను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు శాఖ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు డి.ఎస్.పి మహేష్ వివరించారు. పట్టణంలో ఆయా ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తుల సంచారం అక్రమ కార్యకలాపాలు ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ డ్రోన్ ద్వారా ఆయా ప్రాంతాలలో భౌగోళిక పరిస్థితులు అనుమానాస్పదంగా కనిపించే చలనాలను రికార్డు చేసినట్లు వివరించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలో తరచుగా డ్రోన్ సహాయంతో నిఘా ఏర్పాటు చేయడంతో నేర కార్యకలాపాలను అరికట్టడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు కూడా బాధ్యతగా ఆయా ప్రాంతాలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డి.ఎస్.పి కోరారు.

# నేటి నుంచి శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాలు



కదిరి (అనంతభూమి)

నవనారసింహ క్షేత్రాలాలో ఒకటై ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన కదిరి పట్టణం మరోసారి భక్తి సంబరంలో కళకళలాడబో తోంది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఆలయ ప్రాంగణం ఉత్సవాలకు ముస్తాబయింది. కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారు స్వయంభూ రూపంలో వెలసినట్లు పురాణాలు చెబుతాయి. ఈ దేవాలయం దక్షిణ భారతదేశంలో ప్రముఖ నారసింహ క్షేత్రంగా ఖ్యాతి గాంచింది. స్వామివారు ప్రహ్లాదసమేతంగా శాంతమూర్తిగా దర్శనమిస్తూ, భక్తుల కష్టాలను నివారిస్తారనే విశ్వాసం ఉంది. ఆలయ నిర్మాణ శైలి, గర్భగుడి వైభవం, శిల్పకళా నైపుణ్యం ప్రత్యేక ఆకర్షణ. ఖాద్రీశుడి ఉత్సవాలు జరిగే వివరాలు.. శుక్రవారం అంకురార్పణ, శనివారం కళ్యాణోత్సవం,ఆదివారం హంస వాహనం, సోమవారం సింహ వాహనం, మంగళవారం హనుమంత వాహనం,బుధవారం బ్రహ్మగరుడ సేవ, గురువారం శేష వాహనం, శుక్రవారం సూర్య చంద్ర వాహనాలు, శనివారం మోహిని ఉత్సవం, ఆదివారం ప్రజాగరుడ సేవ, సోమవారం గజ వాహనం,మంగళవారం బ్రహ్మ రథోత్సవం, బుధవారం అలుకోత్సవం, గురువారం తీర్థవాది, పుష్ప యాగోస్తవంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాలు అంకురార్పణ కార్యక్రమంతో ప్రారంభమవుతాయి. రోజువారీ వాహన సేవలు, కళ్యాణోత్సవం, గరుడసేవ, రథోత్సవం వంటి మహోత్సవాలు వైభవంగా నిర్వహించబడతాయి. ఉత్సవాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలివస్తారు. ప్రత్యేక దర్శనాలు, అన్నప్రసాదం, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతాయి. ఆలయ వీధులు భజనలతో, మంగళవాయిద్యాలతో మార్మోగుతాయి. నరసింహ స్వామివారు ధర్మరక్షకుడు. ఉత్సవాల ద్వారా భక్తులకు ధైర్యం, భక్తి, విశ్వాసం పెంపొందిస్తారణి పెద్దలు చెబుతుంటారు. నేటి నుంచి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని ఖాద్రి ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన విద్యార్థి సంఘ అధ్యక్షుడు

ప్రజాభూమి,పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల రెండు రోజుల పర్యటనలో భాగం గా జగన్ క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ని, వైకాపా నియో జకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షుడు పోరెడ్డి జస్వంత్ రెడ్డి, (నాని) మహేంద్ర లు కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జరిగే అన్యాయాలపై పోరాటం చేయాలన్నారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారికి తెలిపారు.

# సంజీవని ప్రాజెక్ట్ సమర్థవంతంగా అమలు చేయాలి -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:



సంజీవని ప్రాజెక్ట్ సమర్థవంతంగా అమలు చేయాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, గురువారం స్థానిక కలెక్టరేట్లోనే సమావేశ మందిరంలో పలమనేరు నియోజకవర్గానికి చెందిన డాక్టర్లతో నాల్గవ సమావేశం నిర్వహించి, డిజిటల్ నర్స్ సెంటర్ మరియు "సంజీవిని" ప్రాజెక్ట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంజీవిని సెంటర్ ద్వారా ఓపీ సేవలు, ఇంటి వద్ద నుంచే నియామక సేవలు (హోమ్ అపాయింట్మెంట్ సర్వీసులు), అలాగే రిఫరల్ సేవలు అందించబడతాయని పేర్కొన్నారు. ఈ సేవలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ వీటిని వినియోగించుకునేలా చూడాలని సూచించారు. అలాగే వైద్య సేవల నాణ్యత మెరుగుపరచడానికి "టైమింగ్ ఫాలోఅప్" తప్పనిసరిగా చేయాలనిలి తెలిపారు. ౹ాజజ తో సమన్వయం చేసుకుని అన్ని లాగిన్లను విశ్లేషిస్తూ రెగ్యులర్ మానిటరింగ్ నిర్వహించాలని ఆదేశించారు. రోగుల ఫాలో-అప్ కార్యక్రమంలో భాగంగా ప్రతి డాక్టర్ సరైన మరియు పూర్తి డేటాను అన్ని లాగిన్లలో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ డేటా భవిష్యత్తులో వ్యాధుల విశ్లేషణకు, ఆయా ప్రాంతాల్లో వ్యాధి తీవ్రత అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే హాట్ స్పాట్స్ గుర్తించడంలో కూడా ఇది ఎంతో కీలకమని చెప్పారు. మంచి డాక్టర్లుగా ఫాలో-అప్ ప్రోగ్రామ్ను సమర్థవంతంగా అమలు చేసి, భవిష్యత్ వైద్యులకు కూడా ఉపయోగపడే విధంగా డేటాను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.టి. సుధారాణి, డాక్టర్ వెంకటప్రసాద్,డాక్టర్ ప్రవీణ, కోఆర్డినేటర్ ప్రసాద్ మరియు వివిధ పీహెచ్సీ డాక్టర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల డిమాండ్లు సహేతుకం

## కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ ఎన్.డా.తులసి రెడ్డి



ప్రజాభూమి, కడప సిటీ:

అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల డిమాండ్లు సమంజసమని, వాటిని ఆలస్యం చేయకుండా ప్రభుత్వం పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డా.నరెడ్డి తులసి రెడ్డి కోరారు. గురువారం వేంపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థను 1975 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించారని గుర్తుచేశారు. పిల్లల పోషకాహారం, శిశు మరణాల నివారణ, పాఠశాల పూర్వ విద్య, గర్భిణీలు--బాలింతల ఆరోగ్య సంరక్షణ వంటి కీలక సేవలను అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్నారని తెలిపారు. దశాబ్దాలుగా సేవలందిస్తున్న వారికి తగిన వేతనం లేకపోవడం అన్యాయమన్నారు. ప్రస్తుతం వర్కర్లకు రూ.11,500, హెల్పర్లకు రూ.7,000 మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని, ఖాళీగా ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 23 నుంచి చేపట్టిన రిలే దీక్షలకు, మార్చి 2న విజయవాడలో జరిగే మహాధర్నాకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతుందని తులసి రెడ్డి వెల్లడించారు. అంగన్వాడీ సిబ్బంది బహుముఖ సేవలు అందిస్తున్నప్పటికీ వారి జీవన పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్ గౌడ్, మల్లెం విజయ్ భాస్కర్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 6న 'ఛలో విజయవాడ'ను జయప్రదం చేయండి



సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ పిలుపు

ప్రజాభూమి, సిద్ధవటం: సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ మార్చి 6వ తేదీన నిర్వహించనున్న 'ఛలో విజయవాడ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం సిద్ధవటం మండల వనరుల కేంద్రం (యం.ఆర్.సి)లో ఎంఈఓలు నాగరత్నమ్మ, అరుణలకు ఆయనతో పాటు ఎంఆర్సి సిబ్బంది, పార్ట్ టైం ఉద్యోగులు కలిసి నిరసన నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస కాలపరిమితి వేతనం (యం.టి.యస్) అమలు చేయడం. ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచడం. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడం. ఉద్యోగ భద్రత కల్పించి, సర్వీసును క్రమబద్ధీకరించడం లాంటి తమ సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో నిర్వహించే ఈ భారీ బహిరంగ నిరసన కార్యక్రమానికి సమగ్ర శిక్షలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది, పార్ట్ టైం ఇన్ స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు

## ప్రత్యేక అలంకారంలో సాయినాథుడు



ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా కు విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినా ధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషే కం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. అనంతరంస్వామివారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# శాస్త్రోక్తంగా నందీశ్వరాలయ నూతన విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ కుంభాభిషేకం



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని నందివల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నందీశ్వరాలయ నూతన విగ్రహ ప్రతిష్ఠ (శ్రీ పార్వతీ దేవి సమేత మహా నందీశ్వర స్వామి వారి), కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించామని ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రతిష్టాచార్యులు కనుమళ్ళ సత్యనారాయణ శర్మ నేతృత్వంలో గణపతి పూజ, యాగశాల ప్రవేశం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ప్రతిష్టాచార్యులు సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ గురువారం (4వ రోజు) కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారి స్వహస్తములతో శ్రీ విజయ గణపతి, సుబ్రమణ్య స్వామి, కాలభైరవ, నవగ్రహ, శ్రీ నందీశ్వర మరియు ధ్వజ సాహిత శ్రీ పార్వతీ దేవి సమేత మహా నందీశ్వర స్వామివార్ల నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవ పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణతో శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్
శుక్రవారం, ఫిబ్రవరి 27, 2026




# "స్వర్గపురి " లో పార్థివ దేహ విశ్రమాలయ ప్రారంభం

**మరణానంతరం కూడా సౌకర్యాల కల్పన అభినందనీయం**

**కాటం వెంకట్రావు రీజినల్ హెడ్, యూనియన్ బ్యాంక్**


ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

మనిషి మరణానంతరం కూడా సకల సౌకర్యాలతో పార్థివ దేహానికి కుటుంబ సభ్యులు అంతిమ సంస్కారాలు ప్రశాంతంగా నిర్వహించుకొందుకు వీలుగా, నిర్వాహకులు "స్వర్గపురి" లో ఏర్పాట్లు చేయడం అభినందనీయమని యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ కాటం వెంకట్రావు అన్నారు. మూడు స్తంభాల సెంటర్ సమీపంలో శ్రీ అన్నపూర్ణా సహిత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం నందు గురువారం పార్థివ దేహ విశ్రమాలయప్రారంభోత్సవాన్ని యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ కాటం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ స్వర్గపురి నిర్మిత పార్థివ దేహ విశ్రమాలయం సమాజమునకు ఎంతో ఉపయోగకరం గా ఉంటుందన్నారు. బయటి ఊరి నుండి వచ్చి వెంటనే మరణానంతర విధులు, కార్యక్రమాలు నిర్వహించ లేని వారు, అద్దె గృహాలలో నివసించు వారికి, ఇతర దేశములలో నివసించు పిల్లల రాక కోసం వేచి చూడ వలసిన వారికి, పార్థివ దేహ విశ్రమాలయం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. నగరంలో ఇలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేసిన దాతలను అభినందిస్తూ తమ యూనియన్ బ్యాంకు నుండి విశ్రమాలయానికి ఏసీ నిమిత్తం 75 వేల రూపాయలు మంజూరు చేస్తున్నామన్నారు.

ముఖ్యంగా మరణానంతర విధులు కూడా నిర్వహించుటకు కావలసిన సౌకర్యాలు, సదుపాయములతో, కుల మత రహితముగా జరుపు కొనుటకు, ఏర్పాట్లు కలిగి ఉండడం అభినందనీయమన్నారు. నూతన నిర్మిత నిర్మాణ మును తన చేతుల మీదుగా నిర్వహించడం తాను పూర్వ జన్మలో చేసుకున్న పుణ్యఫలం అన్నారు. దాతల దాతృత్వంతో ఈ స్వర్గపురిని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దినందుకు ఈ సంద ర్భంగా నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమములో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసిస్టెంట్ రీజియనల్ హెడ్ ఉమా రామ లింగా రెడ్డి, కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజర్ రామ్ చరణ్ తేజ, గది నిర్మాణ సహకారం అందించిన దాతలు, గుడివాడ సోమేశ్వర రావు, శిర్వి సెట్టి భాస్కర్ లు, ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు దోరడ్ల హేమ ప్రకాష్, కార్యదర్శి గుడివాడ మెహెర్ ప్రసాద్, కోశాధికారి ఉడత్తు దుర్గా ప్రసాదరావు, , ఉప కార్యదర్శి వాకమల్లు శ్రీనివాస రావు, కమి టీ సభ్యులు అన్నం రామకృష్ణ బాబు రావు, కొప్పర్తి రవి శంకర్, పాలకుర్తి శరత్ కుమార్ తదిత రులు గౌరవ ఆహ్వానితులు రాళ్ళబండి రాజారం, కేఆర్ కేఎం మాస్టారు, లంక గంగాధర్, గుడివా డ రవికుమార్, ఉదయగిరి సతీష్, పాలకుర్తి గిరి, తమ్మన నారాయణ రావు, ఊర రామాంజనేయులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలకు కృష్ణాజిల్లా యంత్రాంగం రెడీ

**- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**




ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

వచ్చే మే నెల 3 వ తేదీన జరగనున్న నీట్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉన్నతాధికారులకు తెలిపారు. గురువారం మధ్యాహ్నం న్యూఢిల్లీ నుండి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ రాజేష్ లఖన్ నీట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ కళాశాల విద్య కమిషనర్ భరత్ గుప్తా తో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో రెండు కేంద్రాలలో నీట్ పరీక్షలు నిర్వహించనున్నామని అందులో కేంద్రీయ విద్యాలయం, కృష్ణ విశ్వవిద్యాలయం ఉన్నాయన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నుంచి కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్, నీట్ పరీక్షల నిర్వహణ సమన్వయకర్త మొహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్, పరీక్ష కేంద్రం పర్యవేక్షకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

# సీజేఐ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**- ప్రతిష్టాత్మక మీడియేషన్ సింపోజియంకు వేదికగా విజయవాడ**



**- కార్యక్రమం విజయవంతానికి సమష్టిగా కృషిచేద్దాం**

**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ రాష్ట్ర పర్యటనలో భాగంగా మార్చి 1వ తేదీన విజయవాడలో పర్యటించనున్న నేపథ్యంలో కార్యక్రమం విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని.. సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సీజేఐ పర్యటన నేపథ్యంలో గురువారం న్యాయశాఖతో పాటు ప్రోటోకాల్, పోలీస్, రెవెన్యూ తదితర సమన్వయ శాఖల అధికారులతో వర్చువల్ గా జరిగిన సన్నద్ధత సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దక్షిణ భారత్‌లోనే తొలిసారిగా అత్యంత ప్రతిష్టాత్మకంగా మీడియేషన్ (మధ్యవర్తిత్వం)పై జరగనున్న సింపోజియంకు విజయవాడ వేదిక కానుందని.. ఈ కార్యక్రమంలో గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు న్యాయమూర్తులతో పాటు అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని వివరించారు. పర్యటన నేపథ్యంలో అతిథులకు అవసరమైన వసతితో పాటు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, పటిష్ట భద్రతపైనా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం జరగనున్న ఆంత్రా లక్ష్ కన్వెన్షన్ సెంటర్ వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయడంలో అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కార్యక్రమంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయడంలో సమన్వయ శాఖల అధికారులు భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

# దార్శనికతకు అనుగుణంగా ఎన్‌హెచ్-65 విస్తరణ

**- భవిష్యత్తు అవసరాల మేరకు రహదారి అభివృద్ధి**
**- విజయవాడ నగర రద్దీకి అనుగుణంగా పై వంతెనలు**
**- నవ్య రాజధానికి అనుసంధానంగా ఎన్‌హెచ్ నెట్‌వర్క్**
**- ఎన్‌హెచ్ ప్రాజెక్టులపై భాగస్వాముల సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రాష్ట్ర నవ్య రాజధాని అమరావతి, విజయవాడ నగర భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని జాతీయ రహదారుల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం ముఖ్యమని.. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్-65 విస్తరణ ఉండాలని కోరుకుంటున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాతీయ రహదారి ప్రాజెక్టులపై భాగస్వాముల (స్టేక్‌హోల్డర్స్) సమావేశం జరిగింది. జాతీయ రహదారులు, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులు హాజరైన ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్‌తో పాటు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బోడె ప్రసాద్, వసంత వెంకట కృష్ణప్రసాద్, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, గద్దె రామ్మోహన్‌రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులు పాల్గొన్నారు. నేషనల్ హైవే-65 ఆరు వరుసల విస్తరణకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు. విస్తృత ప్రజాప్రయోజనాలతో పాటు భవిష్యత్తు అవ సరాలకు అనుగుణంగా విస్తరణ పనులు చేపట్టాల్సి ఉందని గౌరవ ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. రైతుల ప్రయోజనాలకు ఇబ్బందిలేకుండా పనులు జరగాల్సి ఉందన్నారు. సమావేశం అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ రెండు రాష్ట్రాలకు సంబంధించిన జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులతో పాటు గౌరవ ప్రజాప్రతినిధులు కూడా సమావేశానికి హాజరై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం ఎన్‌హెచ్ 65 విస్తరణకు సంబంధించి కొంతవరకు డీపీఆర్ తయారైందని.. ఈ డీపీఆర్‌ను పరిశీలించిన మీదట ఎక్కువమంది రైతులు ఇబ్బందిపడే అవకాశ మున్నందున విస్తరణలో ప్రతిపాదించిన రెండు బైపాసులు (అంబారిపేట-ఐతవరం; కాచవరం-మూలపాడు-ఇబ్రహీంప ట్నం వెస్ట్) బదులు పాత రహదారినే పటిష్ట ప్రణాళికతో విస్తరణతో అభివృద్ధి చేయాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. సూర్యాపేట, నకిరేకల్ తరహాలో ఎక్కడైనా ఊర్ల గుండా వెళితే ఆయా ప్రాంతాల్లో పై వంతెనలు వేస్తూ పనులు పూర్తిచేయాల్సి ఉందన్నారు. విజయవాడ నగరంలో కనకదుర్గమ్మ వారి ఫ్లై ఓవర్ నుంచి బెంజ్ సర్కిల్ వరకు అదేవిధంగా బెంజ్ సర్కిల్ నుంచి గంగూరు వరకు ఆరు వరుసల ఫ్లై ఓవర్లు వేయాల్సి ఉందన్నారు. నగరంలోని అమెరికన్ హాస్పిటల్, వైవీ రావు హాస్పిటల్ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న ఎన్‌హెచ్‌ను ఎంజీ రోడ్డుకు అనుసంధానించడం కూడా ముఖ్యమన్నారు. గొల్లపూడి-జక్కంపూడి కాలనీ వరకు ఉన్న హైవే రోడ్డుకు సంబంధించి 3.5 కి.మీ. మేర స్లిప్ రోడ్డు ఇవ్వమని కోరుతున్నామని.. దీనివల్ల ఎన్‌హెచ్ 16, ఎన్‌హెచ్ 65, నాగపూర్ హైవేలకు అనుసంధానానికి దోహదం చేస్తుందని వివరించారు. ఎన్‌హెచ్ 65, ఎన్‌హెచ్ 16 కలిసే చోట ఒక క్లోవర్ లీఫ్ అవసరమని పేర్కొన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలతో నివేదికను గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, ఆర్ అండ్ బీ కార్యదర్శి, నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వివరించారు. రాబోయే కాలంలో చక్కటి జాతీయ రహదారుల నెట్వర్క్ ఉండేలా చొరవ చూపనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.సమావేశంలో ఎన్‌హెచ్ పీడీ (విజయవాడ) ఎం.విద్యాసాగర్, ఎన్‌హెచ్ పీడీ (హైదరాబాద్) సీహెచ్ శ్రీనివాసరావు, పీడీ (అమరావతి) టి.పార్వతీశం, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యోగ శిక్షణలో కృష్ణా జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

**జిల్లా కలెక్టర్ బాలాజీని స్ఫూర్తిగా తీసుకుందాం**

**జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్**

మచిలీపట్నం :జిల్లాలోని పాఠశాలల్లో నిర్వహిస్తున్న యోగ శిక్షగా తరగతులను రాష్ట్రంలో అగ్రభాగాన నిలిపేందు కు ఉపాధ్యాయులు, యోగ ఇన్స్ట్రక్టర్లు కు సహకరించాలని జిల్లా స్పోర్ట్స్ ఆఫీసరు ఝాన్నలక్ష్మి అన్నారు. బందరు మండలం పోతేపల్లి హై స్కూల్లో నిర్వహిస్తున్న ఉచిత యోగ శిక్షణా కార్యక్రమాలను ఝాని లక్ష్మి సందర్శించారు. యోగమాస్టర్ డా. మల్లికార్జునుడు విద్యార్థులతో సూర్యనమస్కారాలు చేయించారు.




విద్యార్థులతో వృక్షాసనం, మకరాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఝాన్సీ మాట్లాడుతూ, జిల్లాల 28 పాఠశాలల్లో ప్రతి గురువారం ఉచితంగా యోగ శిక్షణా తరగతులు నిర్వహిస్తూన్నామన్నారు.జిల్లాలో 32 పీఎం శ్రీ పాఠశాలలో ప్రతిరోజు యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిరోజు యోగా సాధన చేస్తూ ఉపాధ్యాయులకు ,యోగ ఇన్స్ట్రక్టర్లకు వ్యాయామ ఉపాధ్యాయులకు స్ఫూర్తినిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు ముదిగొండ శాస్త్రి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలి

**-బి ఎల్ నరసింహులు**

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :



తెలుగువారి ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డు ఇవ్వాలని కోరుతూ, ఆ అవార్డుకు అడ్డంకులు తొలగాలని భగవంతుని ప్రార్థిస్తూ మాల ధారణతో కూడిన పాదయాత్రను కృష్ణాజిల్లా నిమ్మ కూరు నుంచి సత్యసాయి జిల్లా ధర్మవరం టౌనుకు చెందిన బి ఎల్ నరసింహులు ఎంతో కఠినమైన దీక్షతో ప్రారంభించి జిల్లా మొత్తం పాదయాత్రతో పర్యటించి విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనం చేసుకుని 41 రోజులపాటు ఈ పాదయాత్ర చేసుకుని మరల అన్న ఎన్టీఆర్ సొంత గ్రామమైన నిమ్మకూరులో ఎన్టీఆర్ దంపతుల విగ్రహాల వద్ద ఈ దీక్షను విరమించడం జరుగుతుందని బిఎల్ నరసింహులు తెలిపారు.

బి ఎల్ నరసింహులు ఎన్టీ ఆర్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేస్తు న్న పాదయాత్ర 12వ రోజు అయిన గురువారం మచిలీపట్నం విచ్చేసిన సందర్భంగా మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు, లోగిశెట్టి స్వామి ఆధ్వర్యంలో ఆయనకు అభినందనలు తెలిపి, పాదయాత్ర విజయవంతం అవ్వాలని కోరి, పాదయాత్ర చేస్తున్న బిఎల్ నరసింహులను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించి, బిఎల్ నరసింహులు పాదయాత్రకు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు, లోగిశెట్టి వెంకట స్వామి మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ అన్నారు. బి ఎల్ నరసింహులు పాద యా త్రకు మచిలీపట్నం నగర తెలుగుదేశం పార్టీ తరఫున మద్దతు తెలుపుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్ట ర్, పి. వి. ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎండి ఇలియాస్ పాషా, అడపా రత్నాకర్, కొల్లు రంగ, వి. వెంకటేశ్వరరావు, వనం రెడ్డి ప్రసాద్, కోమటి శ్రీనివాస్, కే. వెంకటేశ్వరరావు, కే .ఎర్రబాబు, టి .రాజ్యలక్ష్మి, అంకం లక్ష్మి, అబ్దుల్ అజీమ్, షేక్ ఫిరోజ్, తోట మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

ప్రజాభూమి , మచిలీపట్నం :

ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకిపాడు మండలం లోని ఆయాన ఫంక్షన్ హాల్ కు విచ్చేయనున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీ, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి ఆయానా ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం సాయంత్రం అయానా ఫంక్షన్ హాల్ లో జరిగే ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ప్రయా ణించే మార్గంలో వారి వాహన శ్రేణి రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముంద స్తుగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చోట్ల గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆయాన ఫంక్షన్ హాల్ లో కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా గమనించాలన్నారు. అగ్ని ప్రమాదాలు నివారించేందుకు అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా జనరేటర్లను అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలన్నారు. ముఖ్యమంత్రికి అందజేసే పుష్పగుచ్చాలను గాని ఆహార పదార్థాలను గాని ముందుగా తనిఖీ చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ, సంయుక్త కలెక్టర్ వెంట కే ఆర్ ఆర్ సి. ఎస్ డి సి. శ్రీదేవి, అదనపు ఎస్పీ సత్యనారాయణ, ఐ ఎస్ బి డి ఎస్ పి మరియన్ రాజు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, ఆహార తనిఖీ అధికారి గోపాలకృష్ణ, సి పి డి సి ఎల్ ఈ ఈ హరిబాబు, డిఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు సిఐ మురళీకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.




# నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కూటమి ప్రభుత్వం కృషి

**-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

ప్రజాభూమి ఇబ్రహీంపట్నం

ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు ప్రత్యేక కార్యాచరణతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.ఇబ్రహీంపట్నం మండలంలోని కిలేశపురం గ్రామంలో రూ.4.2 కోట్ల హడ్కో నిధులతో 33/11 కెవి విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కిలేశపురం గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందుచూపుతో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. దీనివల్ల లో ఓల్టేజీ, బ్రేక్ డౌన్ సమస్య తీరిపోనున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలనే ప్రధాన లక్ష్యంతో విద్యుత్తు ఉప కేంద్రాల నిర్మాణాలకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.రానున్న వేసవి దృష్ట్యా విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా తగు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



# నీట్-2026కు పూర్తిస్థాయిలో సన్నద్ధత

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ గురువారం నీట్-2026 పరీక్ష నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా హాజరయ్యారు. జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లపై సమగ్ర నివేదికను సమర్పించారు. జిల్లాలో పరీక్ష నిర్వహణకు సంబంధించిన కేంద్రాలను సిద్ధంగా ఉంచడం, భద్రతా చర్యలు, సిబ్బంది నియామకం తదితర అంశాలపై వివరించారు. అదేవిధంగా ఎన్‌టీఆర్ జిల్లాలో పరీక్ష నిర్వహణను సీసీటీవీల ద్వారా పర్యవేక్షించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. పరీక్ష పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎన్‌టీఆర్ జిల్లా నీట్ పరీక్షల సమన్వయకర్త డా. ఎం.గోపీకృష్ణ పాల్గొన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన సిబ్బంది సమన్వయం, కేంద్రాల పర్యవేక్షణ తదితర అంశాలపై ఆయన వివరాలు తెలియజేశారు.జిల్లాలో నీట్-2026 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర సన్నద్ధతతో ఉందని అధికారులు తెలిపారు.

Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

# విజయవాడలో పీఎంజే జువెల్స్ గ్రాండ్ "ది వరల్డ్స్ బిగ్గెస్ట్ జ్యువలరీ ఎగ్జిబిషన్"

**విజయవాడలోని లబ్బీపేట, ఎంజీ రోడ్డులో ఉన్న తాజ్ వివంతా హోటల్‌లో మూడు రోజుల పాటు జరిగే హాఫ్-శారీ వెడ్డింగ్స్ అండ్ సెలబ్రేషన్స్ - అతిపెద్ద జ్యువెలరీ ప్రదర్శనను సినీ నటి లయ ప్రారంభించారు**

ప్రజా భూమి ప్రతినిధి-విజయవాడ





1964లో స్థాపించబడిన వారసత్వ ఆభరణాల సంస్థ పీఎంజే జువెల్స్, విజయవాడ లబ్బీపేట లోని ఎంజీ రోడ్డులో ఉన్న తాజ్ వివంతాలో మూడు రోజుల పాటు "హాఫ్-శారీ వెడ్డింగ్స్ అండ్ సెలబ్రేషన్స్" పేరిట "ది వరల్డ్స్ బిగ్గెస్ట్ జ్యువలరీ ఎగ్జిబిషన్" జ్యువెలరీ ప్రదర్శనను విజయవంతంగా నిర్వహిస్తోంది. ఈ ప్రదర్శన 2026 ఫిబ్రవరి 26 నుండి 28 వరకు కొనసాగుతుంది. కాబోయే వధూవరులు, హాఫ్ శారీ వేడుకలు జరుపుకునే యువతులు, వివాహాలు మరియు పండుగలకు సిద్ధమవుతున్న కుటుంబాల నుండి ఈ ప్రదర్శనకు భారీ స్పందన లభిస్తుందని భావిస్తున్నారు. ఇది నమ్మకం, సంప్రదాయం మరియు కళానైపుణ్యంతో కూడిన పీఎంజే వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తోంది. నటి లయతో పాటు హైదర్ అలీ, స్టేట్ హెడ్ జ్యువెల్స్ మోహన్ కృష్ణ, జ్యువెల్స్ విజయవాడ స్టోర్ హెడ్ వారి వినియోగదారులు కలిసి గ్రాండ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్‌లో సితార హాఫ్ శారీ జ్యువెలరీ కలెక్షన్‌ను ప్రారంభించారు. ఆడపిల్లలు యవ్వనంలోకి అడుగుపెట్టే వేడుకకు నివాళిగా ఈ సేకరణను రూపొందించారు. పీఎంజే జువెల్స్ బ్రాండ్ అంబాసిడర్ సితార ఘట్టమనేని పేరు మీద రూపొందించిన ఈ కలెక్షన్ యువత, వారసత్వం మరియు ఆశయాల కలయికగా నిలుస్తుంది. విశ్వం మరియు దక్షిణ భారత ప్రకృతి నమూనాల నుండి ప్రేరణ పొందిన ఈ సితార కలెక్షన్, ప్రాచీన హస్తకళతో కూడిన క్లిష్టమైన డిజైన్లను కలిగి ఉంటుంది. ఇది హాఫ్ శారీ వేడుకను ఒక గర్వించదగ్గ సంప్రదాయ క్షణంగా మారుస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ ప్రదర్శనలో డైమండ్ కలెక్షన్స్, రంగురాళ్ల కళాఖండాలు మరియు సంప్రదాయ పోల్కి ఆభరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇవి భారతీయ కళానైపుణ్యంతో పాటు ఆధునిక హంగులను ప్రతిబింబిస్తాయి. వివాహాలు, పెళ్లికి ముందు మరియు తర్వాత జరిగే వేడుకలు, అలాగే హాఫ్ శారీ ఫంక్షన్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన విభిన్న ఆభరణాలను కుటుంబ సభ్యులు ఒకే చోట తిలకించవచ్చు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా నటి లయ హర్షం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ.. "పీఎంజే జువెల్స్ వారి హాఫ్-శారీ వెడ్డింగ్స్ అండ్ సెలబ్రేషన్స్ ప్రదర్శనలో సితార హాఫ్ శారీ జ్యువెలరీ కలెక్షన్‌ను ప్రారంభించడం నాకు నిజంగా చాలా ఆనందంగా ఉంది. ఈ అద్భుతమైన సితార కలెక్షన్ పాతకాలపు వారసత్వాన్ని మరియు ఆధునిక సొబగులను మేళవించి ఆ వేడుక ప్రాముఖ్యతను చక్కగా ప్రతిబింబిస్తోంది. ఈ విశిష్టమైన వేడుక కోసం పీఎంజే జువెల్స్ ప్రత్యేకంగా ప్రపంచంలోనే అతిపెద్ద జ్యువెలరీ ప్రదర్శనను నిర్వహించడం అభినందనీయం. ఇక్కడ లభించే డిజైన్లు రాబోయే తరాలకు అమూల్యమైన ఆస్తులుగా నిలిచిపోతాయి."అని పేర్కొన్నారు. సందర్శకులు ఈ ప్రదర్శనలో ప్రత్యేక ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ప్రతి 3 లక్షల రూపాయల కొనుగోలుపై ఒక ఉచిత బంగారు నాణేన్ని అందిస్తూ, వారి వేడుకలను మరింత గుర్తుండిపోయేలా చేస్తున్నారు. భారతదేశం మరియు అమెరికా అంతటా విస్తరిస్తున్న పీఎంజే జువెల్స్, నమ్మకమైన ఫ్యామిలీ జ్యువెలర్‌గా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. సంప్రదాయం, హస్తకళ మరియు ఆధునిక హంగులను కలబోస్తూ ప్రతి బంధాన్ని కలకాలం గుర్తుండిపోయేలా ఈ సంస్థ తీర్చిదిద్దుతోంది.

## ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు వైసీపీ నేతలు క్షమాపణ చెప్పాలి

-ముత్యాల బాబ్జి

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్ అయిన సోము వీర్రాజుపై వైసీపీ ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు తీవ్రంగా ఖండనీయమని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి పేర్కొన్నారు. శాసనమండలిలో జరిగిన ఘటనపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ, వైసీపీ నేతలు వెంటనే వీర్రాజుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ జరుగుతున్న సమయంలో సోము వీర్రాజు మాట్లాడుతుండగా, వైసీపీ ఎమ్మెల్సీలు ఆయనను అడ్డుకోవడమే కాకుండా మైక్ లాక్కొనే ప్రయత్నం చేయడం అప్రజాస్వామిక చర్య అని ఆయన విమర్శించారు. సీనియర్ సభ్యుడిపై ఈ విధంగా ప్రవర్తించడం శోచనీయమని అన్నారు. చట్టసభలు ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే వేదికలని, అక్కడ ఇలాంటి సంఘటనలు జరగడం సిగ్గుచేటని ముత్యాల బాబ్జి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వైసీపీ నేతలు తమ తీరు మార్చుకోవాలని సూచించారు. అలాగే బీజేపీ సభ్యుడైన సోము వీర్రాజుకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కూడా ఈ ఘటనను ఖండిస్తూ, శాసనసభల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అన్ని పార్టీలపై ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఏలేశ్వరం రెవిన్యూ ఉద్యోగుల జె ఏ సి ఎన్నికలు ఏకగ్రీవం

-చైర్మన్‌గా తాసిల్దార్ కే. కుశరాజు



ప్రజా భూమి ప్రతినిధి -ఏలేశ్వరం

అమరావతి రెవిన్యూ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఏలేశ్వరం మండలం జె ఏ సి కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం గురువారం జరిగింది. ఇందులో చైర్మన్ గా తహసీల్దార్ కే . కుశరాజు ని, కో చైర్మన్ గా సీనియర్ సహాయకులు ఆర్ ఐ . పొన్నాలు, కన్వీనర్ గా వి ఆర్ ఓ ఆ. తిరుమలరావు, సెక్రటరీ జనరల్ సర్వేయర్ చరణ్, ట్రజరర్ గా వి ఆర్ ఓ రొంగలి శ్రీనివాస్ ని, మిగిలిన వైస్ చైర్మన్ లు గా శంకర్ కే మణికంఠ కే సత్యనారాయణ కే సత్య రావు. జాయింట్ సెక్రెటరీగా కె అనిల్ పి రమేష్ పోస్ట్ లను ఎన్నిక కాగా మిగతా వారు వి ఆర్ ఓలు వి ఎస్ , వి ఆర్ ఓ , కార్యాలయం సిబ్బంది ని ప్రణాళిక బద్ధంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అందరికి ఏలేశ్వరం మండలం తరుపున చైర్మన్ కె కుశరాజుకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి శుభాభినందనలు తెలిపారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు శాతం వంద హాజరు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలలో భాగంగా గురువారం ఇంగ్లీష్ పరీక్ష శాంతియుత వాతావరణంలో ముగిసిందని పరీక్షల చీఫ్ సూపరింటెంట్ జి. సుజాత తెలిపారు. ఈ పరీక్షకు నమోదు చేసిన 88 మంది విద్యార్థుల్లో 88 మంది హాజరై శాతం వంద హాజరు నమోదైనట్లు ఆమె వెల్లడించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. గురువారం సిట్టింగ్ దళం, ఫ్లయింగ్ దళం అధికారులు కళాశాలను సందర్శించి పరీక్ష నిర్వహణను తనిఖీ చేశారు. నూజివీడు ఎంటి జూనియర్ కళాశాలకు చెందిన సునీల్ రాజు (సిట్టింగ్ దళం), పెదపాడు జూనియర్ కళాశాలకు చెందిన పుల్లయ్య నాయుడు (ఫ్లయింగ్ దళం) తనిఖీలలో పాల్గొన్నట్లు తెలిపారు.

## మార్చి 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్

-జాతి అన్యాయ సామాజిక సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

ప్రజాభూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం



ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా మార్చి 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ బడనున్నట్లు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (జాతీయ న్యాయసేవాధికార సంస్థ) చైర్మన్ మరి యు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు తదితర అంశాలకు సంబంధించిన వివాదాలను వేగవంతంగా, సఖ్యతాపూర్వకంగా పరిష్కరించు కోవచ్చునని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ ద్వారా ముగించు కోవాలని ఆమె సూచించారు.

# ఏలేశ్వరం అప్పన్నపాలెం వారధి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**స్థానిక నేతలతో కలిసి పరిశీలించిన చీఫ్ ఇంజనీర్ కె.విజయ కుమారి పరిశీలన**

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



కాకినాడ జిల్లా లోని ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం జగ్గంపేట నియెజకవర్గల ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోందని కూటమి నాయకుల సంతోషం వ్యక్తం చేసారు. అప్పన్న పాలెం వంతెన నిర్మాణనికి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ చీఫ్ ఇంజనీర్ కె.విజయ కుమారి గురువారం స్థానిక నాయకులు అలమండ చలమయ్య, బొద్దిరెడ్డి గోపి, మూది నారాయణస్వామిల తో కలిసి పరిశీలించారు. స్వయంగా తానే క్షేత్ర స్థాయిలో పర్యటించి, పరిశీలించి వంతెన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎన్ఆర్ఈజీఎస్, పీఎంజీఎస్‌వై, నాబార్డ్ వంటి పథకాలతో పంచాయతీరాజ్ శాఖలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారుతున్నాయని. ఇందులో భాగంగానే, ప్రత్తిపాడు నియోజక వర్గం లోని ఏలేశ్వరం , జగ్గంపేట ప్రధాన అనుసంధాన వంతెన(అప్పన్నపాలెం వంతెన) సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంద ని తెలిపారు. గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లలు పడుతున్న తీవ్ర ఇబ్బందులను గమనించిన పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజనీర్ విజయ కుమారి దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఏలేరు రిజర్వాయర్ నుండి వచ్చే భారీ డిశ్చార్జ్‌ను తట్టుకునేలా 7.5 మీటర్ల వెడల్పుతో అత్యాధునిక టూ-లేన్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి డిజైన్ సిద్ధమైందని అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 18 కోట్లతో డీపీఆర్ (డీ పీ ఆర్ ) సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు.

స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల నిరంతర ఫాలో అప్‌తో ఈ పనులు వేగవంతం అయ్యాయి. సాయిల్ ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే సెంటర్ పాయింట్‌నే నిర్మాణానికి ఎంచుకున్నారు. వచ్చే ఒకటిన్నర ఏళ్లలో ఈ వంతెనను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా యంత్రాంగం కసరత్తు చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం చొరవతోఏజెన్సీ ఏరియాలో అడవి తల్లి బాట లాంటి కార్యక్రమాలతో పాటు ఈ వంతెన నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తి కానుందని. ఈ సందర్భగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు, కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీను, మామిడి లలిత, రాయుడు చిన్న, సామంతుల గోపి, వాగు రాజేష్ తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ఘనంగా లాంగ్వేజ్ ఫెస్టివల్ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి-కుక్కునూరు

కుక్కునూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో లాంగ్వేజ్ ఫెస్టివల్ కార్యక్రమం గురువారంనాడు ఘనంగా నిర్వహించారు .మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీరపల్లి నందు మండల విద్యాశాఖ అధికారి ధనలక్ష్మి ,గిరి భగవాన్దాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహణ షెడ్యూల్ మరియు మార్గదర్శకాలు జారీచేసినట్లు తెలిపారు. మండలంలో భాషా నైపుణ్యాల అభివృద్ధి, సృజనాత్మకత ,మరియు ప్రోత్సహించుటకు లాంగ్వేజ్ ఫెస్టివల్ను నిర్వహించినట్లు తెలిపారు. ఒకటి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు షార్ట్ స్టోర్ రైటింగ్ ,ఇంగ్లీష్ పే డెబిట్ క్రియేటివిటీ థీమ్స్ రోల్ ప్లే పై నాలుగు అంశాలలో నిర్వహించారు .ప్రతి భాషలో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసి, మండలం నుండి మొత్తం ఆరు లేదా ఏడు మంది విద్యార్థులను మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులతో జిల్లా స్థాయి లాంగ్వేజ్ ఫెస్టివల్ను ఏలూరుకి పంపడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధా, లాంగ్వేజ్ ఉపాధ్యాయులు అక్కమ్మ ,సునీత, నాగేశ్వరరావు, శైలజ, రాణి లక్ష్మణరావు వెంకటరమణ తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ జకాత్ కిట్లను అందజేసిన జమాల్ ఖాన్..



ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ గురువారం పేద ముస్లిం కుటుంబాలకు జకాత్ కిట్లను అందజేశారు. 10 కేజీల బియ్యం, 1 కేజీ పంచదార, 1 కేజీ కందిపప్పు, 1 కేజీ గోధుమపిండి, 1 లీటర్ మంచి నూనె, సేమియా 1 కేజీ, కారం100 గ్రాములు, పసుపు 100 గ్రాములు, ఉప్పు1. కేజీ మొత్తం తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ధనం కలిగిన ప్రతి ఒక్కరు విధిగా తమ సంపద నుండి నూటికి రెండు రూపాయల 50 పైసలు తీసి పేదలకు జకాత్ రూపేనా అందజేయాలన్నారు. తాను సంపాదించిన సంపద ధర్మబద్ధంగా ఉండాలంటే జకాతును తప్పనిసరిగా సంపద కలిగిన ప్రతి ఒక్కరూ పాటించాలని అల్లా కురాన్ లో ఆదేశించడం జరిగిందన్నారు. రోజా ఉపవాసాలు విధిగా ప్రతి ఒక్కరూ పాటించాలని పేదల ఆకలి దప్పులు తెలిసే విధంగా ఉపవాసాలు మనిషికి జ్ఞానాన్ని ప్రసాదిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు మహమ్మద్ జహంగీర్, మల్లెల్లి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సోడె శ్రీనివాసరావు, మస్జిద్ ఇమామ్ అబ్దుల్ వహీద్, వహీదుల్లా ఖాన్, బాబు భాయ్, అఖిల్, ఎస్ కే రియాజ్, అజీజ్, సత్యనారాయణ, నటరాజ్ పాల్గొన్నారు.


# కల్తీ పాల, కలుషిత జలాల సమస్యపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం చంద్రబాబు సమీక్ష

**జిల్లా యంత్రాంగానికి సీఎం స్పష్టమైన దిశా నిర్దేశం**

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం


స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎస్పీ డి నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్ ఎం సి, పశు సంవర్ధక శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం అమరావతి నుంచి తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ప్రజా ప్రతినిధులతో కల్తీ పాలు, కలుషిత జలాల పరిస్థితిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్షేత్ర స్థాయిలో ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించండం జరిగింది. జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తత కలిగి ఉండాలని పేర్కొన్నారు. సమస్యలను మూలం నుండే గుర్తించి, ఎటువంటి ఉదాసీనతకు తావు లేకుండా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అందుకు అనుసరించి క్రియాశీలంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. డేటా విశ్లేషణ కు సంబంధించిన సేకరించిన సమాచారం సరైన విధంగా విశ్లేషించి, సమస్య పరిష్కార మార్గాలను రూపొందించాలన్నారు. సిద్ధాంతాత్మకంగా కాకుండా ఆచరణ సాధ్యం అయ్యే విధంగా ఫలితాల మీద దృష్టి పెట్టాలన్నారు. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలనీ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆడిట్ ఫలితాలు, ల్యాబ్ రిపోర్టులు క్షేత్ర స్థాయి పరిశీలనలతో సమ్మిళితం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే విధంగా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని, ఆమేరకు స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండేలా, నిరంతర పర్యవేక్షణ చెయ్యడం ముఖ్యం అన్నారు. శనివారం మరో సారి సమీక్ష నిర్వహించండం జరుగుతుందనీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి జిల్లాలో కల్తీ పాల ఘటన వివరాలు తెలియ చేస్తూ, ఈ సమాచారం తెలిసిన వెంటనే తగిన చర్యలు చేపట్టడం ప్రారంభించామని తెలియ చేశారు. ఘటన జరిగిన నేపథ్యంలో స్థానిక కిమ్స్ ఆసుపత్రిలో ఒకే కుటుంబానికి చెందిన వృద్ధులు నలుగురు ఫిబ్రవరి 22న అడ్మిషన్ అయ్యారని తెలిపారు. బాధితులు అనూరియా (మూత్ర విసర్జన లేకపోవడం), వాంతులు, కడుపు నొప్పి, డయాలసిస్ అవసరమయ్యే తీవ్రమైన మూత్రపిండ వైఫల్యంతో చౌడేశ్వర నగర్, స్వరూప నగర్, లాలా చెరువు ప్రాంతాల నుండి వివిధ ఆసుపత్రుల్లో చేరారనీ తెలిపారు. ప్రాథమిక క్లినికల్ ఫలితాల ఆధారంగా, విషపూరిత పాల కారణంగా కిడ్నీ పనితీరు తగ్గినట్లు, సీరం క్రియేటినిన్ స్థాయిలు పెరగడం వల్ల తీవ్రత ఎక్కువ ఉంటుందని వైద్యులు సూచనలు చేయడం జరిగిందనీ తెలిపారు. ఎపిడెమియోలాజీ పరిశీలనలో పాల వినియోగం మరియు కేసుల మధ్య ప్రబలమైన సంబంధంగా ప్రాథమికంగా గుర్తించబడిందనీ, పరీక్షల వివరాలు వొచ్చిన తర్వాత



వాస్తవ కారణాలు పై స్పష్టత వస్తుందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. పాల సరఫరా నియంత్రణలో, నరసాపురం గ్రామం, కోరుకోండ మండలం ద్వారా సరఫరా నిలిపివేయడం జరిగిందన్నారు.

పాల కల్తీ కు సంబంధించి మొత్తం అడ్మిషన్లు 20 కాగా వారిలో 5 మరణాలు సంభవించాయనీ , 15 మంది చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. ఈ ఘటన తర్వాత పరిష్కార చర్యలుగా వేగవంతం చేయడం జరిగిందనీ, క్షేత్ర స్థాయిలో 9 వైద్య బృందాలు 110 గృహాలను సందర్శించి 315 రక్త నమూనాలను సేకరించామన్నారు. మరింత విస్తృత స్థాయిలో జిల్లా లో వనరుబుల్ ప్రాంతాలపై ప్రత్యేక విజిలెన్స్ కమిషనర్ రాహుల్



మీనా ఆధ్వర్యంలో 14 సర్వైవల్ బృందాల ద్వారా 957 కుటుంబాలను ప్రతిరోజూ స్క్రీనింగ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు "ప్రజల ప్రాణాలను కాపాడడం, వెంటనే వైద్య చర్యలు చేపట్టడం, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలను నివారించడం ప్రధాన లక్ష్యం"గా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయడం జరుగుతుందని తెలియ చేశారు. రాజమహేంద్రవరం అర్బన్ శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు, ప్రభుత్వ పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు. అత్యాధునిక వైద్య సేవలు అందించే క్రమంలో విజయవాడ రైన్ బో ఆసుపత్రి సహకారంతో బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే, బాధితుల నష్ట పరిహారం చెల్లించడం, మెరుగైన వైద్య సేవలను భవిష్యత్తులో కూడా క్షేత్రస్థాయిలో అమలు చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. కల్తీ పాలు ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే సదరు వెండర్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించడం జరిగిందని ఎస్పీ డి. నరసింహ కిషోర్ తెలిపారు. వినియోగదారులు పాలు విషయంలో తేడా ఉన్న విషయం గుర్తించినట్టు తెలిపారు. ప్రస్తుతం వాస్తవ వివరాలు తెలుసుకునే దిశలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు.

# ప్రజాభూమి



## శ్రీకాకుళంలో డయేరియా, రాజమండ్రిలో కల్తీ పాల అంశంపై ముఖ్యమంత్రి సమీక్ష

**బాధితులకు వైద్య సాయం, బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశం**

**ఘటన జరిగాక స్పందించడం కాదు...ముందస్తు పర్యవేక్షణ అవసరం**

**జిల్లా కలెక్టర్లు, అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి....ప్రజల్లో ఉంటేనే సమస్యలు తెలుస్తాయి**

**వైద్యారోగ్యపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు**

**ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి**

శ్రీకాకుళం పట్టణంలో నీటి కలుషితం కారణంగా ప్రబలిన డయేరియా, రాజమండ్రిలో కల్తీ పాల కారణంగా పలువురు చనిపోయిన ఘటనలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో జరిగిన ఈ సమీక్షలో మున్సిపల్, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. రెండు ఘటనల్లో బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమైన ఘటనల్లో బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశం సీఎం ఆదేశించారు. రెండు ఘటనలకు దారి తీసిన పరిస్థితులపై కారణాలను విశ్లేషించాలని సూచించారు. ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఘటన జరిగాక స్పందించడం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదని, ముందస్తు పర్యవేక్షణ, అప్రమత్తత ద్వారా ఈ తరహా ఘటనలు జరగకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల్లోని జిల్లా స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడితే నివారించవచ్చని సీఎం అన్నారు. ప్రతి ప్రభుత్వ విభాగంలో కింది స్థాయి యంత్రాంగాన్ని యాక్టివేట్ చేసేందుకు, ఆయా విభాగాల్లో పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ఒక్కో సందర్భంలో ఒక్కో శాఖపై ఆకస్మిక తనిఖీకి వెళ్లడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. కిందిస్థాయి అధికారులతో పాటు...సంబంధిత శాఖల్లో జవాబుదారీ తనం పెరుగుతుందని...అప్పుడు ఇలాంటి ఘటనలు నివారించవచ్చని సీఎం స్పష్టం చేశారు. కలెక్టర్లు అంటే నిత్యం ప్రజల్లో ఉండాలని...అప్పుడే అనుకున్న మార్పు రాష్ట్ర స్థాయిలో చూపించగలమని సీఎం పేర్కొన్నారు. శ్రీకాకుళంలో తాగునీరు కలుషితం అయిన ఘటనలో ముందస్తు పర్యవేక్షణ, తనిఖీలు జరిగి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని సీఎం అభిప్రాయపడ్డారు.

**జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులు వివరించిన కలెక్టర్లు**

సీఎంతో సమీక్ష సందర్భంగా శ్రీకాకుళం జిల్లా, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ శాఖ అధికారులు రెండు ఘటనల్లోని ప్రస్తుత పరిస్థితులను వివరించారు. డయేరియా ఘటనపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...'ఇప్పటి వరకూ 129 డయేరియా కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం 107 మందికి వివిధ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నాం. ఆరోగ్యం మెరుగువ్వటంతో 20 మందిని ఆస్పత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారు. డయేరియా పరిస్థితిని ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. పైపుల ద్వారా జరుగుతున్న నీటి సరఫరాను నిలుపుదల చేసి ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నాం. నాలుగు ఇంజనీరింగ్ బృందాలు వివిధ ప్రాంతాల్లో 40 లీకులను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. 150 మంది సిబ్బంది, 7 జేసీబీలు, 2 బాబ్ కాట్ యంత్రాలు, 10 టాక్టర్ల సాయంతో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాం. ఇవాళ రాత్రిలోగా విశాఖ నుంచి మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌ను శ్రీకాకుళానికి తరలిస్తున్నాం. ప్రభావిత ప్రాంతాల్లో 24 గంటలూ అందుబాటులో ఉండేలా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నాం. పారామెడిక్స్‌ను అందుబాటులో ఉంచాం. రిమ్స్, కిమ్స్, శ్రీకాకుళం జెమ్స్‌లో ప్రత్యేక వార్డుల ద్వారా డయేరియా రోగులకు చికిత్స అందిస్తున్నాం. నెఫ్రాలజీ నిపుణులు, ఇతర వైద్య నిపుణులను కూడా ఈ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాం. డయేరియా వ్యాప్తికి కారణం ఏమిటన్న దానిపై విచారణ చేస్తున్నాం. డోర్ టూ డోర్ సర్వే చేసి శానిటేషన్ కిట్‌ను అందజేస్తున్నాం. స్థానికులు వాటర్ ట్యాంకులు క్లీన్ చేయకపోవడం, పైప్ లైన్ల డ్రైన్లు క్రాస్ అవ్వడంతో పాటు వాటర్ ప్రెజర్ లేదని మోటార్లు పెట్టి నీటిని తీసుకోవడం వల్ల కలుషిత నీరు ఇళ్లకు చేరిందని" అధికారులు తెలిపారు.

**మెరుగైన చికిత్సకు వైద్య నిపుణులు**

అనంతరం కల్తీ పాల ఘటన, బాధితులకు అందుతోన్న వైద్య సాయంపై సీఎంకు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వివరించారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ......"ఈ నెల 22 తేదీ జరిగిన కల్తీ పాల ఘటన వెలుగులోకి వచ్చింది. 20 మంది కల్తీ పాల కారణంగా అనారోగ్యం పాలయ్యారు. ఈ వ్యవహారంలో ఐదుగురు మృతి చెందారు. 15 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కల్తీ పాల సరఫరా జరిగిన చౌడేశ్వరీ నగర్, స్వరూప్ నగర్‌లో 9 వైద్య బృందాలను నియమించాం. 110 ఇళ్లను సందర్శించి 315 మంది నుంచి రక్త నమూనాలు కూడా సేకరించి విశ్లేషిస్తున్నాం.

## ఫిబ్రవరి 28 న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ జిల్లాకు రాక

- మార్చి 1 న దామినేడు వద్ద నూతన జిల్లా కోర్టు భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- పర్యటన ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- ఎపటిష్ఠ భద్రత ఏర్పాట్ల ఉండేలా చూసుకోవాలి : జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



**ప్రజా భూమి ప్రతినిధి–తిరుపతి**

తిరుపతి జిల్లా దామినేడు వద్ద నూతనంగా నిర్మించనున్న జిల్లా కోర్టు భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఫిబ్రవరి 28 న తిరుపతికి రానున్నారని, పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అడిషనల్ జిల్లా జడ్జి గురునాథం, ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమి నాథన్, డి ఆర్ ఓ నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్ డి ఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, డిఎస్పీ లతో కలిసి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటన ఏర్పాటులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 01 న దామినేడు దగ్గర నిర్మించనున్న నూతన జిల్లా కోర్టు కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి పాల్గొననున్న నేపథ్యంలో తాజ్ హోటల్, కార్యక్రమం జరుగు ప్రాంతాలలో భద్రత, పారిశుద్ధ్యం, వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, ఇతర సౌకర్యాలను పకడ్బందీ నిర్వహించాలని, పోలీసు, అగ్నిమాపక అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు, కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. అత్యవసర వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. అగ్నిమాపక వాహకం, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. భూమి పూజకు ప్రధాన న్యాయమూర్తితో పాటు ఇతర అత్యున్నత న్యాయ మూర్తులు పాల్గొననున్నారని, నోడల్ అధికారులను నియమించడం జరుగుతుందని, చిన్నపాటి లోపాలకు తావు లేకుండా చూడాలన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి పర్యటన లో పటిష్టమైన భద్రతతో పాటు ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటులను చేయాలన్నారు. భద్రతకు సంబంధించిన నోడల్ అధికారులు నియమించడం జరుగుతుందన్నారు. సమీక్ష అనంతరం దామినేడు నందు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జిల్లా కోర్టు సముదాయానికి భూమి పూజ చేయనున్న నేపథ్యంలో ఎస్పీ సుబ్బరాయుడు, సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్. ఈ కార్యక్రమంలో తుడా సెక్రెటరీ, శ్రీకాంత్, ఈఈ రవీంద్ర, సంబంధిత జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, తాసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు..

## దశాబ్దాల రోడ్డు కష్టాలకు శాశ్వత పరిష్కారం

- ఐతేపల్లి – రంగంపేట రహదారి విస్తరణ పనులు ప్రారంభం..!
- మృత్యుపాశంలా మారిన సింగిల్ రోడ్డుకు విముక్తి..
- సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక చొరవ..
- ఎమ్మెల్యే పులివర్తి నానికి గ్రామస్తుల కృతజ్ఞతలు..



**ప్రజా భూమి ప్రతినిధి–చంద్రగిరి**

చంద్రగిరి నియోజకవర్గంలోని ఐతేపల్లి పంచాయతీ నుంచి రంగంపేట వరకు ఉన్న రహదారి విస్తరణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇరుకైన సింగిల్ రోడ్డు కారణంగా తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ఈ మార్గాన్ని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. గత కొన్నేళ్లుగా ప్రమాదకర మలుపులు, రహదారి ఇరుకుదనం కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను గుర్తించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రహదారి విస్తరణపై ప్రతిపాదనలు స్వయంగా అందజేశారు. విస్తరణ పనులపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ప్రతిపాదనకు ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారు. అవసరమైన పరిపాలనా అనుమతులు పూర్తయ్యాక ఐతేపల్లి బస్టాండ్ వద్ద పనులు ప్రారంభమయ్యాయి. డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయ్యాక రంగంపేట మరియు పరిసర గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రమాదాలు తగ్గడంతో పాటు మెరుగైన రవాణా సౌకర్యం ఉంటుందని అధికారులు తెలిపారు.ఐతేపల్లి నుండి రంగంపేట వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేపట్టినందుకు గ్రామస్తులు, పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## చిందేపల్లిలో ఘనంగా రక్తదాన శిబిరం

**-35 మంది గ్రామస్తులచే రక్తదానం**

**ప్రజా భూమి ప్రతినిధి- ఏర్పేడు**


తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామంలో గురువారం రక్తదాన శిబిరం ఉత్సాహంగా సాగింది. స్థానిక శ్రీ ద్రాక్షాయని, పార్వతీ సమేత శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త డాక్టర్ గంగలపూడి గిరిధర్ రెడ్డి అధ్యక్షతన ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.తిరుపతికి చెందిన రక్షణ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు ఈ శిబిరంలో పాల్గొని రక్తాన్ని సేకరించారు. ముఖ్యంగా చిందేపల్లి గ్రామం నుండి తిరుపతిలోని ఎస్జీఎస్ కళాశాలకు వెళ్లి చదువుకుంటున్న విద్యార్థులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ప్రాణాపాయంలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం ఎంతో మేలు చేస్తుందని, ఈ శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ అంటే టిడిపి... టిడిపి అంటే బీసీలు

**ఏపీ మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ భాస్కరన్**

**ప్రజా భూమి ప్రతినిధి–నారాయణవనం**

తెలుగుదేశం పార్టీనే బీసీ అని ఆ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు బీసీల అభివృద్ధికి పునాదులు బలంగా వేసి ముందుకు తీసుకెళ్లారని ఏపీ మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ భాస్కరన్ పేర్కొన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు ఎన్ భాస్కరన్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్.టి.రామారావు బీసీలకు వేసిన పునాదులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భారీగా భవనాలు నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. అన్ని వర్గాల వారికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధిలోకి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ ముందు ఉంటున్నారని తెలిపారు. దీనికి తార్కాణమే బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించారన్నారు. ఇది బలహీన వర్గాల ప్రభుత్వమని, స్థానిక సంస్థల ఎన్నికలలో 34% రిజర్వేషన్లు పునర్ధించడం కోసం కమిషన్ వేయడం జరిగిందన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికలలోపు పూర్తి చేయాలన్న దృఢ నిశ్చయంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉన్నారని తెలిపారు. బీసీల రక్షణ చట్టం తీసుకురావడానికి మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేశారని అన్నారు. బీసీల గురుకలాల భవన నిర్మాణాల కోసం 500 కోట్లు కేటాయించి 10 గురుకులాలను కొత్తగా గాను, 6 జూనియర్ కాలేజీలు అప్



గ్రేడ్ చేస్తున్నారన్నారు. జిల్లా కేంద్రాలలో బీసీ భవనాలు ఏర్పాటు చేస్తున్నారని, బీసీలను పారిశ్రామిక వేత్తలుగా చేయడం కోసం యంఎస్ ఎం ఇ పార్కులలో ప్రాధాన్యం కల్పిస్తున్నారని అన్నారు. హాస్టల్లో 1433 పోస్టులను భర్తీ చేయనున్నారని, చేనేత కుటుంబాలకు200 మరమగ్గ కుటుంబాలకు 500 ఎంబీసీలకు 100 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నారని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు త్వరలో కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నారని అన్నారు. నామినేటెడ్ పదవులలో 34% కేటాయించారని, వైకాపా హాయంలోని హాస్టల్ నందు డైట్ చార్జీలు క్రింద 110 కోట్లు బకాయిలను చెల్లించడం జరిగిందన్నారు. బీసీలకు అండగా అధిక ప్రాధాన్యత మొదటి ప్రాధాన్యత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీగా బీసీలకు అభివృద్ధిలో పెద్దపీట వేస్తూ ప్రజలలో ముందుకు వెళుతున్నాదని తెలిపారు.

## తిరుమల ప్రతిష్టను పెంచింది.... వైయస్సార్, వైయస్ జగన్‌లే

- ఇంటి దైవం అంటూనే చంద్రబాబు శ్రీవారి ప్రసాదంపై నింద మోపాడు
- వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

**ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి**

ఆధారాలతో కూటమికి టీడీపీ అంటేనే టెంపుల్ డిమాలిషన్ పార్టీ హిందూ మతాన్ని పరిరక్షిస్తామంటూనే తమ చర్యలతో కూటమి నాయకులు అడుగడుగునా హిందూ సాంప్రదాయాలను కించపరిచేలా వ్యవహరిస్తున్నారు. మాజీ సీఎం వైయస్ జగన్ కడపలోని వేంపల్లెలో నందీశ్వర ఆలయాన్ని ప్రారంభిస్తే దానిపైనే ఫేక్ వీడియాలతో తెలుగుదేశం సోషల్ మీడియా విషం కక్కింది. టీడీపీ అంటేనే టెంపుల్ డిమాలిషన్ పార్టీ అని అర్థం. గతంలో టీడీపీ అధికారంలో ఉండగా విజయవాడలో పుష్కరాల పేరుతో 40కి పైగా ఆలయాలను కూల్చేస్తే, వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక వాటిని నిర్మించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే తిరుమలలో వెయ్యి కాళ్ల మండపాన్ని కూల్చివేశారు. ముఖ్యమంత్రులుగా ఉండి తిరుమల ప్రతిష్టను, స్వామి వారి వైభవాన్ని పెంచిన ఘనత తండ్రీకొడుకులు దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి , మాజీ సీఎం వైయస్ జగన్‌లకే దక్కుతుంది. వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక శ్రీవాణి ట్రస్టు ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో 4,111 కొత్త ఆలయాల నిర్మాణాలు మొదలు పెట్టి ఒక్కదానికి రూ.10 లక్షలు కేటాయించడం జరిగింది. అందులో 80 శాతం పనులు రామాలయాలే. రూ. 411 కోట్లతో 801 పురాతన ఆలయాల ఆధునికీకరణ పనులు చేయడం జరిగింది. దుర్గ గుడి అభివృద్ధి కోసం రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వ నిధులు రూ.70 కేటాయించిన ఘనత వైయస్ జగన్ కే దక్కుతుంది. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా దుర్గమ్మ ఆలయంలో రాజశ్యామల యాగాన్ని నిర్వహించారని వైసీపీ ఎమ్మెల్సీ వరదు కళ్యాణి విమర్శలు చేసారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ"

**వైయస్ జగన్ పాలనలో శ్రీవారి వైభవం**

తూర్పు గోదావరి జిల్లా అంతర్వేదిలో లక్ష్మీ నారాయణ స్వామి రథానికి దుండగులు నిప్పంటిస్తే కళ్యాణోత్సవం సమయానికి కొత్త రథం తయారు చేయించి ఇస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ అత్యాధునిక టెక్నాలజీతో కూడిన రథాన్ని అందజేశారు. తిరుమల శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైన నవనీత సేవ కోసం స్వచ్ఛమైన వెన్నను సమకూర్చడం కోసం తిరుమలలోని గోశాలను విస్తరించడం వైయస్ జగన్ సీఎంగా ఉండగానే జరిగింది. చిన్నారుల్లో భక్తిభావం పెంపొందించడం కోసం గోవింద కోటి, రామ కోటి రాసే వారికి ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేయడమే కాకుండా వారికి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దర్శన భాగ్యం కల్పించడం జరిగింది. టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల పట్టాలతోపాటు వేతనాలు పెంచడమే కాకుండా కారుణ్య నియామకాలు చేపట్టారు. వంశ పారంపర్య అర్చకులకు రిటైర్మంట్ లేకుండా ఓపిక ఉన్నంత వరకు స్వామి వారికి సేవ చేసుకునే భాగ్యం కల్పించారు. తిరుమలలోని స్వామి వారి గర్భగుడిని సన్నిధి గొల్లలు తెరిచే సాంప్రదాయాన్ని పునరుద్ధరించారు. అమరావతి, చెన్నై, భువనేశ్వర్, జమ్ముకశ్మీర్, విశాఖపట్నంతోపాటు అమెరికాలో శ్రీవారి ఆలయాలను నిర్మించి స్వామి వారి ప్రతిష్టను ప్రపంచవ్యాప్తం చేశారు. గతంలో దివంగత వైయస్సార్ తరహాలోనే వైయస్ జగన్ గారు కూడా ముఖ్యమంత్రిగా ఉండగా వేద విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. బ్రహ్మోత్సవాల్లో అతి ముఖ్యమైన గరుడ సేవలో భక్తులందరూ దర్శించుకునేలా ప్రతి పౌర్ణమికి పున్నమి గరుడ సేవ నిర్వహించేలా నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**బ్రాహ్మణుల సంక్షేమం కోసం వైయస్ జగన్**

మఠాధిపతులు, ఆగమ పండితులతో ఆగస్టు 2022లో రెండో విడత ధార్మిక పరిషత్తును నియమించి నిర్ణయాధికారాలను కల్పించిన ఘనత కూడా వైయస్ జగన్ గారికే దక్కుతుంది. అంతేకాకుండా దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురికాకుండా వివాదాలతో కోర్టు కేసుల కారణంగా కాలయాపన జరగకుండా ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి నోటీస్ ఇచ్చిన వారం రోజుల్లో దేవాలయ భూములు స్వాధీనం చేసుకునే అధికారం



ప్రభుత్వానికి కల్పించి స్వామి వారి ఆస్తులను కాపాడారు. రూ.5 లక్షల లోపు ఆదాయం ఉండే ఆలయాలకు వంశపారంపర్య హక్కులను స్థానిక భక్తుల కమిటీలకు కల్పిస్తూ జీవో ఇచ్చారు. జీవో నెంబర్ 52 ద్వారా గతంలో రూ.5వేలు వేతనాలు పొందేవారికి రూ. 10 వేలు, రూ. 10 వేలు పొందేవారికి రూ.15625 ల చొప్పున వేతనాలు పెంచుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు నిర్ణయం తీసుకుంది. అర్చక సంక్షేమ ట్రస్టు ద్వారా బ్రాహ్మణులకు రూ.48 కోట్ల మేర లబ్ధి చేకూర్చారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లుగా అరర్చ సమాఖ్య నాయకులకు అవకాశం కల్పించారు. 16 ఆగమ వేద పాఠశాలల ద్వారా 400 మంది విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలతోపాటు వారికి స్టైఫండ్ కింద రూ. 3 కోట్లు చెల్లించారు. ధూమదీప నైవేద్యాల పథకం గతంలో చంద్రబాబు హయాంలో కేవలం 1100 ఆలయాలకు మాత్రమే ఉండగా వైయస్సార్సీపీ హయాంలో ఆ సంఖ్యను 5338 ఆలయాల్లో అమలు చేసింది.

**వైయస్సార్ హయాంలోనే శ్రీవారి వైభవం పెరిగింది**

ఆలయాల్లో రాజకీయ నేతల జోక్యానికి తావులేకుండా దేవాదాయ శాఖలో కీలకనిర్ణయాలు తీసుకునేలా 21 మందితో ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేస్తూ 2007లో వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు చట్ట సవరణ చేశారు. శ్రీవారి ఆలయంలో పిల్లలకు, క్యూలైన్లలో ఉండేవారికి ఉచితంగా పాలు, అన్నప్రసాద పంపిణీ కార్యక్రమానికి కూడా వైయస్సార్ గారే శ్రీకారం చుట్టారు. వేద విద్య, విజాజనం, పరిశోధనలు ప్రోత్సహించే ఉద్దేశంతో 2006లో వైయస్సార్ గారు వేద విద్యాలయాన్ని ప్రారంభించారు. ఏడు కొండల వైభవాన్ని చాటేలా వేంకటేశ్వర భక్తి ఛానెల్‌ను ప్రారంభించారు. తిరుపతి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం అందజేయడంతోపాటు అలిపిరి వద్ద నిత్య హోమం జరిపేలా కూడా వైయస్సార్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ప్రారంభించారు. 2006లో కళ్యాణమస్తు పథకానికి రూపకల్పన చేసి మధ్యతరగతి కుటుంబాలలో వివాహం చేసుకునే ప్రతి జంటకు బంగారు మంగళ సూత్రం, వెండి మెట్టెలు, నూతన వస్త్రాలు, తలంబ్రాలు, పెళ్లి సామాగ్రి, ధార్మిక స్తోత్ర పుస్తకం, పురోహితుడు, పెళ్లి భోజనం ఉచితంగా ఇచ్చే ఏర్పాటు చేయడం జరిగింది. బంగారు మంగళసూత్రం, వెండి మెట్టెలు, శ్రీవారి పాదాల చెంత ఉంచి పూజలు నిర్వహించి 36వేల నూతన జంటలకు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

దళిత గిరిజన గోవిందం పేరుతో విప్లవాత్మకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి శ్రీవారిని దళిత గిరిజన వాడలకు తీసుకెళ్లి దర్శన భాగ్యం కల్పించే భృహత్తర కార్యక్రమం కూడా దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారే ప్రారంభించారు. మత్స్యకారులకు వైదిక కర్మల్లో శిక్షణ ఇచ్చే సమానత్వాన్ని కూడా ఆయనే ప్రారంభించారు. హిందూ ధర్మ పరిరక్షణ, స్వామి వారి ప్రతిష్టను ఇనుమడింపజేయడం కోసం వైయస్సార్ గారు ఎంతో శ్రమించారు. కానీ చంద్రబాబు మాత్రం మా ఇంటి దైవం అంటూనే తన తప్పుడు ప్రకటనలతో ఆలయ ప్రతిష్టను మంటగలిపేశారని"వరుదు కళ్యాణి అన్నారు.